సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక
RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సోమవారం 22 - ఆదివారం 28 ఆగస్టు, 2016 సంపుటి : 1 సంచిక 48 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

వివరాలు2లో...

యాత్రికులకు అన్నదానం

వివరాలు3లో...

రియోలో గర్జించిన భారత మహిళలు

వివరాలు4లో...

మన సంపూర్ణాహారం ఏది?

వివరాలు7లో...

వీక్లీ రౌండప్

వివరాలు8లో...

ఆదర్శ తండ్రులు

## కృష్ణవేణి తెలుగింటి విరిబోణి




పుణ్యస్నానాలు ఆచరిస్తున్న గవర్నర్ నరసింహన్ దంపతులు, సీఎం చంద్రబాబు దంపతులు




తండ్రికి పిండ ప్రదానం చేస్తున్న వైఎస్. జగన్మోహన్‌రెడ్డి

**రాజధాని ప్రతినిధి :** మొదటి రోజు మందకొడిగా మొదలైన పుష్కర స్నానాలు తర్వాతి రోజుల్లో ఊపందుకున్నాయి. సుదీర తీరాలనుంచి భక్తులు వ్యయప్రయాసలకోర్చి కృష్ణా, గుంటూరు ఘాట్లకు చేరుకుంటున్నారు. ఇప్పటివరకు కోటి మంది పైగా పుష్కర పుణ్యస్నానాలు చేశారని అధికారులు అంచనా.

**రెట్టింపు ఉత్సాహంతో పనిచేయండి: డీజీపీ**

నీటిలో మునిగి పోతున్న పిల్లల్ని కాపాడుతున్నాం. వృద్ధులను మోసుకెళుతున్నాం. వికలాంగులకు స్నానాలు చేయిస్తున్నాం. పోలీస్ డిపార్ట్‌మెంట్ అంటే దొంగల్ని శిక్షించేదే కాదు, సేవ చేసేదని నిరూపిస్తున్నాం. మిగిలిన రెండు రోజులూ ఇదే చేయాలి అని పోలీసులకు ఇన్‌చార్జి డీజీపీ సాంబశివరావు సూచించారు. పది రోజులు అద్భుతంగా పనిచేశారని, అంతకుమించిన ఉత్సాహంతో మిగిలిన రెండు రోజులపాటు పుష్కర భక్తులకు సేవలందించాలని ఆయన పోలీసులను కోరారు.

**మండుటెండల్లో పుష్కర యాత్రీకులు**

**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. విజయవాడ నగరంలో నాలుగు రోజులుగా కొనసాగుతున్న వేడి వాతావరణంతో పుష్కరాల భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈనెల 12న పుష్కరాల ప్రారంభమైన రోజున 35 డిగ్రీలు ఉన్న ఉష్ణోగ్రత ప్రస్తుతం 37 డిగ్రీలకు చేరుకుంది. దీంతో పుష్కర స్నానం అచరించేందుకు సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులు ఉక్కపోతతో సతమతమవుతున్నారు. ఎండ ప్రభావంతో కాసేపు కూడా బయట నిలబడలేకపోతున్నారు. వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్నం వేళ భక్తులందరూ పుష్కరనగర్‌కు తరలివెళ్తుండటంతో ఘాట్లలో రద్దీ తగ్గిపోతోంది.

# హంసలదీవిని అభివృద్ధి చేస్తా

## కేంద్రంతో మాట్లాడి డీనోటిఫై చేయిస్తా: సీఎం



**రాజధాని ప్రతినిధి-మచిలీపట్నం :** కృష్ణా నది సముద్రంలో కలిపే ఈ ప్రాంతానికి ఎంతో పవిత్రత ఉంది. ఇక్కడికి రావడం నా పూర్వ జన్మ సుకృతం. హంసలదీవిని ప్రపంచంలోనే సుందర ప్రదేశంగా అభివృద్ధి చేసే బాధ్యత నాది అని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. కృష్ణా జిల్లా కోడూరు మండలం హంసలదీవిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతం కృష్ణా అభయారణ్యం పరిధిలో ఉన్నందున అభివృద్ధికి ఆటంకం కలుగుతోందని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి డినోటిఫై చేయిస్తారని వెల్లడించారు. గత ఏడాది గోదావరి, ఈ సంవత్సరం కృష్ణా పుష్కరాలను నిర్వహిస్తున్నమని, ఈ సందర్భంగా దేవతలు, పుష్కరుడు సమీపంలోనే బందరు పోర్టు వస్తున్నందున ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సుదీర్ఘ తీర ప్రాంతంమన రాష్ట్రం సొంతమని, ఇచ్ఛాపురం నుంచి తడవరకు దీని వెంబడి రోడ్డు వేసే ప్రతిపదనలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. దీని వల్ల పరిశ్రమలు పెద్ద సంఖ్యలో వస్తాయని సీఎం తెలిపారు. జలం, జనంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. 'గోదావరి మన రాష్ట్రానికి జీవనది, కృష్ణా మనకు ప్రాణనాడి. ఈ రెండిటిని అనుసంధానించి కరవును పారదోలాలని సంకల్పించామనిన్నారు. కొందరు దుర్మార్గులు ఇటీవల .పట్టిసీమకు గండికొట్టారన్నారు. అయినా దృఢ సంకల్పంతో ముందుకు సాగుతూ సాగు, తాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గోదావరి నీటిని పెన్నా వరకు తీసుకుపోవడం ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేయాలని ఈ ఏడాది సంకల్పంచామన్నార. బాగా ఎండలు ఉన్నా ప్రజలు పెద్ద ఎత్తున పుష్కర స్నానాలు చేసేందుకు వస్తున్నారని, ఎవరికీ ఇబ్బందులు తలెత్తకుండా

➤ మిగతా 2లో..

# శిశుపాలుడిలా సర్కారు 100 తప్పులు ?



- నిప్పులు చెరిగిన ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- పుష్కర స్నానాలకెళ్లి చనిపోతే.. ఈతకెళ్లి మృతిచెందారనడం దుర్మార్గం
- వారి మరణాలకు చంద్రబాబుదే బాధ్యత
- ఒక్కో కుటుంబానికి రూ.20 లక్షలివ్వాలి
- వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది
- బాధిత కుటుంబాలకు జగన్ పరామర్శ

**రాజధాని ప్రతినిధి-అమరావతి:** పుష్కర స్నానానికి వెళ్లి మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం.. ఈతకెళ్లి మృత్యువాతపడ్డారంటూ దుర్మార్గంగా ఉంటుందా? అని ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం శిశుపాలుడిలా 100 తప్పులు చేస్తోందని, ఆ తర్వాత దేవుడు కూడా క్షమించడని నిప్పులు చెరిగారు. ఇసుక మాఫియాను ప్రోత్సహించిన ముఖ్యమంత్రి చంద్రబాబే విద్యార్థుల మరణాలకు బాధ్యతవహించాలని డిమాండ్ చేశారు. కృష్ణా పుష్కర స్నానాలకు వెళ్లి ఇసుక గుంతల్లో మునిగి చనిపోయిన ఐదుగురు విద్యార్థుల కుటుంబాలను ఆయన గురువారం విమర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... పుష్కరస్నానాలకు వెళ్లి ఐదుగురు విద్యార్థులు మృతి చెందటం బాధాకరమన్నారు. చందర్లపాడు మండలం ఏటూరు ఘాట్‌వద్ద స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి స్నానాలు వచ్చే భక్తులకు పులిహోర పంపిణీ చేసిన అధికార పార్టీ నేతలు.. విద్యర్థులు చనిపోయిన తర్వాత ఏటూరు ఘాట్ అనధికారికమని మాట మార్చారని విమర్శించారు. అక్కడ ఘాట్ వద్ద టీడీపీ ఎమ్మెల్యే, నాయకుల స్వాగత ఫ్లెక్సలు ఉన్నాయని, పుష్కర స్నానాలు చేస్తున్న వార్తా కథనాలు ఈనాడు పత్రికలోనూ వచ్చాయని చెబుతూ.. పత్రిక క్లిప్పింగ్ చూపించారు. 'అసలు నాకుమారునికి ఈత

➤ మిగతా 2లో..



- సెప్టెంబర్ 6 నుంచి శాసనసభ సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వ యోచన
- జర్నలిస్టులకు టోల్‌ఫ్రీ పనులు మినహాయింపు
- 748 ఏఈఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్
- 26,27న గుంటూరులో జాబ్‌మేళా వాల్ పోస్టర్ విడుదల చేసిన ముఖ్యమంత్రి

# రాయపూడిలో పుష్కరఘాట్ల పర్యవేక్షణ


గోపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం


ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉన్న రాయపూడి ఘాట్


రాయపూడి ఘాట్‌ను నిరంతరం పర్యవేక్షిస్తున్న అధికారులు ప్రాజెక్ట్ అధికారి రమేష్, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహాశీల్దార్లు గంగాధర్, వెంకటేశ్వర్లు , రాజకుమార్, ఎస్ఐ లక్ష్మయ్య తదితరులు

- ఒక ప్రత్యేక అధికారి, మరో ప్రాజెక్టు అధికారి
- భక్తులకు 24 గంటలూ సకల సదుపాయాలు
- ప్రతిరోజూ 5000 మందికి ఉచిత అన్నదానం

**రాజధాని ప్రతినిధి, తుళ్లూరు :** ఆంధ్రప్రదేశ్‌లో మూడు జిల్లాల నుంచి కృష్ణానది ప్రవహిస్తుండగా ప్రభుత్వం 171 స్నాన ఘట్టాలను పుష్కరస్నానాల కోసం ఏర్పాటు చేసింది. అందులో 91 ఘాట్లను కృష్ణాజిల్లాలో 50, గుంటూరులో , 30 కర్నూలులో ఏర్పాటు చేసింది. రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలంలో 7 ఘాట్‌లు నిర్మించారు. వాటిలో హరిశ్చంద్రపురంలో 2 ఏబీ ఘాట్లు, బోరిపాలెంలో ఒకటి మరొకటి రాయపూడిలో, వెంకటపాలెంలో ఒకటి, మరో రెండు ఘాట్లు (ఏ,బీ)తుళ్లూరు లో ఏర్పాటు చేశారు. లక్షమందికి ఆతిథ్యం ఇచ్చే ఘాట్లను ఏ కేటగిరీగా, 50 వేలు ఆపైన యాత్రీకులకు ఏర్పాటు చేసిన ఘాట్లను బీ కేటగిరిగా విభజించారు. ముగ్గురు తాహాశీల్దార్లు గంగాధర్, ఎం. వెంకటేశ్వర్లు, రాజకుమార్ సారధ్యంలో రెవెన్యూ బృందాలు రాయపూడి ఘాట్ సౌకర్యాలను పర్యవేక్షిస్తున్నాయి. ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్ , మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావులు ఎమ్మార్వోలను పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు 24 గంటలు సేవలందించడానికి ప్రభుత్వ ఉద్యోగులు మూడు బృందాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు ఒకరు సాయంత్రం 9 గంటల వరకు రెండవ బ్యాచ్ రాత్రి 9 నుంచి ఉదయం 7 గంటల వరకు మూడవ బ్యాచ్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి పరిస్థితుల్లో నూ అసౌకర్యం కలగరాదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించడంతో అధికారులు ఈ ఏర్పాట్లు చేశారు. రాయపూడి ఘాట్‌కు ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు వహిస్తున్న ఎస్ఐ లక్ష్మయ్య మాట్లాడుతూ దొంగతనాలకు తావులేకుండా, ప్రజలంతా ఒకే సారి గుంపుగా స్నాన ఘట్టాల్లో దిగకుండా మొదటి రోజు విజయవాడ ఘాట్‌లో జరిగిని దుర్ఘటన నేపథ్యంలో పిల్లలను ఒక కంట కనిపెడుతూ భద్రతా చర్యలు చేపట్టామన్నారు. ఇందుకోసం నలుగురు ఎస్ఐలు, 10మంది కానిస్టేబుళ్లు ఈ ఘాట్‌లో విధులు నిర్వహిస్తున్నామన్నారు. భక్తులకు పార్కింగ్, వసతి, వైద్య వసతితో పాటు మహిళలు దుస్తులు మార్చుకుంటానికి గదులు ఏర్పాటు చేశామన్నారు. పిండ ప్రదాని కోసం దేవాదాయ శాఖ ఇద్దరు పురోహితులను ఏర్పాటు చేసిందని లక్ష్మయ్య తెలిపారు. ప్రమాదాలను అరికట్టేందుకు పడవతోపాటు గజ ఈతగాడిని 24 గంటలు అందుబాటులో ఉంచామని మత్స్య శాఖ అభివృద్ధి అధికారి (ఎఫ్‌డీఓ) బాలకృష్ణ తెలిపారు. ఇందుకోసం 36 మంది గజ ఈతగాళ్లను నియమించామని ఫీల్డుమాన్ తిరుపతయ్య వెల్లడించారు.

ఘాట్లను పరిశుభ్రంగా ఉంచాలని, అందుకోసం తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే శ్రావణ్ ఆదేశించారు. దీంతో పారిశుద్య కార్మికులను అందుబాటులో ఉంచామని రెవెన్యూ సిబ్బంది తెలిపారు. వేసవిని తలపించే ఎండలకు భక్తులు ఇబ్బంది పడకుండా 5 ట్యాంకులతో తాగునీటిని సిద్ధం చేశామని, రోడ్లు భవనాల శాఖ ఏఈ పవన్ కుమార్ తెలిపారు. ఇందుకోసం ఆరుగురు పురుషులు, ఆరుగురు మహిళలు ఒక యూనిట్‌గా 12 యూనిట్ల మంది పనులు చేస్తున్నారని ఆయన చెప్పారు. విశాఖపట్నంలోని సత్యప్రసన్న సంస్థ సహకారంతో రోజుకు 5000 మందికి (మూడుపూట్ల)ఉచిత అన్న ప్రసాదం అందిస్తున్నామని, అధికారులకు ఎం.పి.పి వడ్లమూడి పద్మలత భోజన వసతి కల్పిస్తున్నారన్నారు. భక్తులకు వైద్య సేవల నిమిత్తం డాక్టర్ . గోపి ఆధ్వర్యంలో మెడికల్

➤ మిగతా 2లో..






# రాజధాని వార్తలు

కలం

## సింధు విజయ గర్జన

సుదృఢ పోరాట పటిమ ప్రదర్శనే అసలుసిసలైన క్రీడాస్ఫూర్తి. రియో ఒలింపిక్స్ బ్యాడ్మింటన్ ఫైనల్‌లో తేజం సింధు తన సర్వశక్తులూ ఒడ్డి ప్రత్యర్థికి ధీటుగా ప్రతిస్పందించింది. హెూరాహెూరీగా సాగిన పోటీలో తుదివరకు పోరాడినా స్వర్ణం చేజారింది. అయినా సిల్వర్‌తో సింధు చరిత్ర సృష్టించింది. ఒలింపిక్స్ చరిత్రలో భారత్ మరో మైలురాయిని చేరుకోవడంలో ఆమె స్వేదం చిందించింది. తన తొలి ఒలింపిక్స్‌లోనే అద్భుత ప్రతిభపాటవాలతో క్రీడాపండితుల ప్రశంసలు అందుకుందీ తెలుగు తేజం. రజత సింధురమై మువ్వన్నెల పతాకాన్ని సగర్వంగా ఎగరేసింది. తెలుగు జాతి ఖ్యతిని ఖండాంతారాలకు చాటింది. భారత బ్యాడ్మింటన్ ఆటకు కొత్త వెలుగులు తెచ్చింది. నిజానికి ఓ భారత షట్లర్ విశ్వక్రీడల్లో ఫైనల్ చేరడమే అతిపెద్ద విజయం. తన గురువు గోపీచంద్‌కూ, భారత నంబర్‌వన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్‌కు సాధ్యంకానిది సింధు చేసి చూపించింది. ఒలింపిక్స్ బ్యాడ్మింటన్‌లోనే కాదు, ఏ క్రీడలోనైనా రజతం సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా రికార్డు సృష్టించింది. ఇప్పటి వరకూ భారత వ్యక్తిగత ప్రదర్శనలో సాధించిన రజత పతకాలు ఐదు మాత్రమే. సింధు విజయంతో ఆరో రజతం వచ్చి చేరింది. ఆధునిక ఒలింపిక్స్ తొలినాళ్లలో జరిగిన 1900 పారిస్ ఒలింపిక్స్‌లో నార్మన్ ప్రిట్‌చర్డ్ పురుషుల 200 మీటర్లు, 200 మీటర్ల హర్డిల్స్‌లో రెండు రజతాలతో మన ఒలింపిక్స్ విజయాలకు నాంది పలికారు. ఆ తర్వాత 2004 ఏథెన్స్‌లో మెన్స్ డబుల్ ట్రాప్ షూటింగ్‌లో రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్, 2012 లండన్ ఒలింపిక్స్‌లో షూటింగ్‌లో విజయ్‌కుమార్, రెజిలింగ్‌లో సుశీల్‌కుమార్ రజత పతకాలు సాధించి భారత పతకాల సంఖ్యను మెరుగుపర్చారు. ఇప్పుడు ఆ కోవలోనే సింధు బ్యాడ్మింటన్‌లో రజతం సాధించడమే గాక ఓ రికార్డు కూడా సృష్టించింది. అయితే మన దేశం తరపున వ్యక్తిగత స్వర్ణం సాధించిన అభినవ్ బింద్రా ఫైనల్స్‌లో చోటు దక్కించుకోలేకపోవడం నిరాశ కలిగించింది. ఆమె ఆటతీరును చూసిన 120 కోట్లమంది భారతీయులు ముగ్ధులయ్యారు. క్రికెట్ ప్రపంచకప్ ఫైనల్ కోసం ఎంత హడావుడి ఉంటుందో.. సింధు విజయం కోసం దేశం అలాగే సిద్ధమైంది. ఇది గొప్ప పరిణామమే. నెట్‌గేమ్ పరంగానూ, స్ట్రోక్‌లు సంధించడంలోనూ ఆమె ఫైనల్‌లో కూడా తనదైన సహజ ఆటను ప్రదర్శించింది. కోర్టు నలువైపులా తిరుగుతూ మెరుపు వేగంతో షటిల్‌ను అందిపుచ్చుకుంది. ప్రత్యర్థికి రెండు వైపులా క్రాస్‌కోర్ట్ షాట్‌లు సంధించింది. ప్రత్యర్థిని కోర్టులో అన్ని మూలానా పరుగెత్తించి అలసిపోయేలా చేసింది. అయితే డిఫెన్స్‌లో తడబాటు ఆమె విజయానికి అడ్డంగా నిలిచింది. అదే సమయంలో ప్రత్యర్థి కరోలినా మారిన్ ఎడమచేతి వాటం షట్లర్ కావడంతో ఆమె ఆట వైవిధ్యంగా ఉండటం, ఆమె అనుభవం ముందు సింధు దూకుడు ఫలితం ఇవ్వలేకపోయింది. అంతేకాదు, సెమీలో చూపిన ఏకాగ్రతను ఫైనల్‌లో సింధు ప్రతర్శించలేకపోవడానికి కారణం వత్తిడే కారణం

సింధు కెరీర్ ఎన్నో అరుదైన రికార్డుల పరంపరగానే కొనసాగుతోంది. ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌లో వరుసగా రెండు కాంస్య పతకాలతో భారత క్రీడాకారులెవరూ అందుకోని అరుదైనా ఘనతను సొంతం చేసుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం గెలిచిన తొలి భారత అమ్మాయిగా నిలించిది. ఆసియా క్రీడలు.. ఆసియా ఛాంపియన్‌షిప్‌లోనూ కంచు మోగించింది. రియో ఒలింపిక్స్‌లో తొలుత మిచెలి లీ (కెనడా).. తర్వాత యింగ్ తైజు, ఆనక యిహాన వాంగ్ (చైనా).. నొజొమి ఒకుహర (జపాన్)లను తన అద్భుత ఆటతో మట్టికరిపించింది. ఫైనల్‌కు చేరింది. ఆటను మరింత మెరుగుపర్చుకునేందుకూ, రాటుదేలేందుకు ఇప్పుడు సింధు సన్నద్ధం కావాలి. ఆమెకు మరింత భవిష్యత్తు ఉంది. చిన్న వయసులో ఉన్న సింధు మరో రెండు ఒలింపిక్స్‌లు ఆడే అవకావం ఉంటుంది. ఆ ప్రయత్నంలో ముందుముందు సఫలీకృతమవుతుందని ఆశిద్దా.. ఆకాంక్షిస్తాం.

## హంసలదీవిని అభివృద్ధి చేస్తా

➢ మొదటి పేజీ తరువాయి

కనిన ఏర్పాట్లు చేశామన్నారు. ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు కూడా అన్ని కరాలుగా తోడ్పాటు అందిస్తున్నారని ప్రశంసించారు. వర్షాలు బాగా కురవాలని కృష్ణ మ్మన్ను, దుర్గమ్మను వేడుకోవాలని కోరారు. అంతకు ముందు ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగినేరుగా కృష్ణవేణి అమ్మవారి విగ్రహానికి పూలమాల చేశారు. అనంతరం సముద్రం వద్దకు వెళ్లి పూజలు చేసి అమ్మవారికి సారె వదిలారు. తర్వాత హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా వేలమంది బాలికలు కృష్ణవేణిపై రచించిన గీతాలకు కోలాటం ఆడారు. వారి ప్రదర్శనను సీఎం అభినందించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా పలువురు మహిళలు వేదికపై ఉన్న ముఖ్యమంత్రికి రాఖీలు కట్టేందుకు పోటీపడ్డారు. ఘాట్‌ను సందర్శించినప్పుడు సౌకర్యాలు ఎలా ఉన్నాయని మహిళలను అడిగారు. వారు చాలా బాగున్నాయని సమాధానమిచ్చారు. హెూం మంత్రి చినరాజప్ప, జలవనరుల శాఖ మంత్రి దూవినేని ఉమా, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, శాసనసభ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




# సేవాతత్పరుడు సిద్దా రాఘవరావు

తొలిఓటమి మలి విజయాలకు సోపానాలంటారు పెద్దలు. సిద్దా రాఘవరావు విషయంలో అక్షరాలా అది నిజమైంది. 2004లో ఒంగోలు నుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగింది. తెలుగుదేశంకు వ్యతిరేక పవనాలు వీచాయి. తొలి ఓటమికి సిద్దా రాఘవరావు చింతించలేదు. సేవాకార్యక్రమాలు మానలేదు. పైగా ప్రజలతో మరింత సన్నిహితంగా మెలగటం అలవాటు చేసుకొన్నారు. ఆ ఎన్నికలకు ముందు స్వగ్రామానికే పరిమితమైన సేవా కార్యక్రమాలను, ఓటమి అనంతరం నియోజక వర్గానికి విస్తరించారు. తొలి ఓటమి ఆయనలో పట్టుదలను, ప్రతీకారేచ్చను పెంచినట్లు స్పష్టమౌతుంది. ఆయన సేవకు ప్రజలు సంతసించటం, సంబరాలు చేసుకోవటం మాత్రమేకాదు, నాయకులు సైతం ఆశ్చర్యపోయారు. మేధావులు అవాక్కయిన సంఘటనలు ఆయన జీవితంలో ఉన్నాయి.



| గౌ॥ సిద్దా రాఘవరావు | |
|---|---|
| మెజారిటీ | 1,374 |
| నియోజకవర్గం | దర్శి |
| జిల్లా | ప్రకాశం |
| పుట్టినతేది | 1957 ఆగష్టు 10 |
| జన్మస్థలం | చీమకుర్తి |
| విద్యార్హత | బి.కాం. |
| తల్లి దండ్రులు | వెంకట సుబ్బమ్మ, వెంకటేశ్వర్లు |
| భార్య | లక్ష్మీపద్మావతి. |
| సంతానం | సుధీర్ కుమార్, సునీత ప్రసన్న మణికుమారి |

### దైవ కృపతో ముందుకు

ఆయన సంపాయించుకొన్నన్ని సేవా అవార్డులను ఏ ఇతర రాజకీయ నాయకుడు సంపాయించుకొని ఉండరు. విద్యార్ధి దశనుంచే ఆయన సేవాకార్యక్రమాలపై మక్కువ కనబరిచారు. చదువు పూర్తయ్యాక అవి మరింత విస్తరించాయి. సిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మల పేరిట నెలకొల్పిన చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గుడులు, గోపురాలు, నిర్మించటం వయసు మళ్ళినవారు మాత్రమే చేసే పనులు. యుక్త వయసులో ఉన్న వారికి అలాంటి వాటి పట్ల శ్రద్ధఅంతగా ఉండదు. వయసు మీరిన వారిలో దైవచింతన పెరగటం ప్రకృతి సహజం. మోక్షప్రాప్తిని ఆశించినవారు తీర్థయాత్రలు చేయటం, ఆర్థిక సంపన్నులు గుడులు కట్టించటం చేస్తూంటారు. కాని రాఘవరావు అందుకు విరుద్ధంగా వ్యవహరించి, యుక్త వయస్సులో దైవచింతన వైపు దృష్టి సారించినట్లు అవగతమౌతుంది. స్వగ్రామమైన చీమకుర్తిలో స్వంత ఖర్చులతో హరిహర క్షేత్రాన్ని నిర్మించారు. దైవాన్ని భక్తులకు అందుబాటులోకి తెచ్చారు. దైవభక్తి మెండుగా ఉన్న రాఘవరావుకు శ్రీశైలమల్లిఖార్జున స్వామి ఆశీస్సులు లభించినట్లున్నాయి. భగవత్కృప ఉంటే ఆశించనిది కూడా అందుబాటులోకి వచ్చేస్తుందని పెద్దలు అంటారు. రాఘవరావు విషయంలో కూడా అదే జరిగింది. ఏనాడూ ఆశించిన శ్రీశైలం దేవస్థానం అధ్యక్ష పదవి ఆయనకు సంప్రాప్తించింది. స్వామి రాఘవరావు సేవలకు మెచ్చి ఆ పదవి కట్టబెట్టారని ఆయన అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తూంటారు. పాలక వర్గం అధ్యక్షునిగా కొనసాగిన కాలంలో ఆ దేవాలయం నిర్వహణకు కొత్త హంగులు సమకూర్చారు. భక్తుల అభిమానం కూడా చూరగొన్నారు రాఘవరావు.

### మెచ్చి ఇచ్చిన అవార్డులు

రాఘవరావు సేవాతత్పరతను గుర్తించి పలు సంస్థలు అవార్డులనందించాయి. అబినంధించాయి. ఇందిరా ప్రియదర్శిని అవార్డు, జ్యూయల్ ఆఫ్ అవార్డు, ఘంట సేవారతన్ అవార్డు, ధర్మ ప్రకాశ్ అవార్డులు లాంటివి ఎన్నో ఆయనకు స్వంత మయ్యాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన్మభూమి కార్యక్రమానికి ఆయన ఎక్కువగా స్పందించారు. ఇళ్ళు లేక అవస్థలుపడుతున్న అభాగ్యులను చూసి ఆయన చలించారు. స్వంత ఖర్చుతో ఇళ్ళు నిర్మించి చీమకుర్తిలోని బడుగు, బలహీన వర్గాల వారికి ఇచ్చారు. లయన్స్ క్లబ్‌లో కీలకపాత్ర పోషిస్తూ, వాసవీ సేవాక్లబ్‌లో రాణిస్తూ, అనేక సేవాకార్యక్రమాలు చేపట్టారు. ప్రజలకు సన్నిహితంగా మెలిగారు.

### తెలుగుదేశంలో చేరిక

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కరణం బలరాంతో రాఘవరావుకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఆ సంబంధాలే తెలుగుదేశం విధానాలు ఆకళింపు చేసుకోవటానికి సహకరించాయి. పార్టీ కార్యక్రమాల్లో రాఘవరావు చురుకుగా పాల్గొంటున్న విషయం పార్టీనేత చంద్రబాబు నాయుడు దృష్టికి వచ్చింది. 1999 లో పార్టీలో చేరమని పిలుపు కూడా వచ్చింది. వెనుక ముందులు ఆలోచించకుండా, సంకోచించకుండా తెలుగుదేశంలో చేరారు రాఘవరావు. దానికి ప్రతిఫలంగా 2002 లో శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు అధ్యక్ష పదవి లభించింది. 2004 వరకు ఆపదవిలో కొనసాగారు. 2004 లో ఒంగోలు నుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు. సేవా కార్యక్రమాలకే పరిమితమైన ఆయన రాజకీయపు ఎత్తుగడలు, ఓటర్లను మభ్యపరచే యుక్తులు ప్రదర్శించలేక పోయారు. పదవిలో లేనపుడు కూడా ప్రజలతో సన్నిహితంగా మెలిగే ఆయన ఓటమికి కలత చెందకుండా సేవాకార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. రాఘవరావు ఓటమి పార్టీ అధిష్టానానికి కూడా, మింగుడుపడలేదు. రాఘవరావు సేవలు పార్టీకి అవసరమని అభిప్రాయపడి, 2007లో తెలుగుదేశం పార్టీ తరపున శాసన మండలికి టికెట్ ఇచ్చి, గెలిపించారు. 2013 వరకు శాసన మండలి సభ్యునిగా కొనసాగారు.

### పార్టీ పదవులు

2012 లో దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జిగా నియమితులై, పార్టీ ప్రతిష్ట పెరగడానికి అపార కృషిసల్పారు. 2011 నుంచి తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యునిగా కొనసాగుతున్నారు. కొంతకాలం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కూడా సేవలందించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షునిగా కూడా పనిచేశారు. 2014లో వై.కా.పా. అభ్యర్థిని ఓడించి, తొలసారిగా శాసనసభలో అడుగుపెడుతూ రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకొన్న రెండవనేత రాఘవరావు. గతంలో కాటూరి నారాయణస్వామి కూడా మంత్రిగా పనిచేశారు. పులసార్లు ఇక్కడనుంచి కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందినా, మంత్రి పదవి ఒక్కరి కూడా దక్కకపోవటం గమనార్హం. దర్శి నుంచి ఎన్నికై మంత్రివర్గంలో చోటు సంపాయించుకొన్న ఇద్దరు తెలుగుదేశంవారే!

**– దాసరి ఆళ్వారస్వామి, 93938 18199**

**(నవ్యాంధ్ర మంత్రులు సభాపతులు, పుస్తకం నుంచి)**

### దర్శి నియోజకవర్గం

ప్రారంభంలో దర్శి నెల్లూరు జిల్లాలో ఉండేది. 1967 వరకు నెల్లూరులో కొనసాగిన ఈ నియోజకవర్గం జిల్లాలో పునర్విభజన సమయంలో ప్రకాశం జిల్లాలో చేర్చబడింది. 1955 నుంచి 1972 వరకు కొనసాగిన పొదిలి నియోజకవర్గం, ఆ తర్వాత రద్దయి దర్శిలో కలిపి వేయబడింది. దర్శికి హ్యాట్రిక్ విజయాలు గాని హ్యాట్రిక్ పరాజయాలు గాని లేవు. 1972 తర్వాత దర్శిలో కలిసిని పొదిలి నియోజకవర్గంలో కాటూరి నారాయణ స్వామి హ్యాట్రిక్ విజయాలు సాధించారు. ఈయన హ్యాట్రిక్ కూడా ఒకే పార్టీకి పరిమితం కాదు. రెండుసార్లు కాంగ్రెస్ అభ్యర్థిగా, ఒకసారి స్వతంత్ర్య అభ్యర్థిగా విజయం సాధించారు. 1983 లో తెలుగుదేశం తరపున విజయం సాధించి, నందమూరి తారకరామారావు గారి రెండవ మంత్రి వర్గంలో మధ్య, చిన్నతరహా నీటి పారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1984 లో నరసరావుపేట నుంచి లోక్‌సభకు పోటీచేసి, మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డిని ఓడించారు. కాంగ్రెస్ తరపున గెలుపొందిన దిరిశాల వెంకటరమణారెడ్డి, రాజగోపాల రెడ్డిలు తండ్రి కొడుకులు. తెలుగుదేశం తరపున గెలుపొందిన నారపు శెట్టి శ్రీరాములు, పాపారావులు కూడా తండ్రీ కొడుకులే. 2004లో కాంగ్రెస్ టికెట్ లభించక బి.సుబ్బారెడ్డి పార్టీ తిరుగుబాటు అభ్యర్థిగా స్వతంత్రంగా పోటీ చేసి విజయం సాధించారు.

## శిశుపాలుడిలా సర్కారు 100 తప్పులు ?

➢ మొదటి పేజీ తరువాయి

కొట్టటమే రాదు. విధి ఆడిన వింత నాటకంలో అనాధులుగా మిగిలాం' అని నగేష్ తండ్రి రాజగోపాలాచారి బోరున విలపించడం కలచివేసిందని చెప్పారు. పుష్కరాల పనుల అంచనా వ్యయాన్ని భారీగా పెంచేసి, కావాల్సిన వారికి, బినామీలకు నామినేషన్ మీద పనులు అప్పగించి అందినకాడికి దోచుకున్నారని ఆయన విమర్శించారు.

ఇసుక మాఫియానే మింగేసిన మృతుల కుటుంబాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వమే అసత్య ప్రచారాలు చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల మృతికి ప్రభుత్వం ప్రోత్సహించిన ఇసుక మాఫియానే ప్రధాన కారణమని దుయ్యబడ్డారు. నదిలో అధికార పార్టీ నాయకులు నిబంధనలను ఉల్లం ఘించి నదిలో సుమారు 50 అడుగుల లోతు వరకు ఇసుక తోడి గుంతలు చేశారని చెప్పారు. ఈ విషయం తెలియని విద్యార్థులు నదిలో దిగి ప్రాణాలు పోగొట్టుకున్నారని తెలిపారు. గోదావరి పుష్కరాల్లో తొక్కిసలాటలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం 20 లక్షల రూపాయలు సహాయం అందించిన విధంగా కృష్ణా పుష్కరాలలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు కూడా రూ.20 లక్షల పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

చేతులు దులుపుకున్న ప్రభుత్వం మృతుల కుటుంబాలను పరామర్శించేందుకు వస్తున్నానని తెలుసుకుని అధికార పార్టీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు హడావిడిగా మృతుల కుటుంబాలను పరామర్శించి రూ.3 లక్షలు చెల్లించి చేతులు దులుపుతున్నారని జగన్ విమర్శించారు. ఆదుకోవాల్సిన ప్రభుత్వమే తప్పించుకునేప్రయత్నం చేస్తుందని, మృతుల కుటుంబాలకు న్యాయం జరిగేంతవరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసానిచ్చారు. జగన్ వెంట పార్టీ ప్రధాన కార్యదర్శులు కొవాలి నాని, తలశిల రఘురాం., సామినేని ఉదయభాను, పార్టీ జిల్లా అధ్యక్షుడు కొలుసు పార్థసారధి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మొండితోక అరుణకుమార్, సమన్వయకర్తలు జోగి రమేష్, డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## యాత్రికులకు అన్నదానం



రావిచర్లలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సర్పంచ్ కాపా శ్రీనివాసరరావు, లావు ప్రసాదరావు



భోజనాల కోసం తెచ్చిన సరుకులు



వెలగపూడిలో ఏర్పాటు చేసిన హోర్డింగ్



వెలగపూడిలో భోజనాలు చేస్తున్న భక్తులు

**రాజధాని ప్రతినిధి- వెలగపూడి :** వెలగపూడి సర్పంచ్ కంచర్ల శాంత కుమారి గ్రామ ప్రజలు జోన్నలగడ్డ కిషోర్, గ్రామ ఉపసర్పంచ్ అబ్బూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో వెలగపూడిలో అన్నదాన కార్యక్రమం జరుగుతోంది...

**రావిచర్ల :** పుష్కరాలకు తరలివెళుతున్న భక్తుల కోసం నూజివీడు మండలం రావిచర్లలో సర్పంచ్ కాపా శ్రీనివాసరరావు, లావు ప్రసాదరావు ఆధ్వర్యంలో రావిచర్ల పెద్దలు గ్రామస్థులు సహకారంతో రోజుకు 3000 మందికి విందు భోజనం అందిస్తున్నామని లావు ప్రసాదరావు తెలిపారు.

**వడ్లమూడి :** పుష్కరాలకు తరలివెళుతున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం జరుగుతోంది. విశాఖపట్నం సత్యప్రసన్న స్వచ్ఛంద సంస్థ ఆధీనంలో ప్రతిరోజు 3000 మందికి భక్తులకు మధ్యాహ్నం, రాత్రి భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. అధికారులకు స్థానిక ఎం.పి.పి. పద్మలత భోసన వసతి కల్పిస్తున్నారు.

**అమరావతి :** గాయత్రీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రోజు 600 మందికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజన ఏర్పాటుతో వసతి సౌకర్యాలు కూడా కల్పిస్తున్నారు

## పుష్కరాల్లో సెల్ఫీలు

**రాజధాని ప్రతినిధి : కాదేదీ కవితకనర్హం అన్నట్లు పుష్కర ఘాట్లలో కూడా సెల్ఫీలకు ఫోజులిస్తూ కాదేదీ** సెల్ఫీలకు అనర్హం అంటున్నారు ఈ నాటి యువత. కృష్ణాపుష్కరాల్లో స్నానం చేస్తూనే అత్యాధునికతగల ఫోన్‌లలో సెల్ఫిలను తీసుకుంటున్నారు. పుష్కర పర్యాటన కేవలం ఆధ్యాత్మిక ఆచరణే కాక ఆధునిక పోకడలు కూడా చోటు చేసుకున్నాయని ఈ సెల్ఫీల ద్వారా తెలుస్తోంది. భక్తులు బాహుబలి సినిమాలో లాగా సెల్ఫీ దృశ్యలను తీసుకోవాలని నీళ్లలో మునిగి ఒక చేయ్యి పైకెత్తి సెల్ఫిలను తీసుకోవటం, ప్రమాదాన్ని దారితీస్తుందని, పోలీసులు హెచ్చరికలు చేసినప్పటికీ వాటిని బేఖాతరు చేస్తున్నారు. సెల్ఫీల కోసం భక్తులు ఎక్కువ సమయం నీటిలో ఉండటం సాటి భక్తులు స్నాన మాడటానికి ఘాట్‌లో గట్టు వద్ద వేచి ఉందవలసి వస్తుందని కృష్ణవేణి ఘాటు వద్ద కానిస్టేబుల్ ఒకరు తెలిపారు. వచ్చే పుష్కరాలకు తమ వారికి ఈ ఫొటోలను చూపడం కోసమే ఈ సెల్ఫీలని కొత్తతరం యువకులు చెబుతున్నారు. ఏది ఏమైనా ప్రాచీన, ఆధునిక పోకడలకు వేదికగా ఈ పుష్కర పుణ్యస్నానాలు నిలుస్తాయి.



రియల్ బాహుబలి

## రాయపూడిలో పుష్కరఘాట్ల పర్యవేక్షణ

➢ మొదటి పేజీ తరువాయి

క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. 12 తేదీన, 1383 మంది, 13న 1643 మంది 14న 3021 15న 2440, 16న, 1166, 17న, 1327, 18న, 2341, 19న 1377, 20న 1566 మంది భక్తులు రాజధాని ప్రాంతమైన రాయపూడిలో పుణ్యస్నానాలు ఆచరించారని అధికారులు తెలిపారు. పుష్కర స్నానాలకు చివరి రోజైన 23 సాయంత్రం 4 గంటలకు కృష్ణవేణికి హారతులిచ్చి, దీపారాధన చేస్తారన్నాని, భక్తులందరూ పాల్గొనాలని వారు ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలను ఎంపి గల్లా. జయదేవ్, స్థానిక ఎమ్మెల్యేశ్రావణ కుమార్, ఎంపీపీ పద్మలత, సర్పంచి రెంటపల్లి. నాగమణిమ్మ పర్యవేక్షిస్తున్నారు.

**రాయపూడిలో పకడ్బందీగా పుష్కర నిర్వహణ**

**రాయపూడి :** పుష్కరాలకు తరలివచ్చే భక్తుల కోసం రాయపూడి సెంటర్ నుంచి పాలవాగుకు రహదారి నిర్మించారు. దీనికి 12 లక్షల రూపాయలను గ్రామపంచాయతీ విడుదల చేయగా, మరో 6 లక్షల రూపాయలను మండలం నిధుల నుంచి విడుదల చేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజుఘాట్లలో దోమల నివారణకుప్రతిరోజూ పొగ వెదజల్లుతున్నామని విద్యుత్, పారిశుద్ధ్యం పనులను సక్రమంగా నిర్వహిస్తూ, కార్ పార్కింగ్‌లను ఏర్పాటు చేశామని గ్రామ కార్యదర్శి బి. వెంకటప్పయ్య తెలిపారు.



కూలీలకు రోజువారి డబ్బులు చెల్లిస్తున్న సెక్రటరి వెంకటప్పయ్య



పంచాయతీ వర్కర్లు కె. కోటేశ్వరరావు, ఎం. కోటేశ్వరరావు



ఘాట్‌లను శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

# రియోలో గర్జించిన భారత మహిళలు

రియో ఒలింపిక్స్‌లో పతకంకోసం 130కోట్ల భారతీయులకు...గురువారం తెల్లవారుజామున మల్లయోధురాలు సాక్షి మాలిక్ కాంస్యం కబురుతో వీనుల విందు చేసింది. రాత్రి బ్యాడ్మింటన్ ఉమెన్స్ సింగిల్స్ సెమీ ఫైనల్లో మన సింధు విజయంతో గర్జించింది. బంగారంపై గురిపెట్టింది. తెలుగింటికే గర్వకారణం.

సాక్షి మాలిక్.భారత్ నుంచి రియో ఒలింపిక్ బృందంలో ఉన్నా ఈ పేరుఎవరికీ తెలియదు. ఒలింపిక్స్‌లో కంచుమోతమోగించి సాక్షి దేశ అత్యున్నత క్రీడా పురస్కారం రాజీవ్ ఖేల్‌రత్న ఎదురుచూస్తోంది. తృటిలో పతకాన్నిచేజార్చుకున్న జిమ్నాస్ట్ దీపా కర్మాకర్, షూటర్ జీతూ రాయ్ పేర్లనూ ఇప్పటికే సిఫారసు చేసారు.

విశ్వ వేదికపై తెలుగుతేజం, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధు రియో ఒలింపిక్స్‌లో ఆద్యంతం ప్రత్యర్థిపై ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. రియోలో మల్ల యోధురాలు సాక్షిమాలిక్ కాంస్యపతకం సాధించిన రోజే మరో పతకానికి సింధు బాట వేసింది. రియో ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి పతకం తెచ్చిపెట్టిన హర్యానాలోని రోహతక్‌కు చెందిన సాక్షిమాలిక్‌పై రాఖీ రోజు పతకం సాధించి చరిత్ర సృష్టించారు. దేశంలోని క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచింది. బుధవారం జరిగిన మహిళలు 58కేజీల ఫ్రీస్టైల్ విభాగంలో పోటీకి దిగిన సాక్షి మాలిక్ ఫ్రీ స్టైయిల్ ప్లే ఆఫ్‌లో సాక్షి 8–5తో ఐసులు టినిబెకోవా(కిర్గిస్థాన్)పై సంచలన విజయం సాధించి కాంస్యం సాధించింది. తొలిరౌండ్‌లో జోహాన్న మాట్సన్(స్వీడన్)తో తలపడ్డ సాక్షి 0–4తో వెనుకబడింది. ఆఖరి పదిసెకన్లలో ప్రత్యర్థిని రింగ్‌లోంచి బయటకునెట్టి...కింద పడేసి పాయింట్లు సాధిస్తూ 5–4తో విజయం సాధించింది. ఫ్రీ క్వార్టర్స్‌లోమరియానా చెర్దివరాతో హోరాహోరీ పోరు సాగింది. ఇద్దరికీ5–5పాయింట్లు వచ్చాయి. ప్రత్యర్థిపైఆధిపత్యంపొందిన సాక్షినే విజయం వరించింది. తరువాత జరిగిన క్వార్టర్స్‌లో రష్యా ప్రత్యర్థి కోబ్లోవా చేతిలో ఓడిపోయింది. కోబ్లోవా ఫైనల్ చేరడంతో రెపిచేజ్ రౌండ్లలో తలపడే అవకాశం సాక్షికి లభించింది. తొలిరౌండ్‌లో మంగోలియా కుచెందిన పురెవ్‌డోర్జిన్ ఓర్కాన్‌ని 12–3తేడాతో ఓడించి..కిర్గిజిస్థాన్‌కు చెందని బెకావోతో తుదిపోరుకు సిద్ధమైంది. బపెకావో బలమైన ప్రత్యర్థి. 0–5తో ముందంజ వేసింది. చివరి క్షణాల్లో వరసగా 8పాయింట్లు సాధించి చెకావోను మట్టి కరిపించి కాంస్యం సాధించింది. ఒలింపిక్స్ వేదికలో పతకాన్ని అందుకున్న నాలుగో భారతీయ మహిళగా, తొలి మహిళా మల్లయోధురాలిగా రికార్డు సృష్టించింది. సాక్షి అందించిన పతకంతో భారత్‌కు ఇప్పటికి 25 ఒలింపిక్స్ పతకాలు లభించాయి.



పి.వి. సింధు



సాక్షి మాలిక్

ఆమె

రియోలో తెలుగు షట్లర్ గురువారం గర్జించి స్వర్ణపతాకానికి అడుగుదూరంలో నిలిచింది. హైదరాబాద్‌కుచెందిన పీవీ సింధు బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ ఘనత సాధించిన భారత తొలి షట్లర్‌గా చరిత్రకెక్కింది. 21ఏళ్ల సింధు సెమీస్‌లో అసాధారణ పోరాటం ప్రదర్శించింది. రియోలో సాక్షిమాలిక్‌బోణీ కొట్టిన కొన్ని గంటల్లోనే అంతకంటే మెరుగైన పతాకానికి బాటలు పరిచింది. ఆత్మవిశ్వాసమే ఆయుధంగా కదనరంగంలో అప్రతహత విజయయాత్ర సాధించింది.

ప్రపంచ ఆరో ర్యాంకర్ నౌజోమి ఒకుహుర(జపాన్)ను మట్టి కరిపించింది. శుక్రవారం జరిగే అంతిమపోరులో పోరులో ప్రపంచ నెండర్‌వన్ కోలినా మారిన్(స్పెయిన్)తో సింధు అమీతుమీ తేల్చుకోనుంది. సుదీర్ఘ ర్యాలీలు, యాంగిల్ రిటర్న్స్,డ్రాప్ షాట్లతో ఒకుహారాపై విరుచుకు పడింది. 29నిమిషాలు సాగిన తొలిగేమ్‌లో ఆరంభంలోనే 4–1తో ముందంజ వేసింది. కోర్టు నలుమూలలా షాట్లుకొట్టింది. 32షాట్లపాటు సుదీర్ఘంగా సాగినర్యాలీలో పీవీ ఫోర్‌హ్యాండ్ క్రాస్‌కోర్టు రిటర్న్‌తో పాయింట్ నెగ్గి 9–6తో నిలిచిన సింధు ప్రత్యరికొట్టిన షాట్ వైడ్‌గా వెళ్లడంతో 11–6తో విరామానికి వెళ్లింది. ప్రత్యర్థిని నెట్ వద్ద బోల్తా కొట్టించి 18–15తో సులభంగా గేమ్‌నెగ్గేలా చేసింది.

ఇక గోల్డ్‌పైనే దృష్టిపెట్టిన సింధు ప్రత్యర్థి కరోలినా మారిన్ స్పెయిన్ షట్లర్ వరల్డ్ నంబర్ 1 ర్యాంకర్. సింధు తల్లిదండ్రులు ఇద్దరూ క్రీడాకారులే.. తండ్రి వాలీబాల్ ప్లేయర్, సింధుకు నాన్న ఇన్‌స్పిరేషన్. తరువాత పుల్లెల గోపీచంద్. సింధు కున్న బలం అటాకింగ్ పవర్. ఎక్కువ ఎత్తు ఉండటం వల్ల ప్రత్యర్థి ప్లేయర్లు కింద కిందనే ఆడతారు అంటోంది సింధు. మన తెలుగు షట్లర్ బంగారుపతకంతో తిరిగిరావాలని, భారతమాతకు స్వర్ణ సింధూరం దిద్దాలని ఆశిద్దాం..

### నేపథ్యం

సాక్షిమాలిక్ తట్టి సుదేశ్ మాలిక్, తండ్రి సుఖదీర్ మాలిక్‌లు ఆనందం పట్టలేకపోయారు. మోక్రా గ్రామంలో 1992,సెప్టెంబర్ 3న సాక్షి జన్మించింది. తండ్రి సుఖ్‌బీర్‌మాలిక్ ఢిల్లీ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌లో చిరుద్యోగి. తాత మల్లయోధుడు. ఆయనతో వెళ్లి కుస్తీ పోటీలు చూసేది. అప్పుడే కోచ్ ఈశ్వర్ భుజం తట్టి ఆమెకు అండగా నిలిచారు. 2014లో కామన్వెల్త్ క్రీడల్లో 60 కేజీల విభాగంలో స్వర్ణపతకాన్ని గెలుచుకుంది. 2015లో దోహాలో సీనియర్ ఆసియా రెజ్లింగ్ బాంపియన్‌షిప్‌లో కాంస్యతకాన్ని సాధించింది. దేశం తనకు అందించిన మద్దతుకు సాక్షి ధన్యవాదాలు చెప్పింది.

## తగ్గిన బంగారం దిగుమతులు

**న్యూఢిల్లీ :** దేశీయంగా బంగారం దిగుమతులు గణనీయంగా క్షీణించాయి. ప్రస్తుత ఆర్థికసంవత్సరం ఏప్రిల్– జులై క్వార్టర్‌లో సుమారు. 76 శాతం బంగారం దిగుమతులు తగ్గాయని భారతదేశ అసమాన జాతీయ పంపిణీ నెట్ వర్క్ (ఎంఎంటిసి–పీఏఎంపీ) వెల్లడించింది. ఈ క్వార్టర్‌లో 60 టన్నుల బంగారం దిగుమతి అయినట్లు బంగారం, వెండి, రిఫైనరీ ఎంఎంటీసీ–ప్యాంప్ తెలిపింది. ఎగుమతి సుంకాలు, ఇతర పన్నుల ప్రభావం బంగారం, వెండి దిగుమతులపై పడిందని వీరు వెల్లడించారు. గత ఏడాది 250 టన్నులతో పోలిస్తే ఇది భారీ క్షీణత అని తెలిపింది. అయితే అనధికారిమార్గంలో దాదాపు 80 టన్నుల బంగారం దిగుమతి అవుతున్నట్లు తేలింది. ఈ నాలుగు నెలల్లో అనధికారిక మార్గాల ద్వారా బంగారం 80 టన్నుల దిగుమతి కావడం ఆశ్చర్యంగొలిపే విషయం. దీన్ని 3–4 శాతం తగ్గించకపోతే ఈ ధోరణి మరింత పెరిగే ప్రమాదముందని ఎంఎంటీసీ ఎండీ రాజేశ్ ఖోస్లా తెలిపారు. తమ సంస్థ దిగుమతులు కూడా గత ఏడాదితో పోలిస్తే 5 టన్నుల పడిపోయిందని నివేదించింది. ప్రపంచంలో బంగారంలో వినియోగంలో చైనా తర్వాత భారత్ నిలుస్తుంది. దిగుమతితో రెండవ అతిపెద్ద దిగుమతిదారుగా ఉంది. కాగా ఈ ఏడాది చివర్లో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను పెంచవచ్చనే అంచనాలతో డాలర్ బలిఅవుడంతో అంతర్జాతీయ మార్కెట్లో క్షీణించిన బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. దేశీయ మార్కెట్‌లో గత రెండురోజులుగా నష్టాలబాటలో నడిచిన బంగారం రూ.25లు తగ్గి 10 గ్రాములు బంగారం ధర రూ.31,075కు చేరింది. వెండి ధర రూ.350లు నష్టపోయి కేజి వెండి రూ.46,500కు చేరింది. పండగల నేపథ్యంలో రిటైలర్ల నుండి బంగారానికి డిమాండ్ పెరగడంతో ధరకూడా కాస్త పెరిగిందని బులియన్ వర్తకులు వెల్లడించారు. అంతర్జాతీయంగా బంగారం ధర 0.19 శాతం తగ్గి ఔన్స్ 1,335.70డాలర్లకు చేరింది. దేశరాజధానిలో 99.9 మరియు 99.5 శాతం స్వచ్ఛమైన బంగారం రూ.25.లతో రూ.31.075, రూ.30,925కు చేరింది. వెండి గత రెండు సెషన్లలోనూ రూ. 230లు నష్టపోయింది. సవరు బంగారంలో మార్పేమీలేదు.

## దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ భారతీయులే



**న్యూఢిల్లీ :** దేశంలో పుట్టిన ప్రతివారూ. భారతీయులేనని కాని, కొద్దిమంది మాత్రమే స్వాతంత్ర్య ఫలాలు అందుకుంటున్నారని, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ విమర్శించారు. హింస, భావస్వేచ్ఛపై ఆంక్షలు లేని యువత దేశాభివృద్ధికోసం సంఘటనలను కొద్ది రోజుల నుంచి చూస్తుమని, దళితులపై దాడుల నేపథ్యంలో ఆయన ప్రస్తావించారు. దేశంలో పుట్టిన ప్రతిమనిషి భారతీయులేనని ప్రతివ్యక్తికీ గౌరవంతో పాటు భావవ్యక్తీకరణ స్వేచ్ఛకూడా అవసరమని, స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని స్వాతంత్ర్య సందేశంలో ప్రకటించారు. ఎక్కడైతే భయానికి తావులేకుండా ఉంటుందో అక్కడ ఆలోచనలు ముందుకు సాగుతామని మహాత్మా గాంధీ చెప్పారని గుర్తుచేశారు. నిజం కోసం మనమంతా మహాత్మా గాంధీ చెప్పారని గుర్తుచేశారు. నిజం కోసం మనమంతా పోరాడాలని రాహుల్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా పదవీభాధ్యతలు స్వీకరించిన మూడో ఏడాది పార్టీ ప్రధాన కార్యాలయంలో మొదటిసారిగా రాహుల్ జెండాను ఎగురవేశారు. ఎన్నో త్యాగాలు చేసి స్వాతంత్ర్యం తెచ్చిన యోధులు మన మధ్యలేకపోయినా ఎప్పుడూ మనతో ఉండే రాజ్యాంగమనే పవిత్ర గ్రంథాన్ని కానుకగా ఇచ్చారన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు మన్మోహన్ సింగ్, ఏకే ఆంటోనీ, గులాంబ్‌నబీ ఆజాద్, ఆనందశర్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎండలతో భక్తులు విలవిల..!

**రాజధాని ప్రతినిధి ;( విజయవాడ) :** పుష్కరాల వేళ కృష్ణా తీరం భక్త జన సంద్రంగా మారింది... పవిత్ర కృష్ణమ్మ వడిలో పుణ్య స్నానమాచరించిన భక్తులకు చల్లని మలయ మారుతం తాకితే బావుండు.. నీటి అలలపై వచ్చే చల్లగాలికి బుదులు నిండు వేసవిలో వీచే వడగాడ్పులు వీచాయి..పుష్కరుని కటాక్ష వీక్షణం భక్తులపై ఉంటుందో లేదోగాని, ప్రచండ భానుడి ప్రతాపం మాత్రం భక్తులేమిటి విధినిర్వహణలో ఉన్న వివిధ శాఖల అధికారులు సైతం భానుడి ప్రతాపానికి ఆయాసపడుతూ భక్తులకు సేవలందించారు. అనేక ప్రాంతాలనుంచి పిల్లా, పాపలతో, వృద్ధులతో పుష్కర స్నానాలకు వచ్చిన భక్తులు ఎక్కడ నీడ దొరికితే అక్కడ సేద తీరేందుకు నానా ప్రయాస పడ్డారు.. అక్కడక్కడ ఏర్పాటు చేసిన టెంట్ల కింద ఉండేందుకు భక్తులు ప్రయత్నించారు. ఆయా టెంట్లు వివిధ విభాగాల అధికారుల కోసం, సిబ్బంది కోసం ఏర్పాటు చేసేవి కావడంతో భక్తులను వాటిలో సేద తీరేందుకు ఉంచలేని పరిస్థితి ఉంది. అయితే కొన్ని చోట్ల భక్తులకోసమే ఏర్పాట్లు చేసిన చోట్ల సేద తీరారు. మొదటిరోజునాడు భక్తులు పెద్దగా హాజరు కాలేదు. కాని భక్తులు కృష్ణా నదికి వదరలా కొచ్చినంతగా జనవరద ఉప్పొంగినట్లు కనిపించారు. ఇదిలా ఉంటే పుష్కర ఘాట్ల వద్దకు వెళ్లే సంద ర్భాల్లో కొంత దూరం ఉండగానే భక్తుల వాహనాలు ఆ పేస్తున్నారు. దీంతో చిన్న పిల్లలు, వృద్ధులతో కింద కాళ్లు కాలుతుంటే నడిచి స్నాన ఘట్టాల వరకు వెళ్లేందుకు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. కొందరు కాళ్లు కాలుతుండడంతో నడక మానేసి పరుగులు తీశారు. దాదాపు పరుగు తీయగలిగిన వారంతా పరుగో...పరుగో అంటూ భానుడి ప్రతాపం నుంచి బైట పడే ప్రయత్నంచేశారు. కొంత మంది ఎండల వేడికి సొమ్మ సిల్లి పడిపోయారు. అయితే అలాంటి వారికి వెంటనే వైద్య సేవలు అందించేందుకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఒక వేళ వడదెబ్బ తగిలినా వెంటనే వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేశారు.

**ఏర్పాట్లు పై భక్తులు సంతృప్తి....**

ప్రభుత్వం పుష్కర ఏర్పాట్ల విషయంలో ప్రభుత్వం ఓ విధంగా బాగానే చేసిందనే అభిప్రాయాలు భక్తుల్లో వ్యక్త మవుతున్నాయి.అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని స్వయంగా ముఖ్యమంత్రే వివిధ స్నాన ఘట్టాల వద్ద పరిశుభ్రత, భక్తులకు వివిధ సౌకర్యాల కల్పనకు సంబంధించి పర్యవేక్షిస్తున్నారు. దీంతో స్నాన ఘట్టాల వద్ద పరిశుభ్రత తోపాడు వివిధ సౌకర్యాలు భక్తులకు బాగానే అందుతున్నాయి. స్నాన ఘట్టాలకు వరకు ఆర్టీసి బస్సులు ఫ్రీగా నడిపిస్తోంది. విజనవాడనగరంలో ఎక్కడ నుంచి ఎక్కడికి వెళ్లాలన్నా ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించారు.

## ముస్లింలకు ప్రశాంతత లేదు : ఆజంఖాన్

**రాంపూర్ :** అమెరికాలో షారుఖ్‌ఖాన్‌కు ఎదురైన అవమానంపై యూపీ మంత్రి ఆజంఖాన్ తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రపంచ ముస్లింలు ఎదుర్కొంటున్న నేటి పరిస్థితులకు అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా, భారత ప్రధాని నరేంద్రమోడీ కారణమని అన్నారు. ముస్లింలను మోడీ, ఆయన అమెరికా మిత్రుడు ఒబామా ప్రశాంతంగా బతకనివ్వడం లేదని వ్యాఖ్యానించారు. 'మేము ( ముస్లింలు) ఎంతో కలత చెందిఉన్నాం. ఎటు వెళ్లాలో పాలుపోవటం లేదు' అని ఆజం కాన్ ఆందోలన వ్యక్తంచేశారు. "సందర్భం గా కౌన్ యహా, దర్ద్ భరే దిల్‌కి జుబాన్... జాయేతో జాయే కహా" (బాధతో నిండిన మనస్సుల వెళ్లాలంటే...ఎక్కడి వెళ్లాలి...)అన్న పాత హిందీ పాటను ఆయన గుర్తుచేసుకున్నారు. మంచి ఉద్దేశంతోనైనా సరే బుల్లెట్లను వాడటం సరి కాదని ఘజియాబాద్‌లో బీజేపీనేత బ్రిజ్‌పాల్ తియోతియాని ఉద్దేశించి ఆజంఖాన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి మెరుగుగా ఉందని నేరస్థులపై పోలీసు యంత్రాంగం తగు చర్యలు తీసుకుంటోందని అన్నారు. బీఎస్పీ శాసనసభ్యులు చాలామంది బీజేపీలో చేరుతుండటంపై ప్రశ్నించగా 'అనేకమంది రాజకీయ నాయకులకు పాలక బీజేపీలో నోట్లు అచ్చువేసే అవకాశాలు బహుళంగా కనిపిస్తుంటాయి' అని విమర్శించారు.

## 2,800 మీటర్ల జాతీయ జెండా

- గిన్నిస్‌బుక్ రికార్డులో చేరుస్తాం
- అనంత జిల్లాను స్మార్ట్ సిటీగా మారుస్తాం
- ప్రతి ఇంటా త్రివర్ణ పతకం ఎగరాలి. ఉపముఖ్యమంత్రి కేఈ క్రిష్ణమూర్తి

**రాజధాని (అనంతపురం ,కలెక్టరేట్) :** 70వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పేరస్కరించుకుని అనంతపురం నగరంలో 2,800 మీటర్ల జాతీయ జెండాను విద్యార్థులు తీసుకెళ్లడం అభినందనీయమని, గిన్నిస్ బుక్ రికార్డులో చేర్చడానికి తన వంతు కృషి చేస్తానని ఉపముఖ్యమంత్రి, రెవెన్యూశాఖమంత్రి కేఈ క్రిష్ణమూర్తి స్పష్టం చేశారు. స్థానిక క్లాకటవర్ వద్ద 2,800 మీటర్ల పొడవు కలిగిన త్రివర్ణ పతకాన్ని డిప్యూటీ సీఎం కేఈ క్రిష్ణమూర్తి మంత్రులు పల్లె రఘునాథరెడ్డి, పరిటాల సునీత, జెడ్పీ చైర్మన్ చమన్‌సాబ్,ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, కలెక్టర్ కోన శశిధర్, డీఐజీ ప్రభాకర్‌రావు, ఎస్పీ రాజశేఖర్‌బాబులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, ఆగస్టు15న జాతీయ జెండా వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోందని, ఈ వేడుకలను విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. అనంతలో చేపడుతున్న ఈ వేడుకలను కనివినీ ఎరుగని రీతిలో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లను సిద్ధం చేసిందన్నారు. ఈ వేడుకలకు ఇప్పటికే ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేసిందన్నారు. అనంతరం అర్‌అండ్‌బి విశ్రాంతి భవన సముదాయాన్ని మంత్రులు కేఈ క్రిష్ణమూర్తి, పల్లె రఘునాథరెడ్డి, స్థానిక శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి, జెడ్పీ చైర్మన్ చమన్‌సాబ్, ఎమ్మెల్యే శమంతకమణి, నగర మేయర్ స్వరూప, ఎమ్మెల్యేలు పార్థసారథి, హనుమంత రాయచౌదరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయంట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, టీడీపీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతలో మొట్టమొదటిసారిగా 2,800 మీటర్ల జాతీయ

**జెండాను ప్రదర్శించిన విద్యార్థులు :** స్వాతంత్ర్య దినోత్సవం వచ్చిదంటే ప్రతి ఒక్కరు పండుగలా చేసుకుంటారు. అందులో భాగంగా 70 సంవత్సరాలల్లో మొట్టమొదటిసారిగా 4 వేల మంది విద్యార్థులతో జాతీయ జెండాను నగరంలో ప్రదర్శించారు. ఆర్ట్స్ కాలేజి నుంచి ప్రారంభమైన జాతీయ జెండా, ర్యాలీ 3 కిలోమీటర్ల వరకు సాగింది. నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబిలేసు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా జెండా తయారైంది. గత ఏడాదిలో రొద్దంలో 1500 మీటర్ల జాతీయ జెండాను ర్యాలీగా తీసుకెళ్లితే ఈ ఏడాది మొట్టమొదటిసారిగా 2,800 మీటర్ల జాతీయ జెండా ప్రదర్శించడం అనంతపురం జిల్లాకు గర్వకారణం.

## రాష్ట్రంలో ఉర్దూ యూనివర్సిటీ ప్రారంభం

- ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు బోధన
- ఆదోనిలో త్వరలో ఉర్దూ జూనియర్ కళాశాల
- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



**రాజధాని :** కర్నూలులోని ఉస్మానియా కళావాల ప్రాంగణంలో తాత్కాలికంగా డా.అబ్దుల్ హఖ్ ఉర్దూ యూనివర్సిటీ తరగతి గదులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీమోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ముఖ్యఅతిథిగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలి ప్రభుత్వ యూనివర్సిటీ డాక్టర్ అబ్దుల్‌హక్ ఉర్దు యూనివర్సిటీ అన్నారు. దీనిని కడప జిల్లాలో ఏర్పాటుచేయాలని ఎంతో వత్తిడి వచ్చినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు కర్నూలు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇక్కడ నెలకొల్పామన్నారు. యూనివర్సిటీకి అవసరమైన 200 ఎకరాల భూమి కేటాయించామని, ఇప్పటికే 125 ఎకరాలను స్వాధీనం చేశామన్నారు. వర్సిటీ నిర్మాణానికి రూ.175 కోట్ల మంజూరు చేసినట్టు చెప్పారు. రెండేళ్లలో సొంత భవనాలు నిర్మిస్తామన్నారు. చాలా పాఠశాలలో మౌలిక సదుపాయాలు సక్రమంగా లేవని గుర్తించిన తర్వాత రూ.5 వేల కోట్లు మంజూరు చేసినట్టు వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇంగ్లీషు విద్యపై మోజుతో పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పిస్తున్నందున దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో 4 వేల పాఠశాలలో ఇంగ్లీషు విద్యాబోధన ప్రవేశపెట్టినట్టు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా ఎల్‌కేజీ, యూకేజీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చాలా మంది ఉపాధ్యాయులు సక్రమంగా పనిచేయడం లేదని, మంచి ఉత్తీర్ణత వచ్చిన పాఠశాలలను గుర్తించి అక్కడి ఉపాధ్యాయులకు వేయిటేజ్ 25 శాతం ఇస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులను బయోమెట్రిక్ విధానం అమలు చేస్తున్నామని, 75 శాతం హాజరు ఉన్న వారికే ఫీజురీయింబర్స్‌మెంట్ వర్తింస్తుందన్నారు. ఆదోనిలో ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని, త్వరలోనే బ్యాక్‌లాగ్ పోస్టులును పూర్తిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి క్రిష్టమూర్తి కర్నూలు జిల్లాను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అత్యధిక ముస్లిం జనాభా ఎక్కువ ఉన్న కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుతూ ఉన్నత స్థానాలకు చేరాలని, ఆయన కోరారు. రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో ఆర్‌యూ వీసీ నరసింహులు, ఎస్పీ ఆకే రవికృష్ణ, జేసీ రామస్వామి, ఎమ్మెల్యే మణిగాంధీ, ఉస్మానియా కాలేజీ కరస్పాంటెండెంట్ హాజరా, డాక్టర్ జావేద్‌రషి తదితరులు పాల్గొన్నారు.

## కిక్కిరిసిన బెజవాడ రైల్వే, బస్‌స్టేషన్లు

- ఒక్కరోజే రైల్వే ఆదాయం కోటికి పైనే
- ట్రాఫిక్ స్తంభనతో బస్సుల్లో ప్రయాణీకుల ఇక్కట్లు

**రాజధాని ప్రతినిధి– విజయవాడ :** కృష్ణా పుష్కరాలకు తరలి వచ్చిన యాత్రికులతో సోమవారం విజయవాడ రైల్వేస్టేషన్‌తో పాటు శాటిలైట్ స్టేషన్లు, పండిట్‌నెహ్రూబస్‌స్టేషన్, సిటీ టెర్మినల్ కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచి అన్ని మార్గాల వైపునుంచి వచ్చిన రైళ్లన్ని కిక్కిరిసిపోయాయి. విజయవాడ రైల్వేస్టేషన్‌లో దిగిన యాత్రికులను నేరుగా పుష్కర నగర్‌లకు తరలించి అక్కడి నుంచి ఉచిత బస్సుల ద్వారా స్నాన ఘాట్లకు చేరుస్తున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల నుంచి రైళ్లలో వచ్చే యాత్రికులకు గుణదల రైల్వేస్టేషన్‌లో నిలిపివేస్తున్నారు. తిరుపతి, చెన్నై వైపు నుంచి వచ్చే రైళ్లను కృష్ణా కెనాల్ దగ్గర ఆపి సమీపంలో ఘాట్లకు తరలిస్తున్నారు.సికింద్రాబాద్ వైపు నుంచి వచ్చే వారిని గుంటుపల్లి , ఇబ్రహీంపట్నం, ఫెర్రీ ఘాట్లకు తీసుకెళ్తున్నారు.పుష్కర స్నానాలు ఆచరించిన తర్వాత తిరుగు ప్రయాణమయ్యే వారితో రైల్వేస్టేషన్‌లోని ప్లాట్ ఫారాలు నిండిపోయాయి. బుకింగ్ కౌంటర్లు వద్ద బారులు తీరడంతో ఏవీటియంతో పాటు తాత్కాలిక బుకింగ్ కౌంటర్ల ద్వారా టిక్కెట్లు అందజేస్తున్నారు.రైల్వే పుష్కరనగర్‌లో పెద్ద ఎత్తున ప్రయాణీకులు చేరుకోవడంతో రైల్వేతోపాటు స్వచ్ఛంద సంస్థలు యాత్రికులకు భోజనాలు సమకూర్చారు. ప్రయాణీకుల భద్రతకు అర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులు నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. సీనియర్ సెక్యూరిటీ కమిషనర్ ఎస్.ఆర్.గాంధీ సిబ్బందితో కలిసి నిత్యం స్వయంగా ప్లాట్‌ఫారాలపై తిరుగుతూ ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పర్యవేక్షించారు.స్వాతంత్ర్య దినోత్సవం సోమవారం సెలవుదినం కావడంతో లక్షమందికి పైగా యాత్రికులు రైల్వేలో ప్రయాణించడంతో ఒక్క రోజే సాధారణ టిక్కెట్ల ద్వారా కోటి రూపాయలకు పైగా ఆదాయం వచ్చినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

**బస్టాండ్ నిండా జనం**

**కృష్ణ లంక :** పుష్కర యాత్రికులతో నగరం నలుమూలాల ఆర్టీసీ బస్సులు కిటకిటలాడాయి. కృష్ణా,గుంటూరు జిల్లాలకు ఆర్టీసీ యాజమాన్యాలు ఏర్పాటు చేసిన మూడు వేల ఉచిత సర్వీసుల్లో పుష్కర యాత్రికులు పోటెత్తారు. మంగళవారం నుంచి సెలవులు లేకపోవడంతో రాష్ట్రం నలుమూలల నుంచి పుష్కర యాత్రికులు నగరానికి పెద్ద సంఖ్యలో విచ్చేశారు. బస్సుల్లో కాలుతీసి కాలు పెట్టేందుకు వీలులేకుండా వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, సిటీ టెర్మినల్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. కనకదుర్గ వారధి, బెంజిసర్కిల్, యనమలకుదురు, పటమట , కానూరు, సిద్దార్ధ ఇంజనీరింగ్, ఆటోనగర్‌లోని పుష్కర నగర్ పాయింట్లలోనూ రద్దీ అధికంగా కనబడింది. ప్రతి మూడు నిమిషాలకు ఒక బస్సు తిప్పుతామని చెప్పినప్పటికి ఆ స్థాయిలో నడపలేకపోయారు. ప్రతి బస్సు ప్రయాణీకులతో కిక్కిరిసి తిరుగుతున్నా ప్రయోజనం లేకపోయింది. దీంతో బస్సులు కోసం రోడ్లపై గంటల తరబడి నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కృష్ణలంక వద్ద జాతీయ రహదారిపై ఐస్‌ఫ్యాక్టరీ సమీపంలో సోమవారం అనేకసార్లు గంటల తరబడి ఆర్టీసీ బస్సులతో సహా అన్ని వాహానాలను పోలీసులు నిపివేశారు. చాలా చోట్ల ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. ప్రయాణికులు తీవ్ర అగ్రహావేశాలు వ్యక్తం చేశారు.



విజయవాడ రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫామ్‌పై యాత్రికుల రద్దీ

## క్లాసిఫైడ్స్

రాజధాని ప్రాంతంలో స్థలాలు, పొలాలు కొనదలచిన, అమ్మాలన్నా సంప్రదించగలరు.
దాదా : 9441754056, రాయపూడి
వి. రవిశంకర్ : 9989360960, విజయవాడ.
ఎస్‌కె నాగుల్ : 9912192112, తుళ్ళూరు
ఎన్. రామోహనరావు : 8801933160, మందడం.

దాదా మెడికల్ ఫాన్సీ స్టోర్స్
& జిరాక్స్ తీయబడును
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి, రాజధాని ప్రాంతం
కౌసర్ : 9989035143, రాయపూడి.

ఖాజా ఖాదర్ రైస్ & జనరల్ స్టోర్స్
సరసమైన ధరలకు అన్ని కంపెనీల బియ్యం
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా .
షేక్ జానీ, సెల్ : 9948450791

వివాహా బంధం
అన్ని కులముల, మతముల వారికి పెళ్ళి సంభంధములు చూడబడును.
షేఖ్ జానీ : 9985394613
అయ్యప్పనగర్, విజయవాడ.

REALESTATE

అనంతవరం గ్రామంలో పూలింగ్‌లో లేనిది, దారి, నీటివసతికల 5 నుంచి 10 ఎకరముల పొలము కావలెను. సంప్రదించండి
9440662699

కంచికచర్ల,దొనబండ ఏరియాలలో 25 ఎకరముల పొలం కావలెను. ఫోన్ : 9676844442

రేమండ్ టైలర్స్
మెయిన్ బజారు, తుళ్ళూరు

చంద్రిక ట్రేడర్స్
సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్స్, సానిటరి వేర్ హోల్‌సేల్ అండ్ రిటేల్
రాయపూడి, తుళ్ళూరు మం. గుంటూరు జిల్లా.
ఫోన్ : 9908073516

కె.జి.ఎన్ కార్ ట్రావెల్స్
24 గంటలు కార్లు సప్లయ్ చేయబడును
ఫోన్ : 97040748420

సన్నిధి వెంకట పున్నారావు ,ఎల్ఐసి ఏజెంట్
కేరాఫ్ వైభవ్ డ్రస్సెస్
బ్యాంక్ రోడ్డు, తుళ్ళూరు
సెల్ నెం. 9848407935

స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ దుర్ముఖినామ సంవత్సరం

# నాడీ జ్యోతిష్యం

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి
cell : 90324 50197

## 12 రాశుల ఫలితాలు ఆగస్టు 21 - 27

**మేషరాశి :** 07సం॥ నుండి 13 సం॥ వయస్సు వారికి వివాహాది శుభకార్యాలు నెరవేరుట స్త్రీలు, భార్య వల్ల లాభాలు దినదినాభివృద్ధి బాకీలు వచ్చుట స్త్రీలకు శుభము పురుషులకు మిశ్రమ ఫలితాలు వృత్తి వ్యహార లావాదేవిలో ఆటంకాలు ఉన్న నిదానంగా అందరి సహకారంతో శుభఫలితాలు పొందుతారు. అంతరంగికంగా స్త్రీలు ప్రదాన పాత్ర పోషించి కుటుంబమునకు శుభము.

**వృషభరాశి:** 13 సం॥ నుండి 20సం॥ వయస్సు వారికి జీవితం కుటుంబ వృద్ధి కోసం కష్టనడుదురు. దైర్య సాహసాలు ప్రకటించి ప్రతి కార్యం సాధించుకొందుదురు. సంతానం వల్ల వివాహాది శుభకార్యాలు వల్ల కొంత ఖర్చులు అంతర్గత విషయాలలో స్త్రీలు ప్రదానపాత్ర పోషించి వ్యవహారాలు చక్కదిద్దుతారు. దానిలో అనేక ఆందోళనలు.. భార్యభర్తలు, స్త్రీ, పురుషుల ఒకరి కొకరు సహకరించికొని శుభమార్గంలో ప్రయాణిస్తారు.

**మిధునరాశి :** 20 సం॥ నుండి 26 సం॥ వయస్సు వారికి సర్వసుఖసౌఖ్యాలు అనుభవింతురు గృహ, వాహన కోసం ధనము ఖర్చులు చేయుదురు సోదర, సోదరీమణలతో ఆస్తిపాస్తులు చికాకులు మిశ్రమ ఫలితాలతో తెలత్తుట కొన్ని చికాకులు స్త్రీల వల్ల ఉండవచ్చు. కావలసినంతవరకు ధనప్రాప్తి లభించును గుట్టుగా రహస్యంగా జీవితం సాగుట అంతర్గత: శుభకార్యాలు జరుగును.

**కర్కాటక రాశి:** 27సం॥ నుండి 32 సం॥ వయస్సు వారికి సర్వసుఖ భోగములు అంతా ఆనందమయముతో ముందుకు సాగుట దైర్యసాహసాలు వృత్తి .ఉద్యోగ, వ్యాపార అభివృద్ధి శుభకార్యాలు నెరవేరుట. సంతాన విషయంలో కొంత చికాకులు అనుభవించును అన్నదమ్ముల ఆస్తి విషయాలలో చికాకులుపడును. అవమానభంగములు జరుగును. కావలసినంత వరకు ధనప్రాప్తి లభించును.

**సింహరాశి:** 33సం॥ నుండి 39 సం॥ వయస్సు వారికి సర్వసుఖ ప్రాప్తి అందరి సహకారం లభించుట భార్య, భర్త అరోగ్యము గురించి అలోచనలు చేయుట గుండె ,కిడ్నీలు, నరాలు బలహీనం ఉండవచ్చు. పైకి అంతా బాగుంటుంది. అంతర్గత: అనారోగ్యం బలహీనం ఉండవచ్చు 25 నుండి 59, 66 నుండి 72 సం॥ వయస్సు వారికి అనేక జాగ్రత్తలు తీసుకొనుట మంచిది. మొత్తం మీద దినదినాభివృద్ధి.

**కన్యరాశి:** 40సం॥ నుండి 45 సం॥ రాల వయస్సువారికి శారీరక మానసిక బలం తప్ప ప్రతి విషయంలో జీవన పోరాటంలో అలసిపోవుట ఏ సుఖసౌఖ్యాలు అనుభవించలేకపోవుట. అంతర్గత: బహిర్గత: అసంతృప్తి పొందుతారు. కొన్ని సందర్భములలో ఎందుకు పుట్టామా అనిపిస్తుంది. సమస్యలకు పరిష్కారము దొరకదు. అంతర్గత: ప్రేమ వివాహాలకు అవకాశం ఇరువురి జాతకాలు బలహీనమే అన్ని కష్టాలే అనుభవించును.

**తులారాశి :** 46సం॥ నుండి 52 సం॥ రాల వయస్సు వారికి సర్వ విధాలుగా దినదినాభివృద్ధి అందరి వల్ల లాభాలు వివాహాది శుభకార్యాలు వల్ల లాభాలు కలుగుతాయి ప్రతి విషయం అనుకోకుండా ఫలిస్తుంది. ప్రతి విషయం ఆచితూచి శుభము అంటేనే ముందు అడుగులు వేస్తారు. కొంత సంతానం వల్ల చికాకులు ఉండవచ్చు 72 సం॥ పైబడినవారువా అరోగ్య సూత్రాలు పాటించుట మంచిది. వృధ్ధాప్యంలో కష్టం అనుభవించును.

**వృశ్చికరాశి :** 53 సం॥ నుండి 58 సం॥రాల వయస్సు వారికి తల్లి, గృహ, వాహన, సర్వ సుఖాలు సోదర, సోదరీమణులు ఆస్తి పాస్తులు వల్ల చికాకులు అనుభవింతురు. సర్వ శుభకార్యాలు నిదానంగా ఫలించుతాయి మొత్తం మీద దినదినాభివృద్ధి వృత్తి ఉద్యోగులందు లావాదేవిలందు లాభము పొందుతారు. కావలసినంత వరకు ధనప్రాప్తి కటుగుట. ఆశ్చర్యంగా వివాహాది శుభకార్యాలు నెరవేరుట సంతానం విషయం అంతర్గత: బాధ.

**ధనస్సురాశి :** 59 సం॥ నుండి 65 సం॥రాల వయస్సు వారికి వివాహాది కార్యాలు వల్ల లాభాలు వృత్తి ఉద్యోగ, వ్యవహార లావాదేవిల వల్ల లాభాలు, ప్రేమ వివాహంకు అవకాశం అన్ని విషయాలలో ఆచితూచి పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటారు. సర్వత్రా అందరి సహకారం వల్ల లాభాదాయకం సంతానం అనుకూలతలు అంతర్గత: స్త్రీలకు మానసిక ఒత్తిడి, ఆందోళనలు 59 నుండి 65 సం॥ వారికి అనారోగ్యం.. గుండె, బలహీనం రావచ్చు.

**మకరరాశి :** 66 సం॥ నుండి 72 సం॥రాల వయస్సు వారికి ధనము ఉన్నదన్నది మాత్రమే మిగతా ప్రతి విషయములో అందోళన, ఆత్రుతతో పాటు మాటలు నిర్ణయాలు సోదర, సోదరీమణులు కుటుంబ సభ్యులు గవర్నమెంటు సెంట్రల్ గవర్నమెంట్ ఎవరి స్థాయి తగ్గట్టుగా వారికి అనేక సమస్యలతో ఉంటారు. ఎదుర్కొనుట బహిర్గత: శత్రు స్థానంలో ఉన్నట్టే అంతర్గత: మొండితనం పట్టుదలతో సమస్యలను ఎదుర్కొనుదురు నిలబెట్టుకుంటారు.

**కుంభరాశి:** 73 సం॥ నుండి 78సం॥రాల వయస్సు వారికి అనేక మానసిక టెంక్షన్స్ వృత్తి ఉద్యోగ వ్యాపారాలు లావాదేవిలలో నిదానంగా సాగును. శ్రమకు తగ్గ ఫలితాలు కన్పించపోవును. సన్యాస యోగంలో రాజయోగం అనుభవింతురు. అన్ని ఉన్న సుఖపడేది తక్కువ అంతర్గత: పురుషులకు సంతృప్తి స్త్రీలకు గుండె నొప్పి ఎదుర్కొని నిలడుదురు. ఈ వారంలో 59 నుండి 65 సం॥ వయస్సువారికి అరోగ్య సూత్రాలు పాటించాలి.

**మీనరాశి :** 0 నుండి 6సం॥ రాల వయస్సు వారికి వృత్తి ఉద్యోగ వ్యాపారంలో ఆత్మశక్తి భూగస్వామి అలోచనలు బట్టి నిర్ణయాలు తీసుకొందుతారు. సుఖము, దుంఖము రెండు విధానాలుగా ఫలితాలు ఉంటాయి. అవమాన భంగములు కృషికి దగ్గ ఫలితాలు కనిపించకపోవుట అంతర్గత: మానసిక టెంక్షన్స్ మిశ్రమ ఫలితాలు పొందుతారు. పురుషులు నిదానం రహస్యం, స్త్రీలు, డైరెక్టర్స్ ప్రవర్తనంతో సాధించుతారు. ప్రతిరాశి స్త్రీలు ఈ వారంలో 59 నుండి 65 సం॥ వయస్సు వారికి గుండె నొప్పి అరోగ్య సూత్రాలు పాటించుట మంచిది.

## ఐక్యరాజ్యసమితిలో రెహ్మాన్ స్వరా భిషేకం

**న్యూయార్క్ :** భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి వేదికపై ప్రముఖ సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహ్మాన్ తన స్వర ప్రవాహంతో అభిమానుల్ని సమ్మోహితుల్ని చేశారు. ఇప్పటివరకు అలనాటి ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు ఎం.ఎస్.సుబ్బులక్ష్మికి మాత్రమే ఈ గౌరవం దక్కింది. ఆమె 1966లో ఐరాసలో జరిగిన ఓ కార్యక్రమంలో తన గాన మాధుర్యాన్ని వినిపించారు.సమితిలో కచేరీ చేసిన తొలి భారతీయురాలిగా చరిత్ర సృష్టించారు. ఇప్పుడు రెహమాన్‌కు ఆ అవకాశం దక్కింది. రెహ్మాన్ కార్యక్రమంతో అంతర్జాతీయ వేదికపై భారతదేశం 70వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్‌లో ఆమె జయంతి సందర్భంగా కచేరీ ప్రారంభించే ముందు సుబ్బులక్ష్మికి రెహ్మాన్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..“ ఇలాంటి అంతర్జాతీయ వేదికపై కచేరీ ఇస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. 1966లో... అంటే నేను పుట్టడానికి సరిగ్గా ఏడాది ముందు నా దేశానికి చెందిన ప్రముఖ గాయని సుబ్బులక్ష్మి ఇక్కడ కచేరీ నిర్వహించారు. ఆమె కచేరీ తర్వాత 50 ఏళ్లకు ఆ అదృష్టం నాకు దక్కింది” అని తన అభిప్రాయాలను పంచుకున్నారు రెహ్మాన్. కచేరీ ఫొటోలను ఫేస్‌బుక్‌లో ఆయన తన అభిమానుల కోసం ఉంచారు.



ఆరోగ్యం

# మన సంపూర్ణాహారం ఏది?



డాక్టర్. మంతెన సత్యన్నారాయణ

ఆహారంలో ఉండే స్థూలమైన భాగం ఈ శరీరాన్ని నిర్మిస్తే, సూక్ష్మమైన అంశం మన మనస్సుగా రూపొందుతుంది. పెద్దలు ఏనాడో చెప్పారు. మనం సంపూర్ణాహారం తింటే ఇవి రెండూ సంపూర్ణంగా తయారువుతాయి. మట్టి మంచిదైతే కుండ గట్టిగా ఉంటుంది. మనం సంపూర్ణాయుష్షుతో, సంపూర్ణారోగ్యంతో జీవించాలంటే మనం సంపూర్ణాహారాన్నే ఈ శరీరానికి అందించాలి. ఏ రంగు ఇంకు పెన్నులో పోస్తామో ఆ రంగు రాతే బయట కనబడుతుంది. అవసరం ఆకులద్వారా తీరాక ఇంకా మిగతా వాటితో పనేముందని మేకకు బాగా తెలుసు. ఇక మన విషయానికొద్దాము.మనిషి ఆహారం ఏదీ అంటే అందరూ నవ్వుకుంటారే తప్ప సమాధానం చెప్పరు. అన్ని జంతువుల విషయంలో వెంటనే సమాధానం వచ్చింది.కానీ మన ఆహారం గురించి అడిగితే మనకే తెలియడం లేదు. ఆ జంతువులు ఏమి తింటే మనకెందుకు మనమేది తినాలో మనకు తెలియాలిగానీ, ఆలోచించి చివరకు మనిషి చెప్పే సమాధానం, ఆ ఆరు జాతులు మనవేనని. క్రొవ్వు పదార్థాలు సరిగా ఉండవు మిగతావి ఐదు బాగానే ఉంటాయి. పండ్లలో కూడా ఇంతే. దుంపలలో అయితే ఒక్కపిండి పదార్థాలే ఎక్కువ తప్ప మిగతావి సరిగా ఉండవు. ఆకులలో అయితే క్రొవ్వ పదార్థాలే తప్ప మిగాతవి అన్నీ ఉంటాయి. పండ్లలో కూడా ఇంతే. దుంపలలో అయితే క్రొవ్వ పదార్థాలు తప్పుమిగతావి అన్నీ ఉంటాయి. మాంసాహారం అయితే, అది అన్నింటికంటే నీచమైన జాతి. మానవ జాతి ముట్టకూడని జాతి. అందుకే మన పెద్దలు దానికి నీచు అని పేరు

మన బ్రతుకు కూడా ఇంతే. ఈ సత్యాన్ని గ్రహిస్తే విషయం సులభమౌతుంది. లేదా ఆరోగ్యమనేది జీవితంలో అర్థం కాదు. ఈ ప్రకృతిలో భూమిపై జీవించే జీవరాశులలో ఎక్కువ భాగం తినే ఆహారం పదార్థాలను ముఖ్యంగా ఆరు జాతులుగా విభజించవచ్చు. అవి ఆకుజాతి, కూరగాయలజాతి, దుంపజాతి, పండ్లజాతి, గింజ జాతి, మానం జాతి మొ॥నవి. ఏదన్నా ఒక జాతి జంతువులు సామాన్యంగా ఒకే జాతి ఆహారాన్ని జీవిత కాలమంతా తిని జీవిస్తూ ఉంటాయి. ఉదాహరణకు మేకల ఆహారం ఏమిటని అడిగితే అందరూ ఆకులని చెబుతాయి. పులి ఆహారం అంటే మాంసం అని, చిలుక ఆహారం అంటే పండ్లని, పావురాయిల ఆహారం అంటే గింజలని ఇలా అందరూ ఒకే సమాధానం చెబుతారు. ఆ జీవులన్నీ ఈ ప్రకృతిలో తమ కొరకు తయారైన జాతి ఆహారాన్ని తిని మిగతా జాతి ఆహారాన్ని ముట్టనుకూడా. ఉదా॥కు మేకలు చెట్టుకుండే ఆకులను తిని కాయలు గానీ, పండ్లు గానీ, వాటి గింజలు గానీ కనిపించినా వదిలేస్తాయి. దాని కనపడ్డ ప్రతిదీ మనదే. ఒక జాతి అనే విచక్షణ మానవజాతికి లేదు. నానాజాతి సమితి లాగా, అన్నింటిని కలబోసి కూరడం తెలిసింది. అందుకే, నానాజాతి రోగాలన్నీ కలిపి ఒక్క మానవ శరీరాన్నే ఎన్నుకుంటున్నాయి. మానవుడు అన్ని జీవుల కంటే గొప్ప జీవి, కాబట్టి అన్ని జాతుల ఆహారాలలో గొప్ప జాతి ఏదో తెల్సుకుందాము.

సంపూర్ణాహారము అంటే సకల పోషక పదార్థాలను కలిగిన ఆహారము అని అర్థము. అన్నీ కలిపి ఒకే దానిలో దొరికే సూపర్ మార్కెట్ లాగా సూపర్ ఆహారాన్ని, ఆ, ఒక్కదాన్నే తిన్నా మనకు అన్నీ అందుతాయి. మనకు అప్పుడు, అది చాలింది, ఇది చాల్లేదు ఇది ఉంది, అది లేదు అని గొడవ ఉండదు. శరీరానికి ముఖ్యంగా ఏడు రకాల పోషక పదార్థాలు ప్రతిరోజూ అవసరం. అవి పిండిపదార్థాలు, మాంసకృత్తులు, క్రొవ్వు పదార్థాలు విటమిన్స్, మినరల్స్, ఎంజైమ్స్ మరియు పీచుపదార్థాలు. ఈ ఏడు పోషక పదార్థాలు ఏ జాతి ఆహారములో వుంటయో అది మనకు సంపూర్ణాహారం, కూరగాయలలో మాంసకృత్తులు, పెట్టారు. గింజలలో అయితే శరీరానికి కావలసిన ఏడు పోషక పదార్థాలూ ఉంటాయి. ముఖ్యముగా కావలసిన అన్ని రకాల మాంసకృత్తులు, క్రొవ్వ పదార్థాలు, ఎన్‌జైమ్‌లు పుష్కలంగా ఉంటాయి. మాంసకృత్తుల వల్ల శరీరానికి కండపుష్టి, క్రొవ్వ పదార్థాల వల్ల మేధాశక్తి, ఆయుష్షు లభిస్తూ ఉంటాయి. గింజజాతి ఆహారాన్ని సంపూర్ణ ఆహార జాతి అని చెప్పవచ్చు. ఈ రహస్యం మనకు తెలియడం లేదు గానీ మన పూర్వీకులకు ఏనాడో తెలిసింది. అందుచేతనే, దేవుడి ప్రసాదాలలో గింజలను (వడపప్పు కొబ్బరి) పెట్టారు. ఈ రూపంలోనైనా గింజలను తింటే బాగుపడతారని. పేరంటాలలో పెసలు శెనగలు, నువ్వుల చిమిలి, పెళ్ళిళ్ళలో, కర్మకాండలలో నవధాన్యాలు మొ॥నవి పెట్టి మన చేత తినిపించారు. కోడిపుంజులకు, ఎద్దులకు పందులకు ముందు గింజలనే పెడతారు. మేధాశక్తి విషయానికొస్తే, బ్రహ్మణులకు ఉన్న తెలివితేటలు, మేధాశక్తి ఇతర కులస్తులకు ఉండక పోవడం అందరూ గమనించే ఉంటారు. వారు ముఖ్యంగా వెనుకటి రోజుల్లో నవధాన్యాలను బాగా తిని, ఆ రకమైన పవర్‌ను పెంచుకున్నారు. మనం కూడా ఇకనుండీ ఆ గింజలను రోజులో ఒక్కసారి తిన్నా శరీర అవసరాలన్నీ తీరుతాయి. కబట్టి తినే ప్రయత్నం చేద్దాము. గింజలను తినమన్నామని సపోటా గింజలను, సీతాఫలం గింజలను కూడా తినకండి. ఏ గింజలను తినాలో, ఎలా తినాలో వివరంగా తెల్సుకుందాము.

## విజయవాడ బస్టాండ్ విశేషాలు



బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన స్పాలు



పిల్లల కోసం ఏర్పాటు చేసిన కార్లు




పుష్కరాల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశాల

# అసైన్డ్ భూముల పరిహారంలోనూ పరిహాసమా..?

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విమర్శ



తుళ్ళూరులోని కమ్యూనిటీ హాలు వద్ద మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు గద్దె చలమయ్య తదితరులు

**రాజధాని ప్రతినిధి- తుళ్ళూరు:** రాజధాని ప్రాంతంలోని అసైన్డ్ భూముల సాగుదారులకు పరిహారం అందించడంలో ప్రభుత్వం పరిహాసలాడుతోందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. గురువారం సంఘం నాయకులు రాజధాని ప్రాంతంలో పర్యటించారు. అసైన్డ్ భూముల సాగుదారులతో పాటు లంక, దేవాదాయ భూముల సాగుదారులను కలసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గద్దె చలమయ్య, వై.రాధాకృష్ణ తుళ్ళూరులోని కమ్యూనిటీహాలు వద్ద అసైన్డ్ సాగుదారులతో సమావేశమయ్యారు. అనంతరం చలమయ్య మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలోని అసైన్డ్, దేవాదాయ, లంక భూములకు ప్యాకేజీ ప్రకటించడంలో ప్రభుత్వం వివక్ష చూపుతోందని విమర్శించారు. రాజధాని పరిధిలో దేవాదాయ ధర్మాధాయ శాఖకు చెందిన 1500 ఎకరాలు, 2000 పైగా లంక, అసైన్డ్ భూములు మరో 2 వేల ఎకరాలు ఉన్నట్లు ప్రభుత్వ రికార్డులను బట్టి తెలుస్తోందన్నారు. ప్రభుత్వం పట్టాభూములకు నివాస ప్రాంతంలో 1000 గజాలు, వాణిజ్య ప్రాంతంలో 200 జరీబు భూములకు నివాస ప్రాంతంలో 1000, వాణిజ్య ప్రాంతంలో 450 గజాలు ప్యాకేజి ప్రకటించిన ప్రభుత్వం అసైన్డ్ భూములకు మాత్రం నివాస ప్రాంతంలో 800 గజాలు, వాణిజ్య ప్రాంతంలో 100 గజాలు ప్రకటించడం పరిహసించడం కాదా.. అని ఆయన ప్రశ్నించారు. జరీబుభూములతో పాటు పంటలు పండే లంక భూముల ప్యాకేజీ విషయంలో ప్రభుత్వం ఇప్పటి వరకూ స్పష్టత ఇవ్వక పోవడం సాగుదారులలో అయోమయాన్ని కలుగ జేస్తుందన్నారు. దేవాదాయ భూముల విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొందన్నారు. అసైన్డ్, లంక భూములను సాగుచేసుకుంటున్న వారు అత్యధికులు దళితులు, ఇతర పేదవర్గాలకు చెందిన వారని, వారి విషయంలో ప్రభుత్వం వ్యతిరేక ధోరణితో వ్యవహరించడం దుర్మార్గమన్నారు. తమ హక్కుల కోసం దళితులు అనివార్యంగా న్యాయస్థానాలను ఆశ్రయించక తప్పని పరిస్థితులను ప్రభుత్వం కల్పిస్తోందని వీరికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అండగా వుంటుందని అయన చెప్పారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.రాధాకృష్ణ మాట్లాడుతూ జరీ భూములతో సమానంగా లంక భూముల్లో పంటలు పండుతాయని ఆయన చెబుతూ జరీబుభూములతో సమానంగా లంక సాగుదారులకు ప్యాకేజి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జొన్నకూటి వీర్లంకయ్య, పేరం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర నగర్ సేవలు సంతృప్తికరం



పుష్కరనగర్ వద్ద మాట్లాడుతున్న తహశీల్దార్ సుధీర్ బాబు



ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటైన స్టాల్

## తహశీల్దార్ సుధీర్ బాబు

**రాజధాని ప్రతినిధి-తుళ్ళూరు :** నూతన రాజధానికి శంకుస్థాపన జరిగిన ఉద్దండ్రాయునిపాలెంలో ఏర్పాటు చేసిన పుష్కరనగర్‌లో యాత్రికులకు అందిస్తున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని తుళ్ళూరు మండల తహశీల్దార్ అన్నే సుధీర్ బాబు అన్నారు. గురువారం ఆయన పుష్కరనగర్‌లో జరుగుతున్న ఏర్పాట్ల తీరుతెన్నులను ఆయన పరిశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుష్కరాలకు వచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులకు తలెత్తకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో యాత్రికులకు అవసరమైన వైద్యసహాయం అందిస్తున్నట్లు చెప్పారు. సర్వశిక్షాభియాన్, సీఆర్‌డీఏ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. మండలంలోని వెలగపూడి గ్రామానికి చెందిన తెలుగు యువత ఆధ్వర్యంలో భక్తులకు అల్పహారం అందిస్తున్నట్లు వివరించారు. ప్రతిరోజు సుమారు 1500 మందికి అల్పహారం ఇస్తున్నట్లు చెప్పారు. చిత్తూరు జిల్లా నారావారిపల్లెకు చెందిన గంగోత్రి అశ్రమం నిర్వాహకులు యాత్రికులకు భోజన వసతి ఏర్పాటు చేసినట్లు వివరించారు. యాత్రికులు సేదతీరేందుకు విశ్రాంతి స్థలమును కేటాయించడం జరిగిందన్నారు. పుష్కరనగర్ వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో పంచాయితీ సిబ్బంది కృషిచేస్తున్నట్లు చెప్పారు. తాడికొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో స్టాల్‌ను ఏర్పాటు చేసి పోషకాహారం ప్రాధాన్యతను వివరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం వల్లనే పుష్కరాల నిర్వహణ సమర్ధవంతంగా జరుగుతుందన్నారు. తహశీల్దార్ వెంట ఉద్దండ్రాయునిపాలెం సర్పంచ్ బత్తుల కోటేశ్వరరావు ఉన్నారు.

## 26, 27 తేదీల్లో జాబ్‌మేళా

**గుంటూరు :** గుంటూరు రూరల్ చౌడవరంలోని ఆర్‌వీఆర్ అండ్ జేసీ కళాశాల ప్రాంగణంలో ఈనెల 26, 27 తేదీల్లో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి రావెల కిశోర్‌బాబు తెలిపారు. నిరుద్యోగ యువతకు చేయూతను అందించాలన్న ఉద్దేశంతో వికాస ఆధ్వర్యంలో నవ్యాంధ్ర యువతకు ఈ మహాదావకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. జాబ్‌మేళాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం విడుదల చేశారన్నారు. దేశ విదేశాలకు చెందిన 60 కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొని సుమారు 5 వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించనున్నాయని మంత్రి పేర్కొన్నారు. 10వ తరగతి, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ తదితర కోర్సులు పూర్తిచేసిన వారికి వారి అర్హతల మేరకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈనెల 23వ తేదీలోగా ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.రావెల.కంలో నమోదు చేసుకోవాలని మంత్రి కోరారు.

## తాళ్ళాయపాలెం ఘాట్‌లో పెరుగుతున్న రద్దీ

### శ్రీశైవక్షేత్రం ప్రాశస్త్యమే కారణమా..?



విద్యుద్దీపాలంకరణలో విరాజిల్లుతున్న శైవక్షేత్రం

**రాజధాని ప్రతినిధి- తుళ్ళూరు :** మండలంలోని తాళ్ళాయపాలెం పుష్కరఘాట్లలో భక్తుల రద్దీ పెరుగుతోంది. పుష్కర ఏర్పాట్లు సమార్థవంతంగా ఉండడంతో పాటు పక్కనే శ్రీశైవక్షేత్రం ఉండడం ఇందుకు కారణమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక్కడ ప్రభుత్వం భక్తులు పుష్కరస్నానమాచరించేందుకు రెండు ఘాట్లను ఏర్పాటు చేసింది. మండల పరిదిలో వెంకటపాలెం, బోరుపాలెంలో ఒక్కొక్క పుష్కరఘాట్ ఉండగా హరిశ్చంద్రపురం, రాయపూడి, తాళ్ళాయపాలెంలో రెండేసి ఘాట్లు ఉన్నాయి. వీటిలో తాళాయపాలెం ఘాట్‌కు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని ప్రభుత్వం మొదట్లోనే అంచనా వేసింది. అందుకనుగుణంగా అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసింది. ఆర్‌డబ్ల్యూఎస్, వైద్యశాఖ, మత్స్యశాఖ, అగ్నిమాపక శాఖ, పారిశుద్ధ్యం, రెవెన్యూ, పోలీస్, నీటి పారుదల తదితర శాఖల సమన్వయంతో పెద్ద ఎత్తున పుష్కర ఏర్పాట్లు జరిగాయి. ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉండడంతో భక్తులు ఘాట్లలలో పుష్కరస్నానం అనంతరం సమిపంలోని శ్రీశైవక్షేత్రంను దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఘాట్ల వద్ద ప్రధానంగా పారిశుద్ధ్యం, వైద్యసహాయం, పోలీసునీఘా తదితర ఏర్పాట్లు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఎటువంటి ప్రమాదాలనైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అవసరమైన చర్యలు చేపట్టింది. రేవుల దగ్గర గజఈతగాళ్ళను పెద్ద ఎత్తున మోహరించారు. దీంతో రోజుకు 30 వేల నుంచి 40 వేలమంది వరకు భక్తులు ఇక్కడ పుష్కరస్నానం ఆచరిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

## 235 అడుగుల స్తంభంపై జాతీయ పతాక రెపరెపలు

**రాజధాని ప్రతినిధి- విజయవాడ :** పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరుకు సమీపంలో జాతీయ రహదారి పక్కన నిర్మించిన 235 అడుగుల ఎతైన భారీ స్తంభంపై భారత జాతీయ పతాకావిష్కరణ అంగరంగ వైభవంగా జరిగింది. 72 అడుగుల వెడల్పు, 48అడుగుల పొడవు కలిగిన పతాకాన్ని సఫాయి కార్మికుడు నీలాపే వెంకటేశ్వరరావు ఎగురవేశారు. ఈ పతాకం అందర్ని ఆకట్టుకుంది కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు తనయుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త కావూరి భాస్కర్ అధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. నరసాపురం పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు, కేంద్రమాజీ మంత్రి కావూరి సాంబశివరావు, రాష్ట్ర మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ డాక్టర్ కాటంనేని భాస్కర్, ఎమ్మెల్సీలు కంతేటి సత్యనారాయణరాజు, రాము సూర్యారావు, మాజీ ఎంపీ నామానాగేశ్వరరావు, గన్నవరం మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, సినీ హీరో వేణు తదితరులు పాల్గొన్నారు.

# తూ.ప.గోదావరి వార్తలు



## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

**రాజధాని ప్రతినిధి - రాజుపాలెం :** అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలంలో అంక గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చర్చ్ ఆఫ్ గాడ్ మినిస్ట్రీస్ అధ్యక్షుడు జి. చిట్టిబాబు బ్యాగులు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. గ్రామసర్పంచ్, ఎం.పి.టి.సి.లు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

# సరుకులకల్తీ నిరోధంలో క్రియాశీలకంగా ఉండాలి

## – ఆర్డీఓ లవన్న

**రాజధాని ప్రతినిధి : (కొయ్యలగూడెం, అన్నంరెడ్డి సుబ్బారావు):** ఆహార సరుకులలో కల్తీ, సరఫరాలో అక్రమాలను నిరోధించటంలో ఆహారసలహా కమిటీ సభ్యులు క్రియాశీలకంగా వ్యవహరించాలని జంగారెడ్డి గూడెం ఆర్.డి. ఓ ఎస్.లవన్న సూచించారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన కొయ్యలగూడెం మండల ఆహార సరఫరా కమిటీ మొదటి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రమంతప్ప కుండా ఆహార కమిటీ సమావేశాలను నిర్వహించాలని ఆయన తన ప్రసంగంలో సూచించారు.

ప్రజలకు నిత్యావసరసరుకుల పంపిణీని ప్రజాపంపిణీ దుకాణాలలో సక్రమంగా జరిగేలా ఆహారసలహా కమిటీ పర్యవేక్షకులు ఉండాలని ఆయన అన్నారు.. ఎం.పి.పి. అయినపర్తి చందన శ్రీదేవి మాట్లాడుతూ మార్కెట్‌లో పండ్లు త్వరగా పక్వానికి రావటంకోసం కార్బైడ్‌ను వినియోగించటం వల్ల వినియోగదారుల ఆరోగ్యం దెబ్బతింటోందని అన్నారు. వంటగ్యాస్ సిలిండర్‌లను వినియోగదారులకు 5.కిలోమీటర్ల పరిధిలో సరఫరాచేయటానికి రవాణ చార్జీలు వసూలుచేయకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ సిలిండర్‌కు 30రూపాయలు వరకు అక్రమంగా వసూలుచేస్తున్నారని ఎం.పి.పి.ఆర్.డి.ఓ.కివివరించారు. జడ్.పి.ఉపాధ్యక్షులు చింతల వెంకటరమణ, తహసీల్దార్ మహేశ్వరి, ఎం.పి.డి.ఓ. ఎం.రాజు, ఆహార కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరికాదు

## – సత్యమోషే విమర్శ

**అన్నంరెడ్డి సుబ్బారావు, కొయ్యలగూడెం, రాజధాని ప్రతినిధి :** కొయ్యలగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఈ నెల 9న పోలవరం ఎం.ఎల్.ఏ మొడియం శ్రీనివాసరావు కొందరు పార్టీ సీనియర్‌లను ఉద్దేశించి వారి పేరు ప్రస్తావించకుండా చేసిన వ్యాఖ్యలు సరికాదని ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనారిటీస్ పార్టీ విభాగం గౌరవాధ్యక్షుడు బాలిన సత్యమోషే విమర్శించారు. ఎం.ఎల్.ఏ. వ్యాఖ్యలపై ఈ నెల 14 న జరిగిన మండల పార్టీ సమావేశంలో బహిరంగంగానే విరుచుకుపడ్డారు. జడ్.పి.మాజీ అధ్యక్షురాలుని ఉద్దేశించి ఎం.ఎల్.ఏ.“ ఈ ప్రాంతానికి చెందని వారు, ఈ ప్రాంతాలలో ఏ సంబంధంలేనివారు...” అని పరోక్షంగా వ్యాఖ్యానించటం సముచితంకాదని సత్యమోషే తన ప్రసంగంలో పేర్కొన్నారు. సి.సి. రోడ్లు ,గ్రావెల్ రోడ్లు మినహాయించి మరే ఇతర శాశ్వత అభివృద్ధి పనుల పట్ల ఆయన (ఎం.ఎల్.ఏ) శ్రద్ధ వహించరని ఎవరైనా కృషిచేస్తే తమ హోదాతో అడ్డు తగులుతున్నారని ఇది భావ్యం కాదని ఆయన వ్యాఖ్యానించారు. పారేపల్లిరామారావు, జడ్.పి.ఉపాధ్యక్షురాలు వెంకటరమణ కలుగచేసుకొని సర్దిచెప్పటానికి ప్రయత్నించగా సత్యమోషే శాంతించలేదు. ఆ సమావేశం వద్ద ఉన్న కొందరు పార్టీ సీనియర్ నాయకులు సత్యమోషే అభిప్రాయంతో ఏకీభవించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరగతులు ప్రారంభం తగిన కృషి లేకపోవటం వల్ల ఆగిపోయిందని, కళాశాల ఏర్పాటుకు సంబంధించి చర్చించటానికి ఆసక్తి కనపరచటంలేదని, జి.పి.హెచ్.సి. పరిస్థితి చూస్తే చుట్టుప్రక్కల ఆసుపత్రుల స్థాయి కంటె దిగజారి పోతున్నా ప్రజా ప్రతినిధులు పట్టించుకోవటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు ఇక్కడ యం.జి. పి.హెచ్. సి.లో ప్రత్యేక వైద్య విభాగం ఉండేదని, కాంగ్రెస్ పాలనలో దానిని జంగారెడ్డిగూడెం వంద పడకల ఆసుపత్రికి తరలించి వారానికి ఒకసారి ప్రతి బుధవారం కొయ్యలగూడెం వచ్చి కంటిరోగులను వైద్యులు పరీక్షించే వారన్నారు.ప్రస్తుతం ఆపరిస్థితి లేదన్నారు. గత ఆరునెలలుగా కంటి వైద్యం కోసం వృద్ధులు, నిరుపేదలు జంగారెడ్డిగూడెం వందపడకల ఆసుపత్రికి వెళ్లవల సివస్తోందని ఇక్కడ నుంచి అక్కడికి వెళ్లాలంటే ఒక్కొక్కరికి 50 రూపాయలు ప్రయాణ ఖర్చులు అవుతున్నాయని చెపారు. ప్రజాప్రతినిధులు పరస్పరం విమర్శలు మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు .కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి రామారావు, సినియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీటీడీ అన్న ప్రసాదాలకు విశేష స్పందన

**రాజధాని ప్రతినిధి-విజయవాద :** కృష్ణా పుష్కరాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేస్తున్న అల్పాహారం, అన్నప్రసాదానికి యాత్రికుల నుండి విశేష స్పందన లభిస్తున్నట్లు దేవస్థానం జేఈఓ కేఎస్ శ్రీనివాసరాజు తెలిపారు. టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు పుష్కరాల నుండి విజయవాడలో శ్రీవారి నమూనా దేవాలయాన్ని నిర్మించి యాత్రికులకు సేవలను అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు పుష్కర యాత్రికులకు అన్నప్రసాదాన్ని అందిచేదుకు పెద్దఎత్తున ఏర్పాటు చేశామన్నారు.

## కుక్కల దాడిలో 25 గొర్రెలు మృతి

**రాజధాని ప్రతినిధి ;(కొయ్యలగూడెం ,అన్నంరెడ్డి సుబ్బారావు ) :** కొయ్యలగూడెం మండలం మంగపతి దేవి పేట గ్రామంలో గొర్రెల గుంపు పై కుక్కలు దాడిచేసి కరవడంతో 25 గొర్రెలు చనిపోయాయి. మరో 10గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. మంగపతి దేవి పేటకు చెందిన గొర్రెల పెంపకందారు గంగుల సుబ్బారావు తన పొలంలో గొర్రెలను ఉంచారు. పొలంలోని దొడ్డి లోని గొర్రెలమందపై కుక్కలుదాడి చేసినట్లు ఆయన తెలిపారు. గాయపడిన గొర్రెలకు కొయ్యలగూడెం పశువైద్యశాల సిబ్బంది చికిత్స చేసారు. ఈ సంఘటనపై బాధితుని ఫిర్యాదు మేరకు వివరాలను నమోదు చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు బండిగూడెం వి.ఆర్.ఓ. బాపి రాజుతెలిపారు.

## పారిజాతగిరిలో వరలక్ష్మీ వ్రతాలు

**కె.వి.రమణారావు, రాజధాని వార్తల ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** స్థానిక గోకుల తిరుమల పారిజాతగిరి శ్రావణ శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఆలయ ప్రధానార్చకులు నల్లూరి రవి కుమారాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకు అర్చకస్వాములు స్వామి ధృవమూర్తికి పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రావణ మాస సామూహిక వరలక్ష్మీ పూజా కార్యక్రమాలు చేపట్టారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాలకు వందనపు అప్పల శ్రీనివాసరావు, దారా రవీంద్ర, నోవా కళాశాల అన్నవరం, కరాటం రాజగోపాల్‌లు ఉభయదారులుగా వ్యవహ రించినట్లు ఆలయ ఈవో పెన్మెత్స విశ్వనాథరాజు తెలిపారు. కార్యక్రమాల్లో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బిక్కిన సత్యనారాయణ, కంది బాలకృష్ణారెడ్డి, దండు ధనరాజు, ఎం.రామ్మోహనరావు, భక్తులు పాల్గొన్నారు.



## బిలీవర్స్‌చర్స్..డయాసిస్ ఆధ్వర్యంలో చిన్నారులకు పౌష్టికాహారం అందజేత



**రాజధాని ప్రతినిధి; (కాయ్యలగూడెం, అన్నంరెడ్డి సుబ్బారావు) :** విశాఖ పట్నంకు చెందిన బిలీవర్స్‌చర్స్ సంస్థ విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం పశ్చిమ గోదావరి జిల్లాలోని ఎస్.సి, ఎస్.టి.లకు చెందిన బడిఈడు పిల్లలకు, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పౌష్టికాహారం, పలకలు, బలపాలు, వైద్యసహాయం అందిస్తున్నట్లు సంస్థ ఫాస్టర్స్ బోర్డ్ ఇన్‌చార్జ్ ఫాదర్ అబ్రహం చెప్పారు. కొయ్యలగూడెంలోని పాతపరింపూడి మురికి వాడ ప్రాంతాలలో నివాసాలు ఉంటున్న కుటుంబాల బడిఈడు పిల్లలకు పౌష్టికా ఆహార సరుకులు అందించే కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర మహిళ సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్ల మేఘలాదేవి ముఖ్య అతిథిగాపాల్గొని పిల్లలకు సంస్థ అందించిన బియ్యం, కందిపప్పు, నూనె, పలకలు,బలపాలను పంపిణీ చేసారు. దోమతెరలు, దుస్తులు వంటసామాగ్రిని కూడా అందించి నిస్సహాయిలకు సహాయపడుతున్నట్లు అబ్రహం తన ప్రసంగంలో తెలిపారు. మెట్రో పాలిటన్ బిషప్ డాక్టర్ కె.పి. మోహన్ బిలీవర్స్‌చర్స్ సంస్థ స్థాపించారని, ఆయన ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో 5050 మంది నిస్సహాయిలకు సహాయం అందించటం జరిగిందని ఆయన చెప్పారు. విజయవాడ పరిసర ప్రాంతాలలో 1200 మందికి సహాయంఅందించామని అన్నారు. సంస్థ ప్రతినిధులు టి. మెషెక్ ,రాజారావు, లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత ప్రపంచమే రోటరీ ధ్యేయం

**కె.వి.రమణారావు, రాజధాని వార్తల ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** పోలియో రహిత ప్రపంచమే రోటరీ ధ్యేయమని రోటరీ పల్స్ పోలియో చైర్మన్ చామర్తి శ్రీరాములు అన్నారు. శుక్రవారం స్థానిక సూర్య ఎంటర్‌ప్రైజెస్ వద్ద రోటరీ పల్స్ పోలియో నిర్మూలన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న భయంకర వ్యాధుల్లో పోలియో ఒకటన్నారు. దీని వల్ల చాలా మంది ప్రజలు తమ జీవితకాలం నరకయాతన పడుతున్నారన్నారు. పోలియోను శాశ్వతంగా నిర్మూలించే దిశగా రోటరీ కృషి చేస్తుందని చెప్పారు. దీనిలో భాగంగా పల్స్‌పోలియోపై అవగాహన, నిర్వహణకు నిధుల సేకరణ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోటరీ అధ్యక్షుడు వెలివెల పెద్దిరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాళ్ల వెంకట రామారావు, కేఎల్ఎన్ ధనకుమార్, ఎన్.ప్రభాకర్, ఎస్ఆర్ఎంటీ రెడ్డి, జీఏ ప్రసాద్,అయితా జ్యోత్స్నాదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోటరీ సభ్యులు పోలియో నిధికి తమ వంతు సాయం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.




జంగారెడ్డిగూడెంలో పోలియో నిర్మూలన కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

## సేద్యపు నీటిచెరువుల్లో ఆక్రమణలు తొలగించాలి

### – నీటి సంఘం అధ్యక్షుడు తోట భాస్కరరావు

**రాజధాని ప్రతినిధి ;(కొయ్యలగూడెం, అన్నంరెడ్డి సుబ్బారావు) :** సేద్యపు నీటి చెరువులలో ఆక్రమణలు తొలగించి, పూర్తి స్థాయి లో వాటిని వర్షం నీటితోనింపినప్పుడే మెట్ట ప్రాంతంలోని కొయ్యలగూడెం మండలల్లో భూగర్భ జలవనరులు, భూగర్భజల మట్టం పెరుగుతాయని నూతికుంట చెరువు ఆయకట్టు రైతుల నీటి సంఘం అధ్యక్షుడు తోట భాస్కరరావు స్పష్టం చేసారు. కృష్ణాపుష్కరాల సందర్భంగా పుష్కరాలు జరిగే 12 రోజుల పాటు ప్రతి రోజు మండల, గ్రామస్థాయిల్లో వివిధ అంశాలపై చర్చాగోష్టులు నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జలవనరులు, త్రాగునీటి, నదులు అనుసంధానం” అంశంపై జరిగిన చర్చాగోష్టిలో ఆయన ప్రసంగించారు. ఎం.పి.పి. అయినపర్తి చందన శ్రీ దేవి అధ్యక్షతన జరిగిన ఈగోష్టిలో భాస్కరరావు మాట్లాడుతు ప్రతి చెరువులోను ఆచెరువు విస్తీర్ణంలో 30శాతంనుంచి 50శాతం వరకు ఆక్రమణలు ఉన్నాయని, ఫలితంగా చెరువులలో నీరునిండుగా ఉండటం లేదని అన్నారు. ఎం.పి.డి.ఓ.ఎం.రాజు మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి 23.వరకు జలసంరక్షణ, అమరావతి, వనం-మనం, వ్యవసాయం, విద్య-నాలెడ్జి, వ్యవసాయ అనుబంధ రంగాలు, ఆరోగ్యం, పేదరికంపై గెలుపు, పరి శ్రమలు-వనరుల కల్పన, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, రెండంకెల వృద్ధిసాధన, ఇంటర్నెట్ ఆఫ్‌థింకింగ్ తదితర అంశాలపై మండలంలోను, గ్రామ స్థాయిలోను చర్చాగోష్టిలు నిర్వహించలని సి.ఎం. ఆదేశించార అధికారులకు సూచించారు. జడ్.పి. ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ, ఎం.పి.పి. అయినపర్తి చందన శ్రీదేవి, జలవనరులశాఖ ఎ.ఇ.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



## పుష్కరాల పుణ్యమాని...



తుళ్లూరు -రాయపూడి మధ్యతారు రోడ్డుగా నిర్మించిన బైపాస్ రోడ్డు ఇదే

**రాజధాని ప్రతినిధి ; ( తుళ్ళూరు) :** తుళ్లూరు -రాయపూడి మధ్య నుంచి అమరావతి వెళ్లేందుకు నిర్మించిన బైపాస్ రోడ్డును తారు రోడ్డుగా ఆభివృద్ధి చేశారు. రాజధాని శంకుస్థాపన సంధర్భంగా అమరావతి పరిసర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకు వీలుగా బైపాస్ రోడ్డును నిర్మించిన ప్రభుత్వం ఇప్పటి వరకు రోడ్డు అభివృద్ధి చేయలేదు. రెడిమిక్స్ ను వినియోగించి రోడ్డు నిర్మాణాన్ని వదిలి వేయడంతో దుమ్మురేగి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.దీంతో బైపాస్ రోడ్డును తారు రోడ్డుగా అభివృద్ధి చేయాలని వాహనదారులతోపాటు ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తూవచ్చారు. మండల ప్రజాపరిషత్ సర్వసభ్యసమావేశంలో సైతం ప్రజాప్రతినిధులు బైపాస్ రోడ్డును తారు రోడ్డుగా నిర్మించాలని కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పుష్కరాలు నిర్వహించనుండడంతో రహదారుల అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రాయపూడి -తుళ్లూరు మధ్య నిర్మించిన బైపాస్ రోడ్డును తారురోడ్డుగా అభివృద్ధిచేశారు. పుష్కరాల పుణ్యమాని తారురోడ్డుగా అభివృద్ధి చేయడంపై వాహనదారులు, ప్రజాప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## చినుకురాలదు..కునుకు పట్టదు

### – వాడిపోతున్న పంటపొలాలు

**రాజధాని ప్రతినిధి, (తుళ్లూరు) :** దాదాపు 20రోజులుగా వానజాడ లేకపోవడంతో అన్నదాతలు అందోళన చెందుతున్నారు. వర్షాభావం కారణంగా పంటలు వాడిపోతుండడంతో వానలకోసం ఆకాశంవైపు ఆశగా చూస్తున్నారు. రాజధాని నిర్మాణం నేపథ్యంలో ప్రభుత్వం మండలంలోని 18 గ్రామాల్లోని వ్యవసాయ భూములను భూ సమికరణలో తీసుకుంది. కేవలం 3 గ్రామాలలో మాత్రమే వ్యవసాయాన్ని పరిమితం చేసింది. వడ్డమాను, పెద పరిమి, హరిశ్చంద్రపురంలో సుమారు 10 వేల ఎకరాలలో పంటలు సాగవుతున్నాయి. పత్తి, మినుము, పెసర తదితర పంటలు పండిస్తున్నారు. గత నెలలో ఓ మోస్తరుగా వర్షాలు కురిసినప్పటికి ప్రస్తుతం 20 రోజులకు పైగా వర్షాలు కురవకపోవడంతో పంటలు ఎండుముఖంపడుతున్నాయి. వాన జాడ లేకపోవడంతో పాటు ఎండాకాలంను తలపించే రీతిలో ఎండలుకాస్తుండడంతో పంటలు కళతప్పాయి. మరోవైపు వర్షాభావం కారణంగా పంటలకు పలురకాల తెగుళ్ళు సోకుతున్నాయని రైతులు వాపోతున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులుపెటి పంటలు సాగు చేస్తున్నామని, అదునుకు వానలు లేకపోవడంతో ఆప్రభావం పంట దిగుబడిపై పడుతుందని ఆవేదన చెందుతున్నారు. చినుకురాలక కునుకుపట్టక ఆందోళనకు గురవుతున్నామని చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా వర్షా భావ పరిస్థితులు నెలకొనడంతో ప్రత్యామ్నాయంగా అవసరమైన చర్యలు తీసుకొని పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.





పర్యవేక్షిస్తున్న పోలీసు బృందాలు

## పుష్కర ఘాట్లపై డేగ కన్ను

**రాజధాని ప్రతినిధి, (గుంటూరు) :** పుష్కర ఘాట్లలో స్నానమాచరించేందుకు వచ్చే భక్తులకు రక్షణకల్పించేందుకు పోలీస్ యంత్రాంగం పటిష్ట రక్షణచర్యలు చేపట్టింది.పుష్కర క్షేత్రలలో సి.సి.టి.వి.లను అమర్చి నేరస్తుల కదలికలపై నిఘాపెట్టింది. కృష్ణా, గుంటూరు జిల్లాల పోలీస్ యంత్రాంగం సమిష్టిగా భద్రత చర్యలు తీసుకుంది. సి.సి.టి.వి కెమెరాలను ఉండవల్లి, తాడేపల్లి, మంగళగిరి, లింకురోడ్లు, రైల్వే స్టేషన్ బస్ స్టేషన్‌లు, ట్రాఫిక్ కూడలిలో, పుష్కర ఘాట్లుఉన్న సీతానగరం, మహానాడు రోడ్డులో అమర్చారు. మాస్టర్ కంట్రోల్ రూమ్, తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లలో సి.సి.టి.వి.లను పర్యవేక్షించడం ద్వారా భక్తులు, వాహనాల రాక పోకలపై ఆరాతీస్తున్నారు. నిఘాకెమెరాల ద్వారా ఆపరిచితుల కదిలికలపై నిఘా ఉంచుతున్నారు. దూరప్రాంతాలనుంచి వచ్చే భక్తులు పుష్కర ఘాట్లకు చేరుకునేందుకు బస్ సౌకర్యం కల్పించినట్లు గుంటూరు అర్బన్ యస్.పి. సర్వశ్రేష్ట త్రిపాఠి తెలిపారు. పోలీస్‌లతో యన్.సి.సి. క్యాడెట్లను సమన్వయం చేసి భక్తులకు అవసరమైన సేవలు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు.

## కొనసాగుతున్న పుష్కర రద్దీ

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** కృష్ణాపుష్కరాల ముగింపునకు మరో నాలుగు రోజులే గడువు ఉండటంతో అధికారులంతా అప్రమత్తమయ్యారు. సీఎం చంద్రబాబునాయుడు స్వయంగా పుష్కర యాత్రికుల రద్దీని ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూ, అధికారులకు తగిన సూచనలిస్తున్నారు. విజయవాడ దుర్గా ఘాట్ సమీపంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి భద్రతా చర్యలపై ఆరా తదీస్తున్నారు. మంత్రులు, అధికారులు పుష్కర ఘాట్లను పరిశీలిస్తూ, యాత్రికులకు అందుతున్న సేవాలపై ఆరా తీశారు. అటు కృష్ణాపుష్కరాలకు యాత్రికుల రద్దీ కొనసాగుతోంది. మరో నాలుగు రోజుల్లో పుష్కరాల సమయం ముగియనుండటంతో యాత్రికుల రద్దీ క్రమేపీ పెరుగుతోంది. జిల్లాలోని తూర్పు కృష్ణా, పశ్చిమ కృష్ణా ప్రాంతాలకు చెందిన వారంతా రోజుకో ప్రాంతానికి వెళ్తూ, అక్కడ వున్న పుష్కర ఘాట్లలో స్నానమాచరించి, సమీప దేవాలయాల్ని సందర్శిస్తున్నారు. శ్రావణ శుక్రవారం కావడంతో విజయవాడ దుర్గాఘాట్‌కు యాత్రికులు పోటెత్తారు. ఈ ఘాట్‌లో యాత్రికులు సాన్నమాచరించి, సమీపంలోని దుర్గమ్మను దర్శించునేందుకు బారులు తీరారు. దీంతో దుర్గా ఘాట్,దుర్గగుడి పరిసర ప్రాంతాలన్నీ యాత్రికులతో కిటకిటలాడాయి. పుష్కరాల 74 ఘాట్లలో 7 లక్షల 86 వేల 367మంది హాజరయ్యారు.జగ్గయ్యపేట మండలంలోని వేదాద్రి పుష్కరఘాట్‌కు తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన యాత్రికులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్నానమాచరించారు.వేదాద్రిలో 50 వేలకు పైగా యాత్రికులు తరలిరాగా, ఉన్నారు. అందులో ఎక్కువగా తెలంగాణ వారే ఉన్నారు. అనంతరం లక్ష్మినంసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకుంటున్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని సంగమం ఘాట్‌లో పుష్కరాల రద్దీ కొనసాదుతోంది. యాత్రికులంతా ఇక్కడ పవిత్ర సంగమాన్ని ఆస్తకిగా సందర్శిస్తున్నారు. రాత్రివేళలో దీపారాధాన, సాంస్కృతిక కార్యక్రమాల్ని వీక్షిస్తుప్పారు. భవానీపురంలోని వీఐపీ ఘాట్ కు ప్రముఖులు తరలివచ్చి



సాన్నమాచరిస్తున్నారు. దీంతో వీఐపీలు, సినీకులు ఆస్తకిచూపుతున్నారు.పున్నమి ఘాట్‌ను డిప్యూటీ సీఎం నిమ్మకాయల చిన రాజప్ప పరిశీలించి యాత్రికులకు అందుతున్న సౌకర్యాల్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

**అన్నం వడ్డించిన మంత్రి ఉమా :** మంత్రులు దేవినేని ఉమా మహేశ్వరరావు, మాణిక్యాలరావు వేదాద్రి, పవిత్ర సంగమం ఘాట్లకు వెళ్లి యాత్రికులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు.సంగమం ఘాట్‌లో యాత్రికులకు అందుతున్న భోజన సౌకర్యాల్ని ఉమా స్వయంగా పరిశీలించి, వారికి అన్నం వడ్డించారు. వృద్ధుల వద్దకు వెళ్లి, వారిని ఆప్యాయంగా పలుకరించారు. ఉచిత వైద్యశిబిరం సేవల్ని అడిగి తెలుసుకున్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు :**

పుష్కరాల్ని పురిస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. పవిత్ర సంగమం, భవానీద్వీపం, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఇందిరాగాంధీ స్టేడియాల్లో రోజుకో అంశంతో సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. దివిసీమలోని హంసలదీవి, నాగాయలంక,అవనిగడ్డలో సాంస్కృతిక కార్యక్రమాలను యాత్రికులు ఆసక్తిగా చూస్తున్నారు

# అంతా..సింధూ..జపమే..



ప్రత్యర్థి నవ్వుతోంది.. ప్రశాంతంగా కనిపిస్తోంది.. తుళ్లి తుళ్లి పడుతోంది.. ఆత్మవిశ్వాసంతో ఆడుతోంది..ఆధిపత్యం చలాయిస్తోంది.. తన శక్తి సామర్థ్యాల్ని సంపూర్ణంగా వినియోగిస్తోంది.. చూసి చూసి బలహీనతల మీద కొడుతోంది! ఇటువైపు మన సింధు నవ్వట్లేదు.. కంగారు పడుతోంది.. ఒత్తిడికి గురవుతోంది.. ఆత్మవిశ్వాసం కనిపించట్లేదు.. తన అత్యుత్తమ ఆట ఆడలేకపోతోంది.. తన బలాన్ని ప్రదర్శించలేకపోతోంది.. అనవసర తప్పిదాలు చేస్తోంది! ఏంటి తేడా...? ప్రత్యర్థికి ఫైనలంటే ఫైనల్ మాత్రమే! ఒలింపిక్ స్వర్ణమంటే ఒలింపిక్ స్వర్ణమే! కానీ మన సింధుకు అది ఒట్టి ఫైనల్ కాదు.. ఒక మహా యుద్ధం! అది కేవలం పతకం కాదు.. 120 కోట్ల మంది అపురూప స్వప్నం!



ఒత్తిడిలోనూ మన సింధు గొప్పగానే పోరాడింది. ఆరంభంలోనే వెనుకబడ్డా అద్భుతంగా పుంజుకుంది. చేజారే గేమ్‌నూ చేజిక్కించుకుంది. తర్వాతా హోరాహోరీగానే తలపడింది. ఓటమి అంచుల్లోనూ పోరాటం సాగించింది. చివరికి పసిడి ఆశల సౌధం కూలిపోయినా.. ఆమె కూలబడిపోలేదు. ఆమె పోరాటం, ఆమె నిబ్బరం చూసి భారతావని కూడా సరికొత్తగా స్పందించింది. క్రికెట్లోనో, హాకీలోనో మనోళ్లు ఓడినప్పట్లా తిట్లు లేవు, శాపనార్థాలు లేవు! ఏ నోట చూసినా ప్రశంసలే! పసిడి పోయిందని ఒకింత నిట్టూర్చినా.. నిరుత్సాహపడినా.. కొన్ని నిమిషాల్లోనే తేరుకుని 'శభాష్ సింధూ' అంటూ దేశమంతా మనమ్మాయిని కొనియాడింది. ఆడుతున్న తొలి ఒలింపిక్స్‌లోనే శతకోటి ఆకాంక్షల్ని నెరవేరుస్తూ పతకం సాధించిన సింధును మనస్ఫూర్తిగా అభినందించింది. సింధు సాధించింది రజతమే.. కానీ సింధు మాత్రం బంగారం!

**కొన్నిసార్లు విజేతల కన్నా పోరాట యోధులే చెరగని ముద్ర వేస్తారు. ప్రపంచం వారినే ఎక్కువ గుర్తుంచుకుంటుంది, గౌరవిస్తుంది, ప్రేమిస్తుంది. సింధూ.. నిన్ను గుర్తుంచుకుంటాం... గౌరవిస్తాం.. ప్రేమిస్తాం!**

**రియో డి జెనీరో**

పతకమే రాదనుకున్న సమయంలో ఆశలు రేపింది.. ఉట్టి చేతులతో ఇంటికెళ్తామనుకున్న తరుణంలో సంచలనాలు సృష్టించింది.. కాంస్యంతోనే సరా అనుకుంటున్న సమయంలో రజతం ఖాయం చేసింది.. అసమాన పోరాటం.. అద్వితీయమైన ఆటతో స్వర్ణం దిశగా దూసుకెళ్ళింది.. ఫైనల్లో ప్రపంచ ఛాంపియన్.. నెంబర్‌వన్ క్రీడాకారిణిని ఓడించినంత పనిచేసింది!.. కానీ..

కొన్ని పొరపాట్లు కొంపముంచాయ్.. కొన్ని అంచనాలు లెక్క తప్పాయ్.. కొన్ని వ్యూహాత్మక తప్పిదాలు షటిల్‌ను దారితప్పించాయ్.. అన్నీ కలిసి స్వర్ణం రేసులో వెనక్కి నెట్టాయ్! చివరికి రజతానికి పరిమితం చేశాయ్!.. అయితేనేం..

తెలుగు తేజం పూసర్ల వెంకట సింధు బంగారమే! యావత్ భారతావని ఆశల్ని సజీవంగా నిలిపిన సింధు పతకంతో మెరిసింది. శతకోటి ఆకాంక్షలు భుజాన మోసిన సింధు ఎవరూ సాధించని ఘనతను అందుకుంది. దిగ్గజాలు వెనుదిరిగిన గడ్డపై మువ్వన్నెల జెండాను రెపరెపలాడించింది. రియో ఒలింపిక్స్‌లో రజత పతకంతో సత్తాచాటింది. భారత బ్యాడ్మింటన్ చరిత్రలో ఒలింపిక్స్‌లో రజతం సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. శుక్రవారం ఉత్కంఠభరితంగా సాగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో సింధు 21-19, 12-21, 15-21తో కరోలినా మారిన్ (స్పెయిన్) చేతిలో పోరాడి ఓడింది. ప్రత్యర్థి తనకంటే మెరుగ్గా ఆడినా.. చివరి వరకు పోరాడి శభాష్ అనిపించుకుంది. సింధు చేతిలోఓడిన నొజొమి ఒకుహర (జపాన్) కాంస్యం సాధించింది. లీ జురుయ్ (చైనా) గాయంతో తప్పుకోవడంతో ఒకుహరకు కాంస్యం లభించింది.

ఇక ప్రత్యర్థి ప్రపంచ ఛాంపియనే. ప్రపంచ నెంబర్‌వన్ క్రీడాకారిణే. టాప్ సీడ్ కూడా. విజయాల రికార్డూ మెరుగే. అయినా.. సింధు వెనక్కి తగ్గలేదు. స్వర్ణాలు గెలిచే సత్తాఉన్న క్రీడాకారిణుల్ని ప్రిక్వార్టర్స్.. క్వార్టర్స్.. సెమీస్‌లో కంగుతినిపించిన ఘనత ఆమె సొంతం. అత్యుత్తమ ఫిట్‌నెస్.. అత్యున్నత స్థాయి స్ట్రోక్‌లతో మంచి ఫామ్‌లో ఉంది కూడా. ఒకరకంగా ఫైనల్లో ఇద్దరూ సమవుజ్జీలే! ఇద్దరిపైనా భారీ అంచనాలే. అంతకుమించిన ఒత్తిడే! ఎన్నో సందేహాలు.. మరెన్నో ప్రశ్నల నడుమ ఒక గంటా 20 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన పోరులో వెంట్రుకవాసి తేడాలో ప్రత్యర్థిదే పైచేయి అయింది. మారిన్ ఒత్తిడిని అధిగమించగా.. పెద్ద టోర్నీల్లో ఫైనల్స్ ఆడిన అనుభవం లేని సింధు ఒత్తిడికి తలవంచింది!

పదుల కోట్ల కళ్లు తననే చూస్తున్నపుడు.. తన దేశ క్రీడా చరిత్రలోనే చరిత్రలోనే ఇది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మ్యాచ్ అయినపుడు.. ప్రతి భారత క్రీడాభిమానీ తన పేరే జపిస్తున్నపుడు.. ఉత్కంఠతో, ఉద్వేగంతో వూగిపోతున్నపుడు... తన విజయం కోసం ప్రార్థిస్తున్నపుడు.. తన దేశానికే ఆ స్వర్ణం అత్యంత అపురూపం అయినపుడు.. తన కన్నా ఎక్కువగా దేశమే ఆ పతకాన్ని కోరుకుంటున్నపుడు.. ఉండే ఒత్తిడిని కొలవగలమా?



**జైత్రయాత్ర ఇలా..**

రియో ఒలింపిక్స్‌లో స్టార్ షట్లర్ పి.వి.సింధు ప్రతి అడుగు ఒక సంచలమే. ఫైనల్లో మారిన్ చేతిలో ఓడినా... ఆమె ఆడిన ప్రతి మ్యాచ్ అభిమానులకు గొప్ప వినోదమే. చైనా గోడని కూల్చి.. ప్రపంచ ఛాంపియన్‌కు చెక్ పెట్టి.. యువ కెరటాలను పక్కకు నెట్టి అద్భుతమే చేసింది ఈ తెలుగమ్మాయి. మరో తెలుగుతేజం కోచ్ పుల్లెల గోపీచంద్ సారథ్యంలో రియోలో సింధు జైత్రయాత్ర సాగిందిలా..

**లౌరా సరొసి (హంగేరి)**

గ్రూప్ దశలో ప్రపంచ నెం.10 సింధు ఆడిన తొలి మ్యాచ్ ఇదే. ప్రపంచ 64వ ర్యాంకర్ లౌరా సరొసి (హంగేరి)తో ఆడే సమయంలో తడబడలేదు. 27 నిమిషాల్లోనే ప్రత్యర్థిని చిత్తు చేసింది.

**లి మిచెలి (కెనడా, ప్రపంచ ర్యాంకు 20)**

ఈ మ్యాచ్‌లో సింధు బరిలో దిగే సమయానికి సైనా ఓడిపోయింది. తలపడబోయేది కామన్వెల్త్ క్రీడల స్వర్ణ పతక విజేత లి మిచెలితో. ఆమె తొలి గేమ్ గెలిచి వూపు మీదుంది. ఈ కఠిన స్థితిలోనూ సింధు వెనక్కి తగ్గలేదు. రెండో గేమ్ నుంచి డ్రాప్ షాట్లు, క్రాస్ కోర్టు షాట్లతో ప్రత్యర్థిని కోర్టుల్లో పరుగెత్తించింది అదే జోరు కొనసాగించిన వరుసగా రెండు గేమ్‌లు గెలవడంతో పాటు ప్రిక్వార్టర్స్‌లో ప్రవేశించింది.

**తై జు యింగ్ (చైనీస్ తైపీ, ప్రపంచ ర్యాంకు 8)**

సింధు జైత్రయాత్రలో కీలక విజయం. సింధుపై తై జు యింగ్‌కు మెరుగైన రికార్డు (4-2) ఉంది. దీంతో ప్రత్యర్థి ఆటను బాగా అధ్యయనం చేసిన సింధు ఆరంభం నుంచే ప్రత్యర్థిపై విరుచుకుపడింది సింధు. 40 నిమిషాల్లో మ్యాచ్‌ను ముగించిన సింధు ఏ దశలోనూ ప్రత్యర్థిని పుంజుకునే అవకాశం ఇవ్వలేదు.

**యిహాన్ వాంగ్ (చైనా, ప్రపంచ నెం.2)**

ఫైనల్ చేరే క్రమంలో సింధు సాధించిన అతి పెద్ద విజయమిది. ప్రపంచ నెం.2 ఇహాన్ వాంగ్‌ను కంగుతినిపించింది. సుదీర్ఘ ర్యాలీలు సాగిన తొలి గేమ్‌లో వాంగ్‌తో సింధు నువ్వానేనా అన్నట్లు ఆడింది. ఈ క్రమంలో ఆమె కొట్టిన కొన్ని స్మాష్‌లు అద్భుతం. వరుస గేమ్‌ల్లో ప్రత్యర్థిని చిత్తు చేసి పెను సంచలనం సృష్టించింది.

**నొజొమి ఒకుహర (జపాన్, ప్రపంచ నెం.6)**

సింధు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన మ్యాచ్ ఇది. పాయింట్ పాయింట్‌కు ప్రత్యర్థిని కంగారెత్తించిన మ్యాచ్. సింధు ఫైనల్ చేరి చరిత్ర సృష్టించిన మ్యాచ్. ఆరో సీడ్ నొజొమి ఒకుహరను చిత్తుగా ఓడించింది సింధు. తొలి గేమ్ నుంచే సింధు ఆధిపత్యం మొదలైంది. ఎక్కడా తగ్గలేదు.

## గాంధీ జయంతి నాటికి లక్ష్యాన్ని సాధిద్దాం!

**– ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు**

**తాళం హనుమంతరావు,ఉండి(రా.వా).** స్వచ్ఛ భారత్‌లో భాగంగా నియోజకవర్గంలో గాంధీ జయంతి నాటికి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు పక్కాగా కార్యచరణ ప్రణాళికను రూపొందించినట్లు ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు స్పష్టం చేసారు. ఉండి మార్కెట్ యార్డులో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్ అధ్యక్షతన మండల పార్టీ విస్తృత పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ అక్టోబరు 2వ తేదీ నాటికి యండగండిలో 200, ఉణుదుర్రులో 80, ఉప్పులూరులో 100, ఆరేడులో 60, కోలమూరులో 140, పాములపర్రులో 90, వెలివర్రులో 30, చిలకూరులో 60, మహదేవపట్నంలో 80, వాండ్రంలో 95, ఎన్నార్పీ అగ్రహారంలో 40, ఉండిలో 200, పెదపుల్లేరులో 40, చిన్నఉల్లేరులో 60, కలిసిపూడిలో 60, చెరుకువాడలో 120, అర్తమూరులో 140 వ్యక్తిగత నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే అంగన్‌వాడీల ద్వారా సర్వే పూర్తి చేసామన్నారు. తిరిగి ఎన్ఎస్ఎస్ ద్వారా రీ సర్వే చేయిస్తున్నట్లు చెప్పారు. నిర్మాణానికి ఏజెన్సీలను లేదా పార్టీ కమిటీలను నియమించామన్నారు. ముఖ్య అతిథి, జడ్‌పి చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు మాట్లాడుతూ పార్టీని, ప్రభుత్వాన్ని అనుసంధానం చేయడం కోసం అన్ని స్థాయిలో పార్టీ సమావేశాలను సక్రమంగా నిర్వహించడం కోసం రాష్ట్ర పార్టీ షెడ్యూలును ప్రకటించిందన్నారు.



పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న ఉండి ఎమ్మెల్యే శివరామరాజు

పదేళ్ల కాంగ్రెస్ పాలనకు, టిడిపి పాలనకు ఉన్న తేడాను జనం గ్రహిస్తున్నారన్నారు. సభాధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్, నాయకులు కాగిత మహంకాళి, మోపిదేవి శ్రీనివాస్, తేలి రాజారావు, ఉండి ఏఎంసి చైర్మన్ కొత్తపల్లి గోపాల కృష్ణంరాజు, ఎంపిపి దలియ లక్ష్మి, మదునూరి కృష్ణంరాజు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో కలువపూడి సొసైటి అధ్యక్షులు మంతెన రాంబాబు, పార్టీ ఉపాధ్యక్షులు సాగి సాంబ్రాజు, సాయిరాజు, డిసి చైర్మన్ తోట ఫణి, నీటి సంఘం అధ్యక్షులు కోమటి బాబులు, జడ్‌పిటిసిలు కరిమెరక తులసి, బర్రె వెంకట రమణ, వైస్‌ఎంపిపి మంతెన కృష్ణకుమారి పాల్గొన్నారు.

## అమరవీరుల స్పూర్తితో జాతి జాగృతం కావాలి!

**– ఉండి ఎస్ఐ రవివర్మ**

**తాళం హనుమంతరావు,ఉండి(రా.వా) :** స్వాతంత్ర్య సమర యోధులు తమ ప్రాణాలను పణంగా అర్పించి సాధించిన స్వాతంత్ర్యాన్ని సార్ధకత చేకూర్చడం భరత జాతి కర్తవ్యమని ఉండి ఎస్ఐ మంతెన రవివర్మ ఆకాంక్షించారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా స్వాతంత్ర్య సమర యోధుల అభిమాన సంఘం ఆద్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ జరిగింది. ర్యాలీని ప్రారంభించి ఎస్ఐ మాట్లాడుతూ కుల, మత, ప్రాంతీయ, వేర్పాటు వాదాలు దేశాభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారాయని ఆవేదన వ్యక్తం చేసారు. విద్యార్థులు, యువత పెడ మార్గాల వైపు మళ్లకుండా స్వాతంత్ర్యఫలాలను ప్రతి కుటుంబానికి చేరేలా బాధ్యతగా మెలగాలని కోరారు. సన్నిధిరాజు చలపతిరావు మాట్లాడుతూ ప్రతి పౌరుడు చట్టాలను, సాంప్రదాయాలను గౌరవిస్తూ సమాజంలో శాంతియుత వాతావరణంలో సమాన అవకాశాలతో పరస్పరం సహకరించుకుంటా అభివృద్ధి మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. అనంతరం 400మోటారు సైకిళ్ళు, ఇతర వాహనాలు, కార్లు, ఆటోలతో భారీ ర్యాలీ ఉండి, చెరుకువాడ, కలిసిపూడి గ్రామాల్లో వాడవాడల్లో జరిగింది. జాతీయ పతాకాల రెపరెపలతో ర్యాలీ ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకుంది.



ఉండిలో ర్యాలీని ప్రారంభిస్తున్న ఉండి ఎస్ఐ

## మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి!

**– ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు**

**తాళం హనుమంతరావు,ఉండి(రా.వా) :** భరత మాత దాస్య శృంఖలాలను విముక్తి చేసిన మహనీయుల త్యాగాలను, ధైర్య, సాహసాలను ప్రతి భారతీయులు స్మరించుకోవడమే వారికి ఘనమైన నివాళి అని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. మండల కేంద్రం ఉండిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే శివ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం టిడిపీ ఆఫీసు నుంచి 700 గజాల భారీ జాతీయ జెండాతో పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించి జాతీయ స్ఫూర్తిని నింపారు.

పెదపుల్లేరు గ్రామంలో అంగన్‌వాడీ భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు. ఈకార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ కొత్తపల్లి గోపాలకృష్ణరాజు, ఎంపిపి దలియ లక్ష్మి, జడ్‌పిటిసి కరిమెరక తులసి, మోటుపల్లి వరప్రసాదు, మంతెన సూర్యనారాయణరాజు, కునుకు శ్రీనివాస్, దండు సుబ్బరాజు, యిర్రింకి బుజ్జి, కాగిత బుజ్జి, కట్టా రాంబాబు, ఉంగరాల నాగేశ్వరరావు, ముదునూరి విజయ కృష్ణరాజు, మంతెన కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



ఉండి టిడిపి కార్యాలయం వద్ద మాట్లాడుతున్న ఉండి ఎమ్మెల్యే శివ

## చట్టాలను గౌరవిస్తాం!

**తాళం హనుమంతరావు,ఉండి(రా.వా) :** తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ప్రజాప్రతినిధులందరూ చట్టబద్ధంగా నిబంధనలకు లోబడి ప్రజావసరాలను తీర్చేందుకు కృషి చేస్తుంటే ఓర్వలేకే వైసీపీ దుష్ప్రచారాలకు పాల్పడి రాద్ధాంతాలు చేస్తున్నాయని జడ్‌పి చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఉండి మార్కెట్ యార్డులో ఉండి ఎమ్మెల్యే శివ ఆద్వర్యంలో విద్యా సంస్థలకు, అంగన్ వాడీ కేంద్రాలకు వాటర్ క్యానులు, మెడికట్ కిట్స్ పంపిణీ కార్యక్రమాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం డివైఈవో మద్దూరి సూర్యనారాయణమూర్తికి సిఎంపిఒలకు వాటర్ క్యానులను జడ్‌పి చైర్మన్ బాపిరాజు, ఎమ్మెల్యే శివలు అందించారు.



ఉండిలో నీటి క్యానులను పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి, ఉండి ఎమ్మెల్యే శివలు

## డీసీసీ అధ్యక్షుడు రఫీకి సతీ వియోగం

**పలువురి పరామర్శ**

**రాజధాని ప్రతినిధి – కొవ్వూరు రూరల్ :** డీసీసీ అధ్యక్షుడు ఎండీ రఫీవుల్లా బేగ్‌కు సతీ వియోగం కలిగింది. ఇటీవల కొంత కాలంగా నశీమా (68) అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్య సేవలు పొందుతూనే సోమవారం ఆమె తుది శ్వాస విడిచారు. గతంలో ఆమె కాపవరం గ్రామ సర్పంచ్‌గా, సొసైటీ అధ్యక్షులుగా సేవలందించారు. గుంటూరుకు చెందిన ఎస్‌కె ఎమ్‌కె టుభాకో కంపెనీలో నశీమా భాగస్తురాలు. ఆమె మృతిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తానేటి వనిత, మండల కన్వీనర్ గురుజు బాటము రళీకృష్ణ, కొవ్వూరు, తాళ్లపూడి, చాగల్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంపాటి సూర్యారావు, సోశిన రాజారావు, గండ్రోతు సూర్యనారాయణ, పార్టీ నాయకులు జ్యేష్ట సతీష్ బీవీవీ చౌదరి, సాయిబాబా తదితరులు సంతాపం తెలియజేశారు.

**కొవ్వూరు రూరల్ :** డీసీసీ అధ్యక్షుడు ఎండీ రఫీవుల్లా బేగ్‌ను మంగళవారం పలువురు రాజకీయ ప్రముఖులు ఆయన స్వగృహంలో పరామర్శంచారు. సోమవారం రాత్రి ఆయన సతీమణి నసీమా ఖాతూర్ మృతి చెందారు. ఈ నేపథ్యంలో నసీమా పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానభూతి తెలియజేశారు.

మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పిళ్లంగోళ్ల శ్రీ లక్ష్మీ వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శ, కొవ్వూరు నియోజకవర్గ సమన్వ యకర్త తానేటి వనిత, తూర్పుగోదావరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు కందుల దుర్గేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరాటం రాంబాబు, ఏలూరు మాజీ మేయర్ కారెం బాబురావు, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యులు ముదునూరి నాగరాజు, పరిమి హరిచరణ్, బండి పట్టాభి రామారావు, వైఎస్సార్ సీపీ కొవ్వూరు పట్టణ అధ్యక్షుడు మైపాల రాంబాబు, మాజీ ఎంపీపీ పీకే రంగరావు, ఐ.పంగిడి సర్పంచ్ పొట్రు సుజాత, కాంగ్రెస్ పార్టీ నిడదవోలు, పోలవరం, ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జిలు కామిశెట్టి సత్య నారాయణ, కంగాల పోశిరత్నం, పద్మనాభరాజు,పీసీసీ కార్యదర్శులు దాసి వెంకట్రావు, జ్యేష్ట సతీష్, బీవీవీ చౌదరి, రాజమండ్రి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్‌వీ శ్రీనివాస్, కాపవరం సొసైటీ అధ్యక్షుడు పొట్రు కృష్ణమోమన్, దారవరం ఎంపీటీసీ కట్టా వెంకటేశ్వరరావు తదితరులు రఫీని పరామర్శించిన వారిలో ఉన్నారు. కాపవరంలోని ముస్లి శ్మశానవాటికలో సాయంత్రం నసీమాకు అంత్య క్రియలు నిర్వహించారు. మాజీ ఎంపీ చిట్టూరి రవీంద్ర, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుంకర పద్మిని, కాంగ్రెస్ నాయకులు వట్టి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.



**సంతాపం**

**చాగల్లు :** డీసీసీ అధ్యక్షుడు ఎండీ రఫీ వుల్లాబేగ్ సతీమణీ నసీమాఖాత్ మృతిపై మండలంలో దారవరం గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఎంపీ టీసీ కట్టా వెంకటేశ్వరరావు, మాల మహానాడు నయకులు పాతూరి సుబ్బారావు, ముస్లిం పెద్దలు షేక్ హబీబుల్లా, జైనా షరీఫ్, ఖాదర్ వల్లీ నాగుర్‌బాషా, షరీఫ్ షేక్, షేక్ రెహ్మతుల్లా, చిన్న సయిద్ బాజీ తదితరులు ఉన్నారు.

## వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య సంబరాలు!

**తాళం హనుమంతరావు,ఉండి(రా.వా) :** మండలంలో స్వాతంత్ర్య సంబరాలు ఘనంగా జరిగాయి. ప్రతి గ్రామ పంచాయితీ వద్ద ఆయా గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జాతీచ జెండాలను ఎగురవేసారు. పాఠశాల వద్ద ఎంపిటిసిలు జెండాలను, హైస్కూళ్ల వద్ద జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు కార్యక్రమాలను నిర్వహించారు. జాతీయ గీతాలన్ని, దేశభక్తి గేయాలను, ప్రతిజ్ఞలను విద్యార్థులు ఆలాపించారు.అన్ని పాఠశాల విద్యార్థులకు ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వంకట శివరామరాజు మిఠాయిలను అందజేసారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలు వేసారు. ఈకార్యక్రమాలు ఆద్యంతం ఉత్సాహవంతమైన వాతావరణంలో జరిగాయి.



## విద్యార్థులకు సన్మానం

**తాళం హనుమంతరావు,ఉండి(రా.వా) :** ప్రథమ ర్యాంక్‌తో ట్రిబుల్ ఐటికి ఎంపికైన విద్యార్థినికి రూ4000, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థికి రూ3000లను అందజేసారు. తృతీయ స్థానం పొందిన 4 గురు విద్యార్థులకు రూ1000చప్పున నగదు పురస్కారాలను అందించారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు బుద్దరాజు సుబ్బరాజు, కూనపరాజు సత్య నారాయణ రాజు, పి నరసింహరావు, పెద అప్పలరాజు, కన్నెగంటి రూత్‌కళ, పెన్మెత్స పద్మావతి, అనంతలక్ష్మి, నరసరాజు, సీతా రామరాజు, రామరాజు, గాదిరాజు వెంకటేశ్వరరాజు, ద్వారంపూడి నారాయరెడ్డి, బ్రహ్మారెడ్డి, ప్రధానో పాధ్యాయులు ఎం.శివ రామరాజు తదితరులు పాల్గొన్నారు. ఉండి హైస్కూలులో స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా దాతలు రేమని శ్రీరామ చంద్రరావు రూ13వేలు, కాగిత మాతయ్య రూ10వేలు, గోవాడ శేషు, గొట్టముక్కల సత్యనారాయణరాజు, తదితరులు దాతల సహకారంలో 70వేల విలువైన బహుమతులను 6నుండి 10వ తరగతి విద్యార్థులకు అందజేసారు. జాతీయ పతాకాన్ని ఉండి జడ్‌పిటిసి కరిమెరక తులసి, పాఠశాల పతాకాన్ని వైస్‌ఎంపిపి మంతెన కృష్ణకుమారి ఆవిష్కరించారు.



ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముదునూరి విజయకృష్ణరాజు, డివైఈవో మద్దూరి సూర్య నారాయణమూర్తి, ఎస్ఎంఎస్ చైర్మన్ శనగన ఉమాదేవి, వైస్ చైర్మన్ జి జయప్రతాప్, హెచ్ఎం శివ రామరాజు, గోపాలరాజు, శ్రీదర్, సాయిరామ్, ఎం రామకృష్ణారావు, సుబోస్‌బాబు పాల్గొన్నారు.

## వీక్లీ రౌండప్

**అంతర్జాతీయం**

–ఇస్లామాబాద్ సార్క్‌దేశాల హోం మంత్రుల 7వ సదస్సు ఆగస్టు4న పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగింది.

–సైన్యం రూపొందించిన రాజ్యాంగానికి సంబంధించి చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో మెజారిగీ ఓట్లు అనుకూలంగా వచ్చినట్లు థాయ్‌లాండ్ ఎన్నికల సంఘం ఆగస్టు 6న వెల్లడించింది. కొత్త రాజ్యాంగం ప్రకారం 2017లో ఎన్నికలు జరుగుతాయి.

– 2015లో ప్రపంచంలో అత్యధికంగా 5 పంవత్సరాలలోపు బాలల మరణాల్లో 2015లో భారత్ 48వ స్థానంలో నిలిచింది. 5ఏళ్లలోపు పిల్లల్లో ప్రతి 1999మందిలో 48మంది మరణిచారని ఈ నివేదిక పేర్కొంది.

–ప్రపంచ ఆర్థిక సదస్సు మానవ మూలధన నివేదిక–2016పేరుతో మానవ మూలధన సూచీ వార్షిక నివేదికను జూన్ 28న విడుదల చేసింది. 130దేశాల వివరాలున్న ఈ జాబితాలో భారత్ 57.73మానవ మూలధన విలువతో 105వ స్థానంలో నిలిచింది.

– ఆగస్టు 15న ఐరాస జనరల్ అసెంబ్లీ హాలులో సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సంగీత కచేరీ కార్యక్రమం జరిగింది. గతంలో ఎంఎస్ సుబ్బలక్ష్మి నిర్వహించారు.

–శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగిన హ్యూమన్ క్యాపిటల్ సదస్సు–2016లో ఆగస్టు 10న బిల్డింగ్ ఏ ఫ్యూచర్ రెడీ వర్క్‌ఫోర్స్, ఇండియన్ ఎక్స్‌పీరియెన్స్ అనే అంశంపై తెలంగాణ పరిశ్రమలు,ఐటీ శాఖమంత్రి కేటీఆర్ ప్రసంగించారు.

–యాంత్రిక్స్–దేవాస్ ఒప్పందం కేసులో ఇస్రో మాజీ చైర్మన్‌మాధవన్ నాయర్‌తోపాటు పలువరిపై సీబీఐ ఆగస్టు 10న చార్జ్‌షీట్ దాఖలు చేసింది.

**జాతీయం**

–జాతీయ నైపుణ్య ప్రోత్సాహ పథకానికి (నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్) కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2019–20 నాటికి 50 లక్షల మందికి నైపుణ్య శిక్షణ అందించడమే ఈ పథకం ముఖ్యఉద్దేశం. దీనికి రూ.10,000కోట్లు కేటాయించారు.

–మిసైల్ టెక్నాలజీ కంట్రోల్ కెజిమ్ లో పూర్తిస్థాయి సభ్యత్వం 2016 జూన్ 27న లభించింది. దీనిని 1987 ఏప్రిల్‌లో జి–7 దేశాలు ఏర్పాటుచేశాయి. 30వప్లీనరీ సమావేశం 2016 అక్టోబరులో రిపబ్లిక్ ఆఫ్ కొరియాలో జరగనుంది.

–భారత 70వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 15న దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు.

–కేంద్రసాధారణ బడ్జెట్‌ను రైల్వే బడ్జెట్‌లో విలీనం చేయాలంటూ కేంద్ర రైల్వేశాఖమంత్రి సురేశ్‌ప్రభు చేసిన ప్రతిపాదనకుకేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ ఆగస్టు14న ఆమోదం తెలిపారు



–ప్రసూతి సెలవును 12 నుంచి 26 వారాలకు పెంచేమెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ 1961 సవరణ బిల్లును రాజ్యసభ ఆగస్టు 10 న ఆమోదించింది.

–కొత్తగా ఏర్పాటుచేస్తున్న ఆరు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలకు సంబంధంచిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌టెక్నాలజీ చట్టం–2016 కు రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ ఆగస్టు 10న ఆమోదం తెలిపారు.

–దేశరాజధాని ఢిల్లీలో డీజిల్ వాహనాల రిజిస్ట్రేషన్లపై విధించిన నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆగస్టు 12న సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది

–జమ్మూకాశ్మీర్‌లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులపై చర్చించేందుకు ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన ఆగస్టు 12న అఖిలపక్షభేటీ జరిగింది. ఈ భేటీలో ఆయనపాక్ ఆక్రమిత కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని తేల్చి చెప్పారు.

**అవార్డులు**

–ప్రముఖ కథా,నవలా రచయిత్రి రామలక్ష్మి ఆరుద్ర 'మాలతీ చందూర్' పురస్కారానికి ఎంపికయ్యారు. ప్రముఖ రచయిత్రి మాలతీ చందూర్ మరణానంతరం ఆమె పేరుతో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ సొసైటీ 2014 నుంచి ఈ అవార్డునుఅందిస్తోంది. అవార్డు కింద 50వేల రూపాయల నగదు,జ్ఞాపికను ప్రదానం చేస్తారు.

–తెలంగాణ రాష్ట్రానికి పర్యాటక రంగంలో మూడుజాతీయ అవార్డులు లభించాయి. 2016జులై 30న ఢిల్లీలో నిర్వహించిన జాతీయ పర్యాటక పురస్కారాలు 2014–15 కార్యక్రమంలో ఈ అవార్డులను పర్యాటక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం అందుకున్నారు.

–భారతీయ అమెరికన్,గూగుల్ సీఈఓ అయిన సుందర్ పిచ్చైకు 'గ్రేట్ ఇమ్మిగ్రెంట్స్ ది ప్రైడ్ ఆఫ్ అమెరికా 2016' అవార్డు లభించింది. అమెరికాకు చెందిన 'కార్నెజీ కార్పొరేషన్ ఆఫ్ న్యూయార్క్' ఏటా ఈ అవార్డులను అందజేస్తోంది.

–అక్రమంగా భారత్‌లోకి చొరబడేందుకు చూసిన నలుగురు ఉగ్రవాదులనుమట్టుబెట్టి దేశంకోసం ప్రాణాలర్పిచిన హవల్దార్ హంగ్‌పాన్‌కు భారతప్రభుత్వం ఆగస్టు 14న ఆర్మీ అత్యున్నత పీస్ టైమ్ అవార్డు అశోక చక్రను ప్రకటించింది.

**నియామకం**

–ప్రతిష్టాత్మక కేంద్ర జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్‌గా జస్టిస్ గోడ రఘురాం నియమితులయ్యారు. ఈ పదవిలో నియమితులైన తొలి తెలుగు వ్యక్తి ఈయనే.

–కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి చైర్‌పర్సన్‌గా సీనియర్ ఐఆర్‌ఎస్ అధికారిణి రాణిసింగ్ నాయర్ నియమితులయ్యారు. ప్రస్తుత చైర్‌పర్సన్ అతులేశ్‌జిందాల్ 2016 జులై 31న పదవీ విరమణ పొందారు. 2979బ్యాచ్‌కు చెందిన రాణ ఆదాయపనున్న విభాగానికి చెందినవారు.

–ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ రమేశ్ రంగనాథన్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు తాత్కాలిక ప్రధన న్యాయమూర్తిగాఉన్న దిలీప్ భోస్లే పదోన్నతిపై అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

–అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సభ్యురాలిగా రిలయెన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ భార్య నీతా అంబానీ ఎన్నికయ్యారు.

–సామాజిక సామరస్యం, శాంతి వ్యాప్తికి కృషి చేసినందుకు గాయని శభ ముద్గల్‌కు 23వ రాజీవ్ జాతీయ సద్భావన పురస్కారాన్ని ఆగస్టు 5న ప్రకటించారు.

**క్రీడలు**

–206దేశాలు, 10,500మంది క్రీడాకారులు ఒకే వేదికలో పోటీపడే మహా క్రీడల కుంభమేళా విశ్వక్రీడా సంబంరం బ్రెజిల్‌నగరం రియో డి జెనీరోలో ఆగస్టు 6న 31వ ఒలింపిక్ క్రీడలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రఖ్యాత మారకానా స్టేడియంలో ఆరంభోత్సవం జరుగుతుంది.

–రియోలో మన హాకీ మెరిసింది. అర్జెంటీనాతో జరిగిన మ్యాచ్‌లో ఉత్కంఠ విజంయ సాధించిన భారత్ క్వార్టర్ బెర్త్‌ను దాదాపు ఖరారు చేసింది. గ్రూప్–బి మ్యాచ్‌లో భారత్ 2–1తో అర్జెంటీనాపై గెలుపొందింది.

–కామన్వెల్త్ చెస్ చాంపియన్‌షిప్‌లో భారత క్రీడాకారులు ఒపెన్,మహిళా బిభాగాల్లో స్వర్ణ,రజత,కాంస్య పతాకాలను గెలుచుకున్నారు.

–ప్రతిష్టాత్మక కోపా అమెరికా కప్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిఫ్–2016విజేతగా రెండోసారి చిలీ నిలిచింది. ఈ కప్ ప్రారంభమై 100సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 'కోపాఅమెరికా సెంటెనరీ'పేరుతో దీన్ని నిర్వహించారు.

–భారత స్క్వాష్ క్రీడాకారిణి దీపికా పల్లికల్ ఆస్ట్రేలియా ఓపెన్‌స్క్వాష్ టైటిల్‌ను గెలుచుకుంది. మెల్‌బోర్న్‌లో ఆగస్టు12న జరిగిన ఫైనల్లో మర్‌హనీపై పల్లికల్ విజయం సాధించింది.

– భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ప్రపంచరెండో ర్యాంకర్ యిహాన్ వాంగ్‌పై సంచలన విజయం సాధించి సెమీస్‌కుచేరుకుంది. తద్వారా ఒలింపిక్స్ బ్యాడ్మిటన్ విభాగంలో సెమీస్‌కుచేరిన రెండో భారత షట్లర్‌గా సింధు రికార్డు సృష్టించింది.

**సైన్స్**

–భారత నావికాదళం విశాఖపట్నంలో మరో అణు జలాంతర్గామిని రూపొందిస్తోంది. దానిపేరు'ఐఎన్ఎస్ అరిదమన్'. ఇది విశాఖపట్నంలో తయారవుతున్న రెండో న్యూక్లియర్ సబ్‌మెరైన్. మొదటిది ఐఎన్ఎస్ అరిహంత్.

–జునో...గురుగ్రహ అన్వేషణలో నాసా పంపిన బుల్లి వ్యోమనౌక ఐదేళ్ల సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఇటీవలే గురడి కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించింది. సుమారు 43లక్షల కిలోమీటర్ల దూరం నుంచి జూనో తీసిన ఈ ఫొటోలో గురుగ్రహంతోపాటు లో యూరోపా, గనీమెడ ఉపగ్రహాలను కూడా చూడవచ్చు. ఈ వ్యోమనౌక సౌరశక్తితోనే పనిచేస్తుంది. నాసా 2011 ఆగస్టు 5 దీన్ని ప్రయోగించింది.

–తుపాన్లు,ఇతర తీవ్రస్థాయి వాతావరణ పరిస్థితులపై ముందస్తు సమాచారాన్ని అందించే సీ బ్యాండ్ పోలరీమెట్రిక్ డాప్లర వాతావరణ రాడార్‌ను ఇస్రో చైర్మన్ ఎఎస్,కిరణ్‌కుమార్ ఆగస్టు 4న తివువనంతపురంలోని పీఎస్ఎస్‌సీలో ప్రారంభించారు.

–అమెరికా అంతరిక్ష సంస్థ నాసాకు చెందిన కెప్లర్ వ్యోమనౌక భూమిని పోలిన,నివాస యోగ్య పరిస్థిఉతులన్న 20గ్రహాలను గుర్తించినట్లు శాస్త్రవేత్తలు ఆగస్టు 3న తెలిపారు.

–స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన జలాంతర్గామి విధ్వంసక నౌకా ప్రయోగ హెవీ వెయిట్ టార్పెడో 'వరుణాస్త్ర' ను రక్షణశాఖ మవంరంతి మనోహర్ పారికర్ 2016 జూన్ 29న రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ నుంచి భారత నావికాదళంలోకి ప్రవేశపెట్టారు.

–సుమారు 1.25 టన్ను బరువుండే 'వరుణాస్త్ర'కు తంటకు 40 నాటికల్ మైళ్ల వేగంతో, 250 కిలోల పేలుడు పదార్థాలు మోసుకువెళ్లే సామర్థ్యం ఉంది.

–భారత్,రష్యాలు సంయుక్తంగా తమిళనాడులోని కూడంకుళంలో నిర్మించిన ప్రతిష్టాత్మక కూడంకుళం అణువిద్యుత్ కేంద్రంలోని మొదటి యూనిట్‌ను ప్రధాని నరేంద్రమోడీ,రష్యాఅధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్, తమిళనాడు సిఎం జయలలిత సంయుక్తంగా ఆగస్టు 10న జాతికి అంకితం చేసారు.

**రాష్ట్రీయం**

–ప్రధానిగా తొలిసారి తెలంగాణలో పర్యటించిన నరేంద్రమోడీ ఆగస్టు 7న మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని కోమటిబండలో మిషన్ భగీరథ తొలిదశ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

–తెలంగాణ ఇంటర్మీడియెట్ బోర్డుకు ఇంటర్ విద్యలో ఐటీ,డిజిటల్ లెర్నింగ్ అమలు అవార్డు లభించింది.

–సారా వ్యతిరేక ఉద్యమకారిణి దూబగుంట రోశమ్మ (93) ఆగస్టు 7న పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా కలిగిరి మండల తూర్పు దూబగుంటలో కన్నుమూశారు.

–రాష్ట్రంలో జల వనరుల సమర్ధ వినియోగం కోసం తెలంగాణ జలవనరుల సమాచార వ్యవస్థను ఏర్పాటుచేస్తున్నట్లు నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు.

–ప్రముఖ అభ్యుదయ తెలుగు కవి, విమర్శకులు ఆవంత్స సోమసుందర్ ఆగస్టు 12న కాకినాడలో మరణించారు. సాహిత్యానికి ఆయనచేసిన సేవలకు గుర్తింపుగా 1979లో సోవియట్‌ల్యాండ్ నెహ్రూ బహుమతిని అందుకున్నారు.

**ఆరోగ్యం**

–కంప్యూటర్ ఉపకరణాలతో కూడిన చవకైన విధానం మధుమేహ నియంత్రణకు గణనీయంగా తోడ్పడుతున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది.

–రక్తనాళాల తయారీని నియంత్రించే ఒక కొత్త జన్యువునుపరిశోధకులు గుర్తించారు.

–వ్యాధి నిరోధక చికిత్సను అందించడంద్వారా తీవ్రస్థాయి కీళ్లవాతం రోగుల్లో హృద్రోగముప్పును గణనీయంగా తగ్గించవచ్చని తాజా అధ్యయనంలో తేలింది.

–తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవీ ,సిఫిలిస్ వ్యాప్తిని నిర్మూలించిన తొలి ఆసియా,పసిఫిక్ రీజియన్ దేశంగా థాయ్‌లాండ్ ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొందింది.

**ఆర్థిక రంగం**

**బ్యాంకుల విలీనం**

కేంద్ర కేబినెట్ 2016 జూన్ 15న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియి(ఎస్‌బీఐ) లో దాని అనుబంధ బ్యాంక్‌లు, భారతీయ మహిళా బ్యాంక్‌ను విలీనం చేసేందుకు ఆమోదం తెలిపింది.

–వస్తు, సేవల పన్ను(జిఎస్‌టి) బిల్లు–2016కు కేంద్ర కేబినెట్ ఆగస్టు 3న ఆమోదం తెలిపింది. ఇది అమలు అయితే దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమల్లోకి వస్తుంది. ఈ పన్నును అసోం అసెంబ్లీ ఆగస్టు12న ఏకగ్రీవంగా ఆమోదించింది. దీంతో ఈ బిల్లునామోదించిన తొలి రాష్ట్రంగా నిలిచింది.

–విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడానికి కేంద్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. ఏకీకృత విదేశీ ప్రత్యక్షపెట్టుబడుల విధానంలో భాగంగా 2016జూన్‌లో కీలక నిర్ణయాలను తీసుకుంది.

–పౌర విమానయాన రంగంలో నేరుగా 100శాతం ఎఫ్‌డీఐలకు కేంద్ర ప్రభుత్వం తాజాగా అనుమతి కల్పించింది. గతంలో ఇది 74శాతంగా ఉండేది.

–ఆర్‌బీఐ ఆగస్టు 9న ప్రకటించిన ద్వైమాసిక ద్రవ్య విధాన సమీక్షలో కీలకరేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు.

–జులైలో రిటైల్ ద్రవ్యోల్బణం 23నెలల గరిష్ట స్థాయికి చేరి 6.07శాతంగా నమోదైంది.

**సాంకేతికత**

–రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థకు చెందిన హైదరాబాద్‌లోని డిఆర్‌డిఎల్ సంచాలకులుగా శాస్త్రవేత్త ఎంఎస్‌ఆర్ ప్రసాద్ నియమితులయ్యారు. ప్రస్తుతం రక్షణమంత్రి శాస్త్రీయ సలహాదారుగాఉన్నారు.

–డిజిటలైజేషన్ రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి జాతీయస్థాయిలో ప్రథమస్థానం లభించింది.

–దొనకొండలో హెలికాప్టర్ల తయారీ ప్రాజెక్టు టైటాన్ ఏవియేషన్ సంస్థ ముందుకొచ్చింది.

– ప్రపంచంలోనే అతిపెద్దదైన ఉభయచర విమానాన్ని చైనా ఆవిష్కరించింది. ఏజీ 600 అనే ఈ విమానాన్ని ఝుహయ్ నగరంలోని కర్మాగారంలో ఆవిష్కరించారు. 53.5టన్నుల బరువు గల ఈ విమానాలు 4500కిమీ దూరం ప్రయాణించగలవు. ఇది దాదాపుగా బోయింగ్ 737విమానం పరిమాణంలో ఉంటుంది. కార్చిచ్చును ఆర్పడానికి, సముద్రంలో కార్యకలాపాలకు ఇది ఉపయోగపడుతుంది.

–భూమినిపోలిన ఆవాసయోగ్య పరిస్థితులున్న 20 గ్రహాలను శాస్త్రవేత్తల గుర్తించారు. సౌర కుటుంబానికి వెలుపల అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా)కు చెందిన కెప్లర్ వ్యోమనౌక కనుగొన్న దాదాపు 4వేల గ్రహాల్లో ఇవి ఉన్నాయి.

–తొలిసారిగా చంద్రుడిపైకి ప్రైవేటు వ్యోమనౌకను పంపుతున్న సంస్థ మూన్ ఎక్స్‌ప్రెస్ వెనుక ఓ భారతీయ అమెరికన్‌కృషి దాగుంది. 2017లో ఈ చరిత్రాత్మక ప్రయోగం చేపట్టేందుకు అమెరికా ప్రభుత్వం పచ్చజెండా ఊపిన సంగతి తెలిసిందే.

## సాహసానికి మరో పేరు సర్దార్ గౌతులచ్చన్న

**రాజధాని ప్రతినిధి–తుళ్ళూరు:** గౌతలచ్చన జీవితం ఆదర్శప్రాయమని తుళ్ళూరు సర్పంచి ఇందుర్తి నర సింహారావు పేర్కొన్నారు. తుళ్ళూరులో బాపూజీ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన గౌతులచ్చన్న 108వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా లచ్చన్న చిత్రపటానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. భారతావని తెల్లదొరల భానిసత్వంలో నలిగిపోతున్న సమయంలో చదువుకు స్వస్తిచెప్పి మహాత్మాగాంధీ, సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ తర్వాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తిగా గౌతులచ్చన్న చిత్రపటానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. తుళ్ళూరు మండల గౌడ సంఘం నాయకులు వాకా కృష్ణారావు, కారంకీ వెంకటేశ్వరరావు, శేషగిరిరావు, సింహాద్రి శ్రీనివాసరావు, మాదాసు నరసింహారావు, రాఘవయ్య, సింహాద్రి పాల్గొన్నారు.



## కెఎఫ్‌సీలో తినకండి : ఫత్వా




**రాజధాని ప్రతినిధి– విజయవాడ :** ముస్లిం మత పెద్దలు ఓ సంస్థ విక్రయిస్తున్న చికెన్‌ను తినకూడదంటూ ఏకంగా తమ మతస్థులపై ఆంక్షలు విధించారు. అదేంటి తినే తిండిపై కూడా ఆంక్షలు విధించడమేంటి..? అందులోనూ అనేక బహుళ జాతీ సంస్థలను వదలిపెట్టి కేవలం ఒక సంస్థ విక్రయించే చికెన్ పైనే ఆంక్షలు విధించడం సమంజసమేనా...? అంటూ అలోచనలో పడ్డారు. ఇక మరో విషయం చెబితే ఏమంటారో....? అదేంటి అంటే ఆ సంస్థ విక్రయించే చికెన్ తింటే తప్పక పాపం తగులుతుందని కూడా చెప్పారు. మతపెద్దలు ఎందుకిలా ...? అంటూ అలోచనలో పడకండి.. వివరాల్లోకి వెళ్తే... కెంటరీ ఫ్రైడ్ చికెన్ (కేఎఫ్‌సీ)లో చికెన్ తింటే అది పాపం అవుతుందని, అందువల్ల అక్కడ తినొద్దని దర్గా–ఎ–అలా హజరత్ మతపెద్దలు చెప్పారు. కేఎఫ్‌సీ ఔట్‌లెట్లలో అందించే చికెన్ హలాల్ చేసినది కాదని, అందువల్ల అది ఇస్లామిక్ చట్టాలకు లోబడి ఉండదని సీనియర్ ముఫ్తీ సలీమ్ నూరీ తెలిపారు. కేఎఫ్‌సీలో మాంసాన్ని ముస్లింల కళ్లెదుట ప్రాసెస్ చేయరని, అందువల్ల అది ఇస్లామ్ నిబంధనల ప్రకారం తప్పని ఆయన అన్నారు. ఈ స్టోర్ల వద్ద ప్రదర్శించే హలాల్ సర్టిఫికెట్లకు ఏమాత్రం విలువ లేదని, మాంసాన్ని ప్రాసెస్ చేయడానికి తాము ఎలాంటి విదానాలు అవలంబిస్తామో వాళ్లు అందులో రాయట్లేదని నూరీ చెప్పారు. కేఎఫ్‌సీ వాళ్లు ఇస్లామిక్ పద్ధతిలో మాంసాన్ని వండరు కాబట్టి షరియత్ చట్టానికి అది వ్యతిరేకమని ముఫ్తీ తెలిపారు. ఇంతకుముందు 'పోకెమన్‌గో' ఆడటాన్ని కూడా ఇస్లాం ప్రకారం తప్పంటూ ఇదే మత పెద్ద ఓ ఫత్వా జారీచేశారు.

## భారత్‌పై వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేదు : ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్

**బెంగళూరు:** భారత్‌కు వ్యతిరేకంగా ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఉద్యోగులెవరూ నినాదాలు చేయ లేదని సంస్థ తన ప్రకటనలో తెలిపింది. అంత ర్జాతీయంగా మానవ హక్కుల పరిరక్షణకోసం పనిచేస్తున్న ఈ సంస్థపై భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారని ఏబీవీపీ ప్రతినిధి ఫిరాద్యు చేయడంతో దేశద్రోహం కేసును నమోదు మాత్రమే చేపట్టామన్నారు. చర్చలో కాశ్మీర్ పాక్‌లో భారమని సంస్థ ప్రతినిధులు వ్యాఖ్యానించారని ఇది ఉగ్ర వాదులకు ఊతం ఇవ్వడమేనని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ, కాశ్మీర్ కుంటుంబాలు ఎదుర్కొంటున్న మానవహక్కుల ఉల్లంఘనను మాత్రమే ప్రస్తా వించామన్నారు. ఈ విషయాలను ప్రతిరోజూ మీడియాలో వివరిస్తూంటామని సభ్యులు తెలిపారు.

దీనిపై స్పందించాల్సిందిగా పార్లమెంటు, రాజ కీయ, న్యాయ మూర్తులు, పౌరసంఘానికి లేఖలు రాశామన్నారు. కాశ్మీర్ కుటుంబాలపై అధ్యయనం చేసి, పోలీసు–కోర్టు రికార్డులు పరిశీలించిన తర్వాత పౌరహక్కుల ఉల్లంఘ నను వెల్లడించా మన్నారు. భారత్‌కు చెందిన ఆమ్నెస్టీ ఉద్యోగులు భారత్ వ్యతిరేక నినాదాలు చేయలేదని, ఆ కార్యక్రమంలో పోలీసులు కూడా ఉన్నారని సంస్థ తెలిపింది. పాకిస్థాన్, బలోచిస్థాన్, గిరిజన ప్రాంతాలు, జర్నలిస్టులపై హింస ప్రజ్వరిల్లు తోందని, మానవ హక్కులకు ముప్పు ఏర్పడుతోందని ప్రపంచానికి తెలిపామని సంస్థ పేర్కొంది.

## చెత్త వేస్తే జరిమానా..కట్టాల్సిందే..!



**న్యూఢిల్లీ:** స్వచ్ఛ భారత్ మిషన్‌ను విజయవంతం చేసేందుకు మోడీ ప్రభుత్వం గట్టిగా కసరత్తు చేస్తోంది. నగరాలు, పట్టణంలో అపరిశు భ్రతకు కారకులైన వారికి జరిమానా విధించాలని యోచిస్తోంది. ఈ విషయాన్ని స్వచ్ఛ భారత్‌లో జన అందోళన్‌పై 'స్కేలింగ్ అప్ సిటిజన్స్' పేరిట నిర్వహించిన వర్క్‌షాపులో పాల్గొన్న కేంద్రమంత్రి వెంకయ్య నాయుడు తెలిపారు. కేంద్రప్రభుత్వం ప్రస్తుతం 'మౌలికవసతుల కల్పన ఆలోచనా విధా నంగా మార్పు అన్ని వసతులున్న పట్టణాల్లో అపరి శుభ్రతపై జరిమానా' అను మూడు అంశాలతో కూడిన ప్రణాళికను పరిశీలిస్తోందని చెప్పారు. వర్క్‌షాపు సైడ్‌లైన్స్ పై విలేకరులతో మాట్లా డారు. స్వచ్ఛ భారత్ క్రమంగా జన ఆందోళనగా రూపుదిద్దుకుంటోదని అన్నారు. దేశప్రజల ఆలోచన విధానంలోనూ త్వరితగతిన మార్పు వస్తోందని వెంకయ్య చెప్పారు. ప్రజలను చేరుకునేందుకు కొత్త విధానాలు, మార్గాలను అన్వేషిస్తున్నట్లు తెలిపారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టీఐఎస్ఎస్), వేర్వేరు దేశాలకు చెందిన ప్రతి నిధులు వర్క్‌షాపులో పాల్గొన్నట్టు మంత్రి వెల్లడించారు. పట్టణాలు, గ్రామాలలో స్వచ్ఛ భారత్ మిషన్ పట్టణాభివృద్ధి, తాగునీరు, పారిశుధ్య శాఖ ఆధ్వర్యంలో సాగుతోంది. బహిరంగా ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన, పారిశుద్ధ్య కార్మిక వ్యవస్థ నిర్మూలన, అధునిక, శాస్త్రీయ విధానాల ద్వారా సాలిడ్ వేస్ట్ మనేజ్‌మెంట్, పారిశుద్ధ్యం, ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచటం వంటివాటివి స్వచ్ఛ భారత్ లక్ష్యాలుగా ఉన్నాయి. ఇటీవల ప్రతి ఇంట్లో మరుగుదొడ్ల నిర్మాణంపై కూడా ప్రత్యేక దృష్టిసారించింది.

## ఒకే మాటమీదుండాలి

**– కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు**



**న్యూఢిల్లీ:** గిల్‌గిట్, బలూచిస్థాన్‌ల విష యంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకే మాట మీ దుండాలని కేంద్ర సమాచార శాఖ మంత్రి వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి బలూచిస్థాన్ విషయంపై సల్మాన్ ఖుర్షీద్ ప్రశ్నిస్తూ ద్వైపాక్షిక చర్చల ద్వారా సమస్యను పరిష్కరించు కోవాలని సూచించడంతో వెంకయ్య నాయుడు పై విధంగా స్పందించారు. అంతర్జాతీయ విష యాల్లో దేశం ఒకే మాటమీద ఉండాలని ఈ నియమాన్ని ఉల్లంఘించిందన్నారు.

## రైల్వే వర్సిటీ దిశగా అడుగులు

**రైల్వే అధికారులకు ఎంబీఏ పట్టాలు**

**వడోదర:** దేశంలోని తొలి రైల్వే యూనివర్సిటీ ఏర్పాటుకు ముందడుగు పడింది. దీనికి సంబంధించి నేషనల్ అకాడమీ ఆఫ్ ఇండియన్ రైల్వేస్ (ఎన్ఏఐఆర్), మహారాజు సయాజీరావు యూనివర్సిటీ మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. అకౌంట్స్ సహా వివిధ క్షేత్రాల్లో రైల్వే ఉద్యోగులకు ఎంబీఏ పట్టాలు ప్రదా నం చేసేందుకు కుదుర్చుకున్న ఈ ఒప్పందంపై సంతకాలు జరుగుతాయి. రైల్వే అధికారులకు శిక్షణనిచ్చే ఉన్నతస్థాయి ఇన్‌స్టిట్యూట్ అయిన ఎన్ఏఐఆర్ పూర్తిస్థాయి రైల్వే వర్సిటీగా ఎంపికైంది. దీంతో ఇది అనుబంధ వర్సిటీగా, పూనె, నాసిక్, జమల్‌పూర్, సికింద్రాబాద్, లక్నోలలోని ఐదు ఉన్నతస్థాయి సెంట్రల్ ట్రైనింగ్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ అనుబంధ కళాశాలలుగా వ్యవహరిస్తాయి. రైల్వేలో వృత్తి నిర్వహణ విద్యను పెంపొందించేందుకు, ప్రొబెషనరీ అధికారుల నైపుణ్యాన్ని పెంచేందుకు మహారాజా సయాజీరావు యూనివర్సిటీ (వడోదర) తో ఎన్ఏఐఆర్ ఒప్పందం కుదుర్చుకుంది. ఇండియన్ రైల్వే అకౌంట్స్ సర్వీస్ (ఐఆర్ఏఎస్), ఇండియన్ రైల్వే పర్సనల్ సర్వీస్ (ఐఆర్‌పీఎస్), ఇండియన్ రైల్వే స్టోర్ సర్వీస్ (ఐఆర్ఎస్ఎస్) అధికారులకు వివిధ విభాగాల్లో ఎంబీఏ పట్టాలను ప్రధానం చేస్తుందని రైల్వేశాఖ సీనియర్ మంత్రి వెల్లడించారు. ఈ అవగాహన ఒప్పందంపై కేంద్ర రైల్వేమంత్రి సురేష్ ప్రభు, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్‌రూపాణి సంతకాలు చేయనున్నారు. ప్రొబెషనరీ అధికారులు ఫైనాన్స్, మానవ వనరుల నిర్వహణ, ఉత్పత్తి – కార్య కలాపాల నిర్వహణ, మార్కెటింగ్ నిర్వహణ తదితర రంగాల్లో యూనివర్సిటీ నుంచి ఎంబీఏ పట్టాలు పొందుతారు. రైల్వే బడ్జెట్‌లో ఇచ్చిన హామీ మేరకు నాలుగు రైల్వే పరిశోధనా కేంద్రాలు (సీఆర్‌ఆర్)లను దేశంలోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో నెలకొల్పుతారు.

## రైతులకు పరిహారం లేదు..!

- నిరుపయోగంగా ప్రధాని 'ఫసల్ బీమా యోజన'



**న్యూఢిల్లీ:** ఫసల్ బీమా యోజన ఓ పెద్ద భరోసా అని ఆయన గొప్పలు పోయారు. కానీ.. ఈ పథకంలో రైతులు చేరితే.. కర్మకాలి పంట నష్టపోతే... ఆ రైతుకు పరిహారం చెల్లించటానికి సర్కారు చేతిలో నయా పైసా లేదు. అదేంటీ.. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కోసం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.5000 కోట్లు కేటాయించారుగా.. అనే ప్రశ్నకు అధికారులు చెప్పే సమాధానం వింటే మైండ్ బ్లాక్ కావాల్సిందే. అదేంటంటే...?!, దేశ వ్యాప్తంగా సుమారు 4 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరేలా ప్రధాని మంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి ఈ ఏడాది శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఐతే ప్రభుత్వం ఆశించిన రీతిలో రైతుల నుంచి స్పందన రాలేదు. దీంతో రైతుల సంఖ్యను పెంచేందుకు ఆగస్టు 10 వరకూ గడువు పెంచారు. బీహార్ లాంటి మరి కొన్ని రాష్ట్రాల్లో ఈ నెలాఖరు వరకు అవకాశం ఇచ్చారు. పంజాబ్ సహా ఐదు ఈ శాన్య రాష్ట్రాల్లోనే కాకుండా దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోను ఈ ఖరీఫ్ సీజన్ నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. కేరళలో ఈ పథకాన్ని అమలు చేయటానికి కార్యాచరణ సాగుతోంది. ఆంధ్ర ప్రదేశ్‌లో 20 లక్షల మంది రైతులు తమ పేర్లను నమోదు చేయించుకున్నారు. గుజరాత్‌లో 13.14 మంది, కర్ణాటకలో 9 లక్షలు, మధ్యప్రదేశ్‌లో 9 లక్షలు మంది, జార్ఖండ్‌లో 7.5 లక్షల మంది రైతులు ఈ పథకంలో చేరారు. ఈ నెలాఖరులో దేశ వ్యాప్తంగా ఎంతమంది రైతులు ఈ పథకంలో చేరారో తేలుతుంది. ఇదిలా ఉంటే... గత ఏడాది జాతీయ వ్యవసాయ బీమా పథకంలో రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.7.500 కోట్లు బకాయి ఉంది. ప్రస్తుతం బడ్జెట్‌లో కేంద్రం రూ.5,000 కోట్లు కేటాయించింది.

ఇందులో రూ.476 కోట్లుతో గత ఏడాది బకాయిలు తీర్చితే... ఈ ఏడాది పీఎంఎఫ్‌బీవై పథకంలో రైతులకు చెల్లిం చేందుకు డబ్బు లేదు. ఒక వేళ ప్రధాని నరేంద్ర మోడీ భావించినట్టే 4 కోట్ల మంది రైతులు ఈ పథకంలో చేరితే... కనీసం రూ.11,000 కోట్లు అవసరమని వ్యవసాయశాఖ అధికారులు లెక్క గట్టారు. ఈ మేరకు నిధులు కేటాయించాలని ఆర్థిక మంత్రిత్వశాఖకు చావు కబురు చల్లగా చెప్పారు. పనిలో పనిగా ఈ శాన్య రాష్ట్రాల కోసం దాచిన రూ.476 కోట్లల్లో ఎంతో కొంత మిగిలిన రాష్ట్రాలకూ పంచే విధంగా అవకాశం ఇవ్వాలని అధికారులు ప్రాధేయపడుతున్నారు. ఇదీ ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో అసలు పస.

## ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు

**– కొయ్యలగూడెం ఎంపీపీ చందనశ్రీదేవి**



**అన్నంరెడ్డి సుబ్బారావు, కొయ్యలగూడెం, రాజధాని ప్రతినిధి :** కొయ్యలగూడెం మండలంలోని 22 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల గ్రామాలలో గడచిన రెండు సంవత్సరాలలో మండల పరిషత్ సాధారణ నిధులు వివిధ గ్రామాల నిధులు రూ.75లక్షలు,ఏలూరు ఎం.పి. మాగంటిబాబు మంజూరు చేసిన ఎం.పి. నిధులతో సి.సి.రోడ్లు, డ్రెయిన్‌లు, మంచినీటి సరఫరా నీటిట్యాంకులు, పైప్‌లైన్ విస్తరణలు నిర్మించనట్లు మండల పరిషత్ అధ్యక్షురాలు అయినపర్తి చందన శ్రీదేవి తెలిపారు.రాజధాని వార్తలు ప్రతినిధితో ఆమె మాట్లాడుతూ మండలంలో నిరంతరం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గురించి అమలుజరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటు పడుతూ గ్రామీణ ప్రాంతాలను, వ్యవసాయ రంగాన్ని, మహిళలను ప్రగతి పథంలో నడిపి స్తున్నారని, ఆయన అడుగు జాడలలో తాను నడుస్తున్నానని ఎం.పి.పి. అన్నారు. 50 శాతం ఎన్.ఆర్.ఇ. జి.ఎస్. నిధులు మ్యాచింగ్ జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు రూ.40 లక్షలు మంజూరు చేశారని, దీనిలో రూ.20లక్షలు జడ్.పి. నిధులు కాగా మరో రూ.20 లక్షలు ఎన్. ఆర్.ఇ. జి.ఎస్. నిధులని ఎం.పి.పి.పేర్కొన్నారు. ఈ నిధులు విడుదల కాగానే సంబంధిత అభివృద్ధి పనులు నిర్మాణం ప్రారంభమవుతాయని ఆమె చెప్పారు. కొయ్యలగూడెం 30 పడకల యు.జి.పి. హెచ్. సి. వద్ద రూ.4 లక్షలతో మండల పరిషత్ నిధులతో బోరు వేయించి, మోటారు అమర్చి ఆసుపత్రికి త్రాగు నీటి సమస్యకు పరిష్కరించటం జరిగిందని, మరో రూ.4లక్షలతో ఇన్‌పేషెంట్ వార్డులలో టాయిలెట్లు ఆధునీకరించటం జరి గిందని ఆమె తెలిపారు. ఎం.పి.టి.సి.లు 23 మందికి తలో ఒక లక్ష రూపాయలు వంతున మండల పరిషత్ నిధులు కేటాయించగా వారు గ్రామాలలో సత్యసాయి త్రాగునీటి సరఫరా ట్యాంకులు, ఫైప్‌లైన్‌లు ఆ నిధులతో నిర్మించారని తెలిపారు.మండలంలోని ఎస్.సి., ఎస్.టి.ల నివాస ప్రాంతాలలో సి.సి. రోడ్ల, డ్రెయిన్‌ల అభివృద్ధికి రూ.60లక్షలు నిధులు మంజూరు కోరుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ ముఖ్యమంత్రి రావెల కిశోర్‌బాబును కలిసి ప్రతి పాదనలు సమర్పించినట్లు ఎం.పి.పి. చెప్పారు. కొయ్యల గూడెంలో ఎస్.సి.ల స్మశానవాటికను మండల పరిషత్ నిధులు 50 శాతం, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. నిధులు 50 శాతం మ్యాచింగ్ గ్రాంటుతో అభివృద్ధి పరచటానికి కూడ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ఆమె వివరించారు. బి.సి. సామాజిక భవనం పనులు పూర్తి చేయించి వినియోగంలోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి మండలంలోని మొత్తం6267 మందికి ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్‌లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. 2991 మంది వృద్ధులకు, 2207 మంది వితంతువులకు ఒక్కరికి నెలకు వేయి రూపాయల వంతున,796 మంది వికలాంగులకు ఒక్కొక్కరికి నెలకు 15 వందల రూపాయలు వంతున పెన్షన్‌ల అందుతున్నాయని చందనశ్రీదేవి వివరించారు. మరో 257 మంది అభయహస్తం పెన్షన్‌ల 16 మంది గీత కార్మికులకు కూడ పింఛన్‌లు పంపిణీ అవుతున్నట్లు పేర్కొన్నారు. అధికారులు సహకరించినా, సహకరించక పోయినా తనపని తాను చుసుకుంటున్నట్లు పెదవి విరిచారు.

# ఏపీలో 1000 ప్రైవేటు వైద్య సీట్లకు అనుమతి

**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రైవేటు విద్యా కళాశాలల్లో 2016-17 విద్యా సంవత్సరానికి సీట్లకు భారతీయ వైద్యమండలి సూత్రపాయంగా ఆమోదం తెలిపింది. ఆయా కళాశాలల్లో మెరుగైన వసతులు కల్పించడంతోపాటు బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు ఉండేట్లు చేస్తేనే అనుమతి వర్తింపజేస్తామని పేర్కొంది. ఈ ఏడాది ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఎ, బి, సి కేటగిరీ సీట్లు సుమారు వెయి వరకు అందుబాటులోకి రానున్నాయి. ఈ సీట్లలో 50 శాతం ఎంసెట్ ఆధారంగా కన్వీనర్ కోటాలో వెబ్ కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేస్తారు. 35 శాంత బి కేటగిరీ సీట్లను నీట్ ఆధారంగా భర్తీ చేస్తారు. మిగతా 15 శాతం సి కేటగిరీ సీట్లను ఎన్నారై కోటాలో ఆయా కళాశాలు భర్తీ చేసుకునే అవకాశం ఉంది. ఈ ఏడాది నీట్‌ను తక్కువ మంది విద్యార్థులు రాశారని, నీట్ అర్హత సాధించిన వారు లేకపోతే బి కేటగిరీ సీట్లను ఎలా భర్తీ చేయాలని యాజమాన్యాలు మల్లగుల్లాలు పడుతున్నాయి.

# గగన విహారానికి.. పెరిగిన గిరాకీ

**రాజధాని ప్రతినిధి -విజయవాడ :** హెలీకాప్టర్‌లో గగన విహారం చేస్తూ పుష్కర ఘాట్‌లను తిలకించడం ఎంతో అనుభూతిని కలిగిస్తోంది. డబ్బున్న యాత్రికులు హెలికాప్టర్‌లో విహరిస్తూ స్నానఘాట్‌లను పై నుంచి చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. ఇలాంటి అవకాశం మళ్లీమళ్లీ రాదనే ఆలోచనతో ఎంత ఖరీదైనా టికెట్ కొని హెలికాప్టర్‌లో విహరించడానికి ఇష్టపడుతున్నారు. దీంతో గిరాకీ పెరిగింది. ముందు రోజే టికెట్‌లు రిజర్వు అయిపోతున్నాయి.

కృష్ణాపుష్కరాలకు విచ్చేయుచున్న
యాత్రికులకు శుభాకాంక్షలు

చెరుకూరి బాబ్జి B.com
సెల్:7287098458
చెరుకూరి శ్రీనివాసరావు B.Sc
సెల్:8008336995, 9490157549
కృష్ణా పుష్కరాలకు విచ్చేయుచున్న ఆశేష జనవాహినికి సుస్వాగతం..
నాగార్జున రియల్ ఎస్టేట్ & కన్సల్‌టెన్సీ
నవ్యాంధ్ర రాజధాని ఏరియాలో
పొలములు,ఇళ్ళ స్థలములు కొనదలచిన, అమ్మదలచిన సంప్రదించగలరు.
ప్లాంట్లు డెవలపింగ్‌కు ఇవ్వదలచిన,తీసుకోదలచిన సంప్రదించగలరు.
H.O:తుళ్ళూరు, B.O: రాయపూడి, తుళ్ళూరు మండలం, గుంటూరుజిల్లా.

యన్.రామరాజు
ఫోన్:970390బోస్
756957బోస్
మీ రాజు గారి
గోదావరి రుచులు
వెజ్ & నాన్ వెజ్
మీ ఆర్డర్‌పై కేటరింగ్ చేయబడును
వాటర్ ప్లాంట్ ఎదురుగా అమరావతి రోడ్డు, తుళ్ళూరు, గుంటూరు జిల్లా
Email.ramarajunamburi@yahoo.in

పార్ట్‌నర్ : కె.బి. చారి
08645-(ర)244043
244405
సెల్ : 9441452712
శేఖర్ జ్యూయలర్స్ & వర్క్స్
ప్రొ॥ కె.శేఖర్, బి.టెక్
వెండి, బంగారు నగల వ్యాపారం మరియు
నగలు ఆర్డర్లపై తయారు చేయబడును
కె.డి.యమ్. నగలు మా ప్రత్యేకత
40 ఏళ్ళుగా మీ ఆదరాభిమానాలు అందుకుంటూ
మెయిన్ రోడ్డు, తుళ్ళూరు(పోస్టు)(మం),గుంటూరు (జిల్లా)

విలేకర్లు , అడ్వర్‌టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు
కావలెను
నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలోని రాయపూడి నుంచి వెలువడుతున్న 'రాజధాని వార్తలు' తొలి తెలుగు మల్టీకలర్ వారపత్రికకు విలేకర్లు, అడ్వర్‌టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. వివరములకు సంప్రదించగలరు.
రాజధాని వార్తలు
E- mail : info@rajadhanivartalu.com
www.rajadhanivartalu.com
FB: facebook.com/rajadhaniv
cell
94406 62699,
96768 44442

కృష్ణా పుష్కరాలకు విచ్చేయుచున్న
ఆశేష జనవాహినికి సుస్వాగతం...
రాజధాని వార్తలు
ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్
వివాహాది శుభకార్యాలకు కావలసిన అన్నీ రకముల సామానులు సప్లై చేయబడును
కాటరింగ్ మా ప్రత్యేకత.
ప్రొ: ఉంగరాల బడేమియా, ఖాజ
సెల్ నెం: 9441275466
8897017411
చిరునామా: ఎంపీపీ స్కూల్,వాటర్ ట్యాంక్ వద్ద, రాయపూడి పోస్ట్,తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా

## ఆదర్శతండ్రులు

# విలువలు నేర్పుతూ తండ్రి కొడుక్కి రాసిన ఉత్తరం



ప్రముఖ గీత రచయిత ముత్తుకుమార్ కామెర్లతో కొద్ది కాలంగా బాధపడుతూ గత ఆదివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయనకు తమిళ సినీ ప్రముఖులు కన్నీటితో తుదివీడ్కోలు పలికారు. ముత్తుకుమార్‌కు తొమ్మిదేళ్ల కుమారుడు, ఎనిమిది నెలల కుమార్తె ఉన్నారు. కొన్నిరోజుల క్రితం తన కుమారుడికి ఆయన రాసిన ఓ లేఖ ఇప్పుడు అందరినీ కన్నీరు పెట్టిస్తోంది. ఈ ఉత్తరం లో ఉన్న



సందేశం అన్ని సామాజిక మాధ్యమాల్లోనూ ప్రసారమవుతూ.. పలువురికి భావోద్వేగాలకు గురిచేస్తోంది. 'ఇది ప్రతీ తండ్రి, కుమారుడు తెలుసుకోవలసిన విషయం' అంటూ.. వాట్సాప్ గ్రూపులలో సోమవారం ఉదయం నుంచి షేర్ అవుతోంది. ఆ ఉత్తరంలో ఏముందో మీకు క్రింద అందిస్తున్నాం.

"ముద్దుల కుమారుడికి మీ నాన్న రాస్తున్నది.. ఇది నేను రాసే మొదటి ఉత్తరం. దీన్ని చదివి అర్థం చేసుకునే వయసులో నీవు లేవు. అక్షరాలు నేర్చుకుంటూ...భాష వేళ్లు పట్టుకుని.. నడుస్తున్నావ్. నా దగ్గర నుంచి మా నాన్న దాచిన రహస్యాల పెట్టె తాళాన్ని నేను వెతికినట్టే.. నువ్వూ వెతుకుతావు. కానీ జీవితంలో చాలా జాగ్రత్తగా అడుగులేయాలి. ఎక్కువగా ప్రయాణాలు చెయ్. ఆ ప్రయాణాలే నీకు విలువైన అనుభవాన్నిస్తాయి. పుస్తకాలను ప్రేమించు. ఒక్కో పుస్తకం.. ఒక్కో అనుభవాన్ని నేర్పుతుంది. మీ తాత, నాన్న పుస్తకాల ప్రపంచంలోనే కను మరుగయ్యారు. నీ రక్తంలోనూ ఆ నది ప్రవహిస్తూనే ఉంటుంది. నీ దగ్గరకు వచ్చిన, దొరికిన పని కన్నా.. నచ్చిన పని చెయ్. ఆనందమైన జీవితాన్ని కొనసాగించు. అలాగే ఎవరైనా నిన్ను సాయం కోరితే.. అప్పు చేసి అయినా సహాయ పడు. అందులో లభించే ఆనందం చాలా గొప్పది,మాటల్లో వర్ణించలేనిది. బంధువులతో సన్నిహితంగానూ ఉండు, అదే సమయంలో వారికి దూరంగానూ ఉండు. ఈ ప్రపంచంలో అన్ని బంధాలకన్నా.. విలువైనది స్నేహం మాత్రమే. మంచి స్నేహితులను చేర్చుకో. నీదారి చక్కబడుతుంది. ఇవన్నీ.. మా నాన్న నాకు చెప్పకుండా చెప్పినవే. నేను నీకు చెప్పదలచి చెబుతున్నవి. నువ్వు జన్మించిన తర్వాతే నా తండ్రి ప్రేమను, అనురాగాన్ని అప్పుడప్పుడు అర్థం చేసుకోగలిగా. రేపు నీకో కొడుకు పుడితే అప్పుడు నా ప్రేమానురాగాలు అర్థమవుతాయి. రేపు, ఎప్పుడో నువ్వు నీ మనవళ్లతో ఏదో ఒక వూరిలో నవ్వులొలుకుతూ మాట్లాడుతున్నప్పుడు నా జ్ఞాపకం వస్తే.. ఈ ఉత్తరాన్ని ఒక్కసారి తీసి చూడు! నీ కంటిలో నుంచి వచ్చే కన్నీటిలో నేనుంటా"...

ఇట్లు.. మీ నాన్న, నా.ముత్తుకుమార్."

అని రాశారు.

ప్రజల సొమ్మును కాజేసి జెల్సాలు చేసింది చాలక, వారసత్వానికి కూడా అదే దారి చూపుతూ వేల కోట్లు ఎగనామం పెట్టి విదేశాల్లో మకాం మార్చిన వారికి నిండు ఆయుష్షునిచ్చిన దేవుడు ముత్తుకుమార్ విషయంలో ఎందుకిలా చేశాడు ?

# ప్రియాతి ప్రియమైన తండ్రికి సెల్యూట్



**దేశరక్షణలోని సైనికుల జీవనం, మృత్యువు ఎలా పెనవేసుకుంటాయో తెలుసు కోవాలంటే, జెండా ఎగురవేసి, ఉత్తేజ భరిత ప్రసంగం చేసిన గంటలోనే ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయి, అదే జెండాలో పార్థివ దేహం కప్పబడిన కమాండర్ ప్రమోద్ కుమార్ గురించి తెలుసు కోవాల్సిందే...**



ఆగస్టు 15, సైనికులంతా క్రమశిక్షణగా తమ పనులను చేస్తున్నారు. ఒక ప్రక్క దేశరక్షణ, మరో ప్రక్క జెండాఎగురవేతలో నిమగ్నమై ఉన్నారు. సైనికులకు నాయకత్వం వహించిన సీఆర్‌పీఎఫ్ కమాండర్ ప్రమోద్ కుమార్ (44) అందరికంటే చురుకుగా పనులను కొనసాగించారు. కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జెండా ఎగురవేసి మనం ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పోరాడుతున్నాం...రాళ్లదెబ్బలకు భయపడవద్దు, దేశసమగ్రత, సమైఖ్యతే మన అంతిమ లక్ష్యం కావాలి. ఇందుకోసం ప్రాణాలను కూడా లక్ష్యపెట్టకూడదంటూ ఉత్తేజ భరితమైన ప్రసంగాన్ని ఇచ్చారు. కొద్దిసేపట్లో ఉగ్రవాదులు దాడికి పూనుకొన్నారన్న వార్తా వైర్‌లెస్‌లో వచ్చింది. అంతే హుటాహుటిన ఘటనా స్థలి నౌహట్టాచౌక్‌కు చేరుకున్నారు. శత్రువులకు, సైనికాధికారులకు మధ్యం హోరాహోరీ కాల్పులు జరిగాయి. ఇద్దరు ఉగ్రవాదులను కమాండర్ మట్టుబెట్టారు. కాని వెనకచాటునుంచి ఉగ్రవాది పేల్చిన తుపాకీ గుళ్ల అతని మెదనుంచి దూసుకుపోయాయి. అంతే ప్రమోద్ కుప్పకూలిపోయారు. సహచరులు వెనువెంటనే ఆసుపత్రికి తరలించారు. కాని డాక్టర్ల ప్రయత్నాలు ఫలించక మధ్యాహ్నానికి తుది శ్వాస విడిచారు. ఉదయం ఆయన ఎగురవేసిన జాతీయజెండానే ఆయనపై కప్పి ఆయనకు అంతిమ వీడ్కోలు పలకడం అందరి హృదయాలను కలిచి వేసింది. ఆయనకు తల్లిదండ్రులతోపాటు, భార్య నేహా, ఏడేళ్లకూతురు ఆరాన్, నలుగురు సోదరీలు ఉన్నారు. ఆయన శ్రీనగర్‌లో 2014 నుంచి విధులు నిర్వహిస్తున్నారు.

పాట్నాలో పుట్టిన ప్రమోద్ కుటుంబం జార్ఖండ్‌లో స్థిరపడింది. అంతిమ సంస్కారం కోసం అతని భౌతిక దేహాన్ని మిలటరీ హెలికాప్టర్‌లో మిహిజామ్ పల్భాగన్‌కు తరలించారు. ఆ గ్రామం కోల్‌కత్తా, జార్ఖండ్ సరిహద్దు ప్రాంతంలో ఉంది. అతని పార్థివ దేహం చూడటానికి ఆ ప్రాంతంలో ప్రజలంతా బారులు తీరారు. ప్రమోద్ ఏడేళ్ల కుమార్తె ఆరాన్ తన తండ్రికి సెల్యూట్ చేయడం అక్కడి వారిని కంటతడి పెట్టించింది. ఓ మంచి తండ్రి దగ్గర దేశభక్తిని గురించి తెలుసుకునే అవకాశం లేకుండా పోయింది ఆరాన్‌కి...

ముత్తుకుమార్, ప్రమోద్ కుమార్‌లు చూపిన దారిలో నేటి యువత పయనిస్తే దేశం సార్వభౌమత్వాన్ని, సుస్థిరతను, సుహృద్భావాన్ని అందుకుంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు... ఈ ఇద్దరు భౌతికంగా మనకు దూరమైన దేశప్రజల హృదయాల్లో మాత్రం ఎప్పటికీ నిలిచే ఉంటారు. జై భారత్.....

# కౌలుదారులకు రుణ అర్హత కార్డులు

- యజమాని పాత్రలేకుండా గరిష్ఠంగా రూ. లక్ష రుణం
- ఈ సీజన్లోనే నూతన విధానం ప్రారంభం
- ఆధార్ నంబరుతో సహా రికార్డుల్లో నమోదు



**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి:** నవ్యాంధ్రలోని కౌలు దారులకు బ్యాంకుల నుంచి రుణం ఇప్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో ప్రయత్నం చేస్తోంది. భూమి యజమానితో సంబంధం లేకుండా నేరుగా కౌలుదారులను గుర్తించి రుణ అర్హత కార్డులు జారీచేయనుంది. ప్రతి గ్రామానికి మండల వ్యవసాయ అధికారి వెళ్లి, క్షేత్రస్థాయిలో ఏ పొలాన్ని ఏ కౌలు రైతు సాగుచేస్తున్నారన్నది గుర్తిస్తారు. ఆ కౌలుదారు ఏ సర్వే నంబరు భూమిలో, ఏ పంట సాగుచేస్తున్నదీ, అతని ఆధార్ నంబరుతో సహా రికార్డుల్లో నమోదు చేస్తారు. అతనికి అక్కడికక్కడే రుణ అర్హతకార్డు మంజూరు చేస్తారు. దీని ఆధారంగా అతను బ్యాంకును సంప్రదిస్తే రుణం మంజూరు అవుతుంది. ఒక్కో రైతుకు అతను తీసుకున్న పొలం విస్తీర్ణం, వేసిన పంటకున్న రుణపరపతి (స్కేల్‌ఫైనాన్స్) ఆధారంగా గరిష్టంగా రూ. లక్ష వరకు రుణం మంజూరు చేయించాలన్నది ప్రభుత్వ ఆలోచన. కైలుదారుని గుర్తించటం నుంచి రుణం మంజూరయ్యేలా చూడటం వరకు మండల వ్యవసాయ అధికారిదే బాధ్యత. ఈ ప్రక్రియలో ఎక్కడా భూమి యజమానికి ఎలాంటి పాత్ర ఉండదు. సాధారణంగా భూమి యజమాని రుణం తీసుకుంటారు కనుక ఒక భూమిపై ఒకరికి మాత్రమే రుణం ఇచ్చేలా చూసేందుకు కొన్ని జాగ్రత్తలు చేపడతారు. ఇప్పటివరకు ఉమ్మడి జవాబు దారీ బృందాలు (స్వయం సహాయక సంఘాల మాదిరి) గా ఏర్పాటు చేసి కైలుదారులకు రుణం ఇప్పించేందుకు ప్రయత్నాలు జరిగాయి. భూమి యజమాని అంగీకారంతో కైలుకార్డులు ఇప్పించి రుణం అందించేందుకు ప్రయత్నాలు జరిగాయి. భూమి యజమాని అంగీకారంతో కౌలుకార్డులు ఇప్పించి రుణం అందించేందుకు ప్రయత్నించారు. ఇవన్నీ వృథా ప్రయాసలుగా మారాయి. రాష్ట్రంలో సాగుదారుల్లో దాదాపు 70-80 శాతం మంది కౌలుదారులే ఉన్నారు. వారిలో రెండు శాతంమందికి కూడా బ్యాంకుల నుంచి రుణం ఇప్పించలేకపోయారు. ఈసారి మరో రూపంలో, భూయజమాని ప్రమేయం లేకుండా కౌలుదారులను గుర్తించి రుణం ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లోనే ఈ విధానాన్ని ప్రారంభిస్తున్న రబీనాటికి పూర్తిస్థాయిలో అమలయ్యేలా చూడాలని భావిస్తున్నట్లు వ్యవసాయశాఖమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.



పుష్కర పుణ్య స్నానాలు,
స్వాతంత్ర్య సంబరాలు కలిసిన వేళ

క్లాసిఫైడ్స్
రాజధాని వార్తలు క్లాసిఫైడ్స్
గృహము * ప్లాట్లు * మిషనరీ * వివాహాలు * కొనుగోళ్ళు * అమ్మకాలు * విద్య * ఉద్యోగం * ఉపాధి
బాక్స్ క్లాసిఫైడ్స్ ప్రకటన కేవలం రూ. 500/- మాత్రమే
నూతన, పాత వాహనములు, భవనములు కొనుగోలు చేయాలన్నా, విక్రయించాలన్నా క్లాసిఫైడ్స్‌లో ప్రకటనలు ఇచ్చి ఎక్కువ ప్రయోజనాన్ని పొందండి
రాజధాని వార్తలు
6-45/1, రాయపూడి (పోస్టు), తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర. - 522 237
సెల్ : 94406 62699, 96768 44442, ఇ-మెయిల్ : info@rajadhanivartalu.com
గమనిక : క్లాసిఫైడ్స్, వివాహ వేదిక, ఇతర ప్రకటనలకు స్పందించే ముందు విచారించుకోవల్సిందిగా పాఠకులకు మనవి. ప్రకటనదారు చెపుతున్న లేదా చేసుకున్న క్షేమములతో రాజధాని వార్తలు పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు.

శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ కోటిలింగేశ్వరస్వామి వార్ల దేవస్థానము,
వాసవి సేవాదళ్ సంయుక్త నిర్వహణలో
కృష్ణా పుష్కరాల మహోత్సవాలు-2016
మన అమ్మకు మనసారె
తేది.28.08.2016న ఏకాదశి ఆదివారం రోజు
గుంటూరు జిల్లాలోని 58 మండలాలలో ఉన్న 1024
గ్రామాల నుండి విచ్చేయు ముత్తైదువులచే జరుపబడు అత్యద్భుత
కార్యక్రమము మన అమ్మకు మనసారె జరుగును.
తాళ్ళాయపాలెం, మందడం శివారు,
వెంకటపాలెం పోస్ట్, గుంటూరు జిల్లా-522 503.
ఫోన్: 0886-3297856
e-mail: srisaivakshetram@gmail.com,facebook:sivaswamiji
శివస్వామిజీ

Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622.